



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 335 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 9 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :335 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 9 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే... మీపై మేం దాడి చేస్తాం

## ఈసీకి రాహుల్ గాంధీ వార్నింగ్

- ఈసీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ఫైర్
- 'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరిక
- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడ్డాయని ఆరోపణ
- ఒక్క బెంగళూరులోనే 1.25 లక్షల ఓట్లను దొంగిలించారని సంచలన వ్యాఖ్యలు
- ఐదు పద్ధతుల్లో ఓట్ల ఫ్రాడ్ జరిగిందని వివరించిన రాహుల్ గాంధీ
- దేశవ్యాప్త ఓటర్ల జాబితా, వీడియోలు విడుదల చేయాలని డిమాండ్

పెన్ పవర్ డెస్క్:భారత రాజ్యాంగం ప్రసాదించిన 'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే, ఎన్నికల కమిషన్ (ఈసీ)పై తాము కూడా దాడి చేస్తామని, కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇది కేవలం తన గొంతు కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు. ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి అఫిడవిట్ కోరారని, కానీ తాను ఇప్పటికే

వివరాలు 2లో..



## మాట నిలబెట్టుకున్న మంత్రి - పేదలకు గూడు కట్టిస్తున్న వాసంశెట్టి సుభాష్

సేవా పథంలో ముందుంటూ - ఉపాధి హామీ

పేదల గుండెల్లో గూడు కట్టుకున్న మంత్రి





**కాజులూరు,ఆగస్టు 8 పెన్ పవర్:** ప్రజల కోసం పని చేయాలనే నిజమైన ప్రజాప్రతినిధి లక్షణాలను మరోసారి నిరూపించుకున్నారు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. "ఇల్లు కావాలి" అని వేడుకున్న ఓ పేద కుటుంబానికి తన మాట నిలబెట్టుకుని గృహనిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భం

వివరాలు 2లో..

### వైసీపీకి పులివెందులలో

## ఓటమి భయం పట్టుకుంది

- వైసీపీ నేతలపై మంత్రి సవిత ఫైర్
- డైవర్షన్ పాలిటిక్స్ తో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శ
- వైసీపీ దాడుల వల్లే సునీత పులివెందులకు రాలేకపోతున్నారని వ్యాఖ్య
- దాడులు చేసి ఆ నిందను టీడీపీపై మోపుతున్నారని ఆరోపణ
- సూపర్ సిక్స్ పథకాలతో పులివెందులలో టీడీపీ గెలుపు ఖాయమని ధీమా



పెన్ పవర్ డెస్క్:పులివెందులలో వైసీపీ నాయకులు ఓటమి భయంతో డైవర్షన్ రాజకీయాలకు తెరలేపా రని రాష్ట్ర మంత్రి సవిత తీవ్రస్థాయిలో ఆరోపించారు. జడ్పీటీసీ ఎన్నికల్లో ఓడిపోతామనే ఆందోళనతోనే వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా

వివరాలు 2లో..

## కూటమి నేతలంతా కలిసి పులివెందులను గెలుచుకురండి

- ఏపీ రాజకీయాలను హీటెక్కిస్తున్న పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక
- 40 మంది కూటమి నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- జగన్ చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామన్న చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్:పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను ఇటు అధికారంలోని కూటమి పార్టీలు, అటు వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య మారెడ్డి లతారెడ్డి, వైసీపీ అభ్యర్థిగా తుమ్మల హేమంత్ రెడ్డి ఎన్నికల బరిలోకి దిగారు. ఇరు పక్షాలకు చెందిన కీలక నేతలు పులివెందులలో మకాం వేసి హోరాహోరీగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలకు కీలక సూచన చేశారు. కూటమి నేతలంతా కలిసి ఒక సంకల్పంతో పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని చెప్పారు. పులివెందుల అభివృద్ధిపై తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి కూటమికి చెందిన 40 మంది నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేరకు నేతలకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో



పులివెందుల టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు. గత టీడీపీ హయాంలోనే పులివెందులకు కృష్ణా జలాలు అందించి పంటలను కాపాడామని చంద్రబాబు తెలిపారు. ఇప్పుడు పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని... జగన్ కూడా చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ం

### పుతిన్ కు ప్రధాని మోదీ ఫోన్...

## భారత్ కు రావాలని ఆహ్వానం



- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోదీ ఫోన్ సంభాషణ
- అమెరికా ఆంక్షల నేపథ్యంలో చర్చలకు ప్రాధాన్యం
- ఉక్రెయిన్ సంక్షోభంపై చర్చించిన ఇరువురు నేతలు
- శాంతియుత చర్చలే పరిష్కారమని భారత్ స్పష్టీకరణ
- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై దృష్టి
- వార్షిక సదస్సుకు పుతిన్‌కు మోదీ ఆహ్వానం

వివరాలు 2లో..

## న్యాయం కోసం ఇంకెన్నాళ్లు పోరాడాలి..? సునీత ఆవేదన...



- శిక్ష నాకా లేక నిందితులకా అనేది అర్థం కావడంలేదన్న సునీత
- సీబీఐ విచారణపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశానని వెల్లడి
- హింసలేని పులివెందుల కోసం పోరాడుతున్నానని ఉద్ఘాటన

వివరాలు 2లో..

## మైక్రోసాఫ్ట్‌ను ఓపెన్‌ఏఐ మింగేస్తుంది...

### సత్య నాదెళ్లకు మస్క్ హెచ్చరిక

- అందరికీ ఉచితంగా అందుబాటులోకి వచ్చిన జీపీటీ-5
- మైక్రోసాఫ్ట్‌ను ఓపెన్‌ఏఐ మింగేస్తుందంటూ ఎలాన్ మస్క్ వ్యాఖ్య
- మస్క్ హెచ్చరికకు దీటుగా స్పందించిన సత్య నాదెళ్ల
- ఇది పీహెచ్‌డీ స్థాయి నిపుణుడి లాంటిదని చెప్పిన ఓపెన్‌ఏఐ సీఈఓ
- తమ ఉత్పత్తుల్లో జీపీటీ-5ను అనుసంధానించిన మైక్రోసాఫ్ట్



పెన్ పవర్ డెస్క్:ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రపంచంలో మరో పెను సంచలనం నమోదైంది. టెక్ దిగ్గజం ఓపెన్‌ఏఐ తన సరికొత్త, అత్యంత శక్తిమంతమైన ఏఐ మోడల్ 'జీపీటీ-5'ను గురువారం ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసింది.

వివరాలు 2లో..

## పులివెందులలో టీడీపీ గెలిచే పరిస్థితి ఉంటే ఈ దాడులు ఎందుకు?

- టీడీపీ గెలుపుకోసం పోలీసు, రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తోందన్న లేళ్ల
- ఈ ఉప ఎన్నికతో రాష్ట్ర రాజకీయాలు తారుమారు అవుతాయా అని ప్రశ్న
- ఎన్నికలు వచ్చినప్పుడే సునీత బయటకు వస్తారని విమర్శ

వివరాలు 2లో..



### వైఎస్సార్ విగ్రహాన్ని దొంగల్లా తొలగించారు..

## చెయ్యి విరిగిపోయింది



- నందిగామలో వైఎస్ విగ్రహం తొలగింపు
- ట్రాఫిక్ కు అడ్డంగా ఉందని తొలగించిన మున్సిపల్ అధికారులు
- వైసీపీ అధికారంలోకి వస్తే మళ్లీ అక్కడే ఏర్పాటు చేస్తామన్న అవినాశ్

పెన్ పవర్ డెస్క్:ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఉద్రిక్త వాతావరణం నెలకొం ది. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని తొలగించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొ న్నాయి. ట్రాఫిక్ కు అడ్డుగా ఉందని స్థానిక గాంధీ సెంటర్ లో ఉన్న వైఎస్సార్ విగ్రహాన్ని నిన్న అర్ధరాత్రి

వివరాలు 2లో..

## ఈ నెల 13న అల్పపీడనం... ఏపీకి భారీ వర్ష సూచన

- ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన
- శనివారం ఆరు జిల్లాల్లో పిడుగులతో కూడిన వానలు
- ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు
- వచ్చే బుధవారానికి బంగాళాఖాతంలో అల్పపీడనం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల శాఖ సూచన

వివరాలు 2లో..



## ఎస్సీఓ సదస్సుకు రండి... మోదీకి ఆహ్వానం పలికిన చైనా

- ఈ నెలాఖరులో చైనాలో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సమావేశం
- సదస్సుకు హాజరుకానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- మోదీ పర్యటనను అధికారికంగా స్వాగతించిన చైనా ప్రభుత్వం
- 2020 గల్వాన్ ఘర్షణల తర్వాత మోదీకి ఇదే తొలి చైనా పర్యటన
- సరిహద్దు వివాదంపై ఒప్పందం తర్వాత మెరుగవుతున్న సంబంధాలు

వివరాలు 2లో..



## జాతీయ విద్యా విధానానికి స్వస్తి... ద్విభాషా విధానాన్ని ప్రకటించిన స్టాలిన్



- రాష్ట్ర విద్యా విధానాన్ని ఆవిష్కరించిన స్టాలిన్
- ఇది జాతీయ విద్యా విధానానికి నిర్ణయాత్మక విరామంలాంటిదన్న సీఎం
- సైన్స్, ఏఐ, ఇంగ్లీష్ లకు పెద్దపీట

పెన్ పవర్ డెస్క్:జాతీయ విద్యా విధానానికి తమిళ నాడు సీఎం స్టాలిన్ స్వస్తి పలికారు. జాతీయ విద్యా విధానం లోని త్రిభాషా విధానానికి పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ద్విభాషా విద్యా విధానాన్ని స్టాలిన్ ప్రకటించారు.

వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## ప్రయాణ విరేచనాలతో పేగుపూత

విహార యాత్రలు, పర్యటనలు ఆహ్లాదం, మానసికోల్లాసం కలిగిస్తాయనటంలో సందేహం లేదు. కానీ ఆహారం విషయంలో జాగ్రత్తగా లేకపోతే విరేచనాలు పట్టుకోవచ్చు. ఇది పర్యటన ఆనందాన్ని దెబ్బతీయటమే కాదు.. కొన్నిసార్లు పేగుపూత (ఐబీఎస్) సమస్యనూ ప్రేరేపించొచ్చు. ఈ దీర్ఘకాల సమస్య ఇంటికి వచ్చిన తర్వాతా నెలలు.. చివరికి ఏళ్ల కొద్దీ వెంటాడుతూ రావొచ్చు. ఆశ్చర్యకరంగా అనిపించినా ఇలాంటి సమస్య తలెత్తే అవకాశముందని తెలుసుకోవటం చాలా ముఖ్యం.

ప్రయాణ సమయంలో విరేచనాల బారినపడ్డవారిలో ప్రతి 8 మందిలో ఒకరికి కనీసం ఆరు నెలల వరకూ దీని లక్షణాలు కొనసాగుతూ వస్తున్నట్టు ఒక అధ్యయనం పేర్కొంటోంది. అంతేనా? వీరిలో 80% మందిలో కనీసం ఏడాది వరకూ ఇబ్బంది పడుతున్నారు. పేగుపూత గలవారిలో విరేచనాలు లేదా మలబద్ధకం కనిపిస్తుంటారు. కొందరిలో రెండూ ఉండొచ్చు. అలాగే కడుపు నొప్పి, పొట్ట ఉబ్బరంతోనూ ఇబ్బంది పడుతుంటారు. ప్రయాణ అనంతరం తలెత్తే ఐబీఎస్‌ను ఇన్‌ఫెక్షన్ అనంతర ఐబీఎస్ (పీఐ-ఐబీఎస్) అంటారు. కొందరికిది జీవితాంత సమస్యగానూ మారొచ్చు. సుమారు 25% నుంచి 30% మందిలో పదేళ్ల తర్వాతా లక్షణాలు వేధిస్తుండటం గమనార్హం.

### ఎందుకీ సమస్య?

ప్రయాణ అనంతర ఐబీఎస్‌కు మూలం బ్యాక్టీరియా, వైరస్ లేదా పరాన్నజీవుల ఇన్‌ఫెక్షన్లు. సాధారణంగా కలుషిత ఆహారం లేదా నీటిలోని క్యాంపైలోబ్యాక్టర్, ఇ.కొలి వంటి సూక్ష్మక్రిముల ద్వారా ఇవి సంక్రమిస్తాయి. ఈ ఇన్‌ఫెక్షన్లు తగ్గినా కూడా లక్షణాలు విడవకుండా వేధిస్తుంటే ప్రయాణ అనంతర ఐబీఎస్‌గా భావిస్తారు. ఇది ఎందుకు ప్రేరేపితమవుందనే దానిపై రకరకాల సిద్ధాంతాలు ఉన్నాయి. రోగనిరోధక వ్యవస్థ పొరపాటున ఒక ప్రొటీన్‌ను హానికరమైందని భావించి, దానిపై దాడి చేయటం కారణం కావొచ్చని ఒకటి చెబుతుంది. ప్రయాణ విరేచనాలతో ముడిపడిన షిగెల్లా, క్యాంపైలోబ్యాక్టర్, సాల్మొనెల్లా, ఇ.కొలి వంటి బ్యాక్టీరియా ఒక విషతుల్య పదార్థాన్ని విడుదల చేస్తాయి. ఇది పేగుల్లో ఉండే విన్‌క్యులిన్ అనే ప్రొటీన్‌ను పోలి ఉంటుంది ఈ ప్రొటీన్ పేగుల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. అయితే రోగనిరోధక వ్యవస్థ విషతుల్య పదార్థాన్ని, విన్‌క్యులిన్‌ను పోల్చుకోవటంలో పొరపడొచ్చు. ఇది విడుదల చేసే యాంటీబాడీలు పొరపాటున విన్‌క్యులిన్ మీదా దాడి చేస్తాయి. దీంతో పేగుల పనితీరు దెబ్బతింటుంది. కొన్నిరకాల బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెందుతుంది. ఇది ఐబీఎస్‌కు దారితీస్తుంది. ఈ సమస్య గల 56% మందిలో విన్‌క్యులిన్ యాంటీబాడీలు ఉంటున్నట్టు ఒక అధ్యయనంలో తేలింది. జియార్డియా వంటి పరాన్నజీవులతోనూ ప్రయాణ కాల విరేచనాలు పట్టుకోవచ్చు. పీఐ-ఐబీఎస్‌కు జియార్డియా ఎక్కువగా కారణమవుతుంది కూడా. అయితే ఇదేమీ విషతుల్యాలను విడుదల చేయదు. అంటే పేగుపూత సమస్యకు మరేదో దోహదం చేస్తోందన్నమాట. దీనికి కారణం పేగు బ్యాక్టీరియా అస్తవ్యస్తం కావొచ్చని భావిస్తున్నారు. ప్రయాణ కాల విరేచనాలతో మంచి, చెడు బ్యాక్టీరియా మధ్య సమతుల్యత దెబ్బతింటుంది. మంచి బ్యాక్టీరియా వాపు నివారణ గుణాలు కలిగుంటాయి. పేగుల నుంచి రక్తంలోకి హానికారకాలు చేరకుండా నియంత్రిస్తాయి కూడా. ఒకవేళ చెడు బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెందినట్టయితే దీర్ఘకాల వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) ప్రేరేపితమవుతుంది. ఇది మల విసర్జన తీరులో మార్పులకు దోహదం చేస్తుంది. చివరికి పేగుపూత లక్షణాలకు కారణమవుతుంది.

### ముప్పు ఎవరికి?

చాలామంది ప్రయాణాలు చేస్తుంటారు. చాలామందికి విరేచనాలు పట్టుకోవచ్చు. అలాగని అందరికీ ఇవి పేగుపూతకు దారితీయవు. కొందరికే ఈ సమస్య ఎందుకు వస్తుందనేది కచ్చితంగా తెలియదు. ఇది ఆడవారిలో, పిల్లల్లో ఎక్కువ. కొందరిలో జన్యువులూ దీనికి కారణం కావొచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. కలుషితాహారంతో తీవ్రంగా విరేచనాలు పట్టుకున్నవారికి దీని ముప్పు ఎక్కువని చెబుతున్నారు. అప్పటికే ప్రయాణ అనంతర ఐబీఎస్ గలవారికి మరోసారి వచ్చే అవకాశమూ ఎక్కువగానే ఉంటుంది. వీరిలో లక్షణాలు మరింత తీవ్రంగానూ ఉండొచ్చు.

ప్రయాణాల సమయంలో విరేచనాలు పట్టుకోకుండా చూసుకోవటం చాలా ముఖ్యం. ఆహారం, నీరు ఎక్కువగా కలుషితమయ్యే చోట్లకు వెళ్లినప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి.

పాశ్చరైజ్ చేయని పాలు, పాల పదార్థాలు.. పచ్చి ఆహార పదార్థాలు తినొద్దు. మాంసం, చేపలు, గుడ్ల వంటివి పూర్తిగా ఉడికించిన తర్వాతే తినాలి.

అపరిశుభ్రంగా ఉండే హోటళ్లు, వీధి బండ్ల వద్ద ఆహార పదార్థాలు తినొద్దు, పానీయాలు తాగొద్దు.

భోజనం చేసే ముందు, మల విసర్జన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.

ఒక మాదిరి విరేచనాలకు యాంటీబయాటిక్ మందులు వాడటం తగదనీ గుర్తుంచుకోవాలి. ఇవి పేగు బ్యాక్టీరియాను అస్తవ్యస్తం చేయటం వల్ల లక్షణాలు మరింత తీవ్రమవుతాయి. విరేచనాలు బాగా తీవ్రంగా ఉంటే యాంటీబయాటిక్స్ అవసరమవుతాయి. అదీ డాక్టర్ సలహాతోనే తీసుకోవాలి.

సురక్షితమైనదని తెలిస్తే తప్ప కుళాయి నీరు తాగొద్దు. బాటిళ్లలో అమ్మే నాణ్యమైన నీరే తాగాలి.

## మైక్రోసాఫ్ట్‌ను ఓపెన్‌ఏఐ మింగేస్తుంది...

- మొదటి పేజీ తరువాయి

ఈ అత్యాధునిక టెక్నాలజీని వినియోగదారులందరికీ ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించడం టెక్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్లను ఉద్దేశించి చేసిన ఒక వ్యాఖ్య ఇప్పుడు ప్రకంపనలు సృష్టిస్తోంది. ఓపెన్‌ఏఐ ప్రకటన వెలువడిన వెంటనే, ఎలాన్ మస్క్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, "ఓపెన్‌ఏఐ... మైక్రోసాఫ్ట్‌ను బతికుండగానే మింగేస్తుంది" అంటూ సత్య నాదెళ్లకు సూటి హెచ్చరిక జారీ చేశారు. ఏఐ రంగంలో ఓపెన్‌ఏఐకి మైక్రోసాఫ్ట్ ప్రధాన భాగస్వామిగా ఉన్న తరుణంలో మస్క్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### పీహెచ్‌డీ నిపుణుడితో సమానం: ఆల్ట్‌మన్

జీపీటీ-5 విడుదలపై ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్ మాట్లాడుతూ, ఇది ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ) దిశగా వేసిన అతిపెద్ద ముందడుగు అని అభివర్ణించారు. జీపీటీ-3ని ఒక హైస్కూల్ విద్యార్థితో, జీపీటీ-4ని కాలేజీ విద్యార్థితో పోల్చిన ఆయన, జీపీటీ-5 ఒక పీహెచ్‌డీ స్థాయి నిపుణుడితో సమానమని అన్నారు. దీని సామర్థ్యం చూసి తాను భయపడ్డానని, ఇది ఒకరకంగా 'మాన్‌హాటన్ ప్రాజెక్ట్' లాంటి క్షణమని వ్యాఖ్యానించారు. తాను పరిష్కరించలేకపోయిన ఒక క్లిష్టమైన సమస్యను జీపీటీ-5 సునాయాసంగా పరిష్కరించినప్పుడు, తాను పనికిరానివాడినని అనిపించిందని ఆల్ట్‌మన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

### మస్క్‌కు నాదెళ్ల కౌంటర్

ఎలాన్ మస్క్ హెచ్చరికపై మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల హుందాగా స్పందించారు. "గత 50 ఏళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఇందులో ఉన్న అసలైన మజా అదే! ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకోవడం, భాగస్వామ్యాలు, పోటీ అన్నీ ఉంటాయి. మా అజూర్ ప్లాట్‌ఫామ్‌పై గ్రాక్ 4 కోసం ఎదురుచూస్తున్నాం, గ్రాక్ 5 కోసం కూడా ఆసక్తిగా ఉన్నాం" అని నాదెళ్ల బదులిచ్చారు. మైక్రోసాఫ్ట్ తన 365 కోపైలట్, గిట్‌హబ్ కోపైలట్, అజూర్ ఏఐ ఫౌండ్రీ వంటి అన్ని ప్రధాన ఉత్పత్తులలో జీపీటీ-5ను అనుసంధానించినట్లు ఆయన ప్రకటించారు. మరోవైపు, తన సొంత ఏఐ ప్లాట్‌ఫామ్ 'గ్రాక్'ను వెనకేసుకొచ్చిన మస్క్, ఇప్పటికీ 'గ్రాక్ 4 హెవీ' మోడలే అత్యంత శక్తిమంతమైనదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ప్రముఖ ఏఐ కోడింగ్ ఎడిటర్ 'కర్సర్ ఏఐ' కూడా తమ ప్లాట్‌ఫామ్‌లో జీపీటీ-5ను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటించింది. తాము పరీక్షించిన వాటిలో ఇదే అత్యంత తెలివైన కోడింగ్ మోడల్ అని తెలిపింది. జీపీటీ-5 ఉచితంగా అందుబాటులోకి రావడంతో ఏఐ రంగంలో పోటీ మరింత తీవ్రరూపం దాల్చింది.

# మాట నిలబెట్టుకున్న మంత్రి - పేదలకు గూడు కట్టిస్తున్న వాసంశెట్టి సుభాష్

- మొదటి పేజీ తరువాయి

మానవతా విలువలు, బాధ్యతా నైపుణ్యం, ప్రజల పట్ల ఉన్న అనురాగానికి నిలువెత్తు నిదర్శనమైంది.

### గుండెల్లో గూడు కట్టుకున్న మంత్రి

గొల్లపాలెం తోటకాలనీకి చెందిన సుందరపల్లి జ్యోతి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి చిన్న డేరాలో జీవిస్తున్న కష్టాల కథను విన్న మంత్రి, అక్కడే నిలబడి "మీ ఇంటిని నేను కడతాను" అన్న మాట ఇచ్చారు. మాట ఇచ్చిన కొద్దికాలానికే, శుక్రవారం అక్కడే భూమి పూజ చేసి ఇల్లు నిర్మాణాన్ని ప్రారంభించారు. అంతే కాదు, నిర్మాణం పూర్తయ్యే వరకు ఆ కుటుంబాన్ని అద్దె ఇంటిలో ఉంచి, అద్దె ఖర్చు తానే భరిస్తానని ప్రకటించడం ఆయన బాధ్యతాయుతమైన నిర్ణయానికి నిదర్శనం.

### సేవా పథంలో ముందుంటూ %-% ఉపాధి హామీ

ఖఆ ఇద్దరు కుమార్తెలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. దీనితో ఆ కుటుంబంలో ఆనందం అట్టుడికింది. కన్నీటి ధారల మధ్య కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి పట్ల గాఢమైన ఆభారాన్ని వ్యక్తం చేశారు.

### ప్రజల కళ్లలో దేవుడిగా మెరిసిన నాయకుడు

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. "ఇదే మానవత్వం, ఇదే నాయకత్వం" అంటూ మంత్రిని ప్రశంసలతో ముంచెత్తారు. ప్రేమ, కరుణ, సామాజిక సేవా స్ఫూర్తికి మానవ రూపమే సుభాష్ గారు అని పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలోకూటమి నాయకులు చుండ్రు వీర్రాజు చౌదరి, చవ్వాకుల నారాయణ మూర్తి, గుబ్బల ఏసురాజు, అంగర కృష్ణ, తోట కృష్ణ, వనుం వీరబ్రహ్మం, నక్క శ్రీను, అంగర శ్రీను, కోకా హరి, దడాల నాగార్జున, పుణ్య మంతుల రామకృష్ణ, పోతురాజు భీమారావు, సర్పంచ్ పోతుల గనిరాజు, డేగల సతీష్, సలాది వీరభద్రరావు, కోట తాతబ్బాయి, పెంకే అప్పారావు, గుండా సత్తిబాబు, వాటర్ ప్లాంట్ నాని, ఆల్ఫోన్ చిన్న, నాగార్జున, వనమాడి శ్రీను, వల్లు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఈ ఘటన మానవత్వం ఏనాడూ శూన్యంకాదని.. మంచి నాయకులు ఉంటే మార్పు తప్పక కలుగుతుందనే విషయాన్ని మరోసారి నిరూపించింది. మాట ఇవ్వడం ఒక్కటే కాదు, ఆ మాటకు నిలిచే నేతలెప్పుడూ ప్రజల గుండెల్లో ఉండిపోతారు.

# న్యాయం కోసం ఇంకెన్నాళ్లు పోరాడాలి..?

తన తండ్రి, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులతో పాటు తాను కూడా ప్రతి వాయిదాకు కోర్టుకు హాజరవుతున్నానని, అసలు శిక్ష నిందితులకా లేక తనకా అన్నది అర్థం కావడం లేదని ఆయన కుమార్తె డాక్టర్ సునీత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి 74వ జయంతి సందర్భంగా పులివెందులలోని ఆయన ఘాట్ వద్ద సునీత, ఆమె భర్త నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, కేసు విచారణలో జరుగుతున్న జాప్యంపై, గత ప్రభుత్వ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నిందితులంతా బయట స్వేచ్ఛగా తిరుగుతుంటే, న్యాయం కోసం తాను సుప్రీంకోర్టు నుంచి సీబీఐ కోర్టు వరకు తిరగాల్సి వస్తోందని సునీత వాపోయారు. "దాదాపు ఆరేళ్లు కావొస్తోంది. ఇంకా ఎంతకాలం ఈ పోరాటం చేయాలో తెలియడం లేదు. ప్రతి వాయిదాకు నిందితులతో పాటు నేను కూడా కోర్టుకు వెళ్తున్నాను. శిక్ష ఎవరికి పడుతోందో అర్థం కాని పరిస్థితి నెలకొంది," అని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.

గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేసు విచారణను పూర్తిగా నీరుగార్చిందని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. "నాన్న హత్య జరిగిన రోజు ఘటనా స్థలంలో సాక్ష్యాలను చెరిపేశారు. రక్తాన్ని శుభ్రం చేయించారు. అప్పుడు పోలీసులు ఏం చేస్తున్నారు? వారిని బెదిరించారా లేక వారు తొత్తులుగా పనిచేశారా? వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, అనుమానితులందరినీ విడిచిపెట్టారు. దర్యాప్తు అధికారులను మార్చేశారు. అనుమానం అవినాష్ రెడ్డి వైపు వెళ్తున్నప్పుడు, విచారణను అడ్డుకునే ప్రయత్నాలు చేశారు," అని సునీత ఆరోపించారు.

"గత ఐదేళ్లు అధికారంలో ఉండి, సాక్షులను బెదిరించి, కేసును నీరుగార్చిన వాళ్లు, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని అడగడం హాస్యాస్పదంగా ఉంది," అని ఆమె అన్నారు.

ఈ కేసులో న్యాయం వేగంగా జరిగేలా మీడియా, ప్రజలు తమ వంతుగా ఒత్తిడి తీసుకురావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. చిన్నప్పుడు తమతో కలిసి ఆడుకున్న అవినాష్ రెడ్డి ఇలాంటి నేరానికి పాల్పడతాడని తాను కలలో కూడా ఊహించలేదని సునీత ఆవేదనతో పేర్కొన్నారు.

సీబీఐ విచారణ అసంపూర్తిగా ఉందని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాను. న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాను. అప్పుడు పోలీసులను బెదిరించి సాక్ష్యాధారాలన్నీ తుడిపేశారు. ఇప్పుడు జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా మళ్లీ బెదిరించాలని చూస్తున్నారు. హింస లేని కొత్త పులివెందులను ప్రజలు చూడాలనుకుంటున్నారు. అందుకోసమే నేను పోరాడుతున్నాను" అని సునీత పేర్కొన్నారు.

# ఎస్సీఓ సదస్సుకు రండి... మోదీకి ఆహ్వానం పలికిన చైనా

భారత్, చైనా మధ్య సంబంధాల విషయంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. ఈ నెలాఖరులో టియాంజిన్ నగరంలో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు వస్తున్న ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్నట్లు చైనా శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. ఈ ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో టియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి భారత ప్రధాని మోదీ వస్తున్న విషయాన్ని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ బీజింగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ధృవీకరించారు. "ఎస్సీఓ టియాంజిన్ సదస్సు కోసం ప్రధాని మోదీ చైనాకు రావడాన్ని మేము స్వాగతిస్తున్నాం. అన్ని సభ్య దేశాల సమష్టి కృషితో ఈ సదస్సు విజయవంతమవుతుందని, ఎస్సీఓ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని విశ్వసిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. గల్వాన్ ఘర్షణల అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాదాపు నాలుగేళ్ల పాటు సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగాయి. అయితే, ఇటీవలే వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి గస్తీ విషయంలో ఇరు దేశాల మధ్య ఒక అంగీకారం కుదరడంతో ప్రతిష్టంభన వీడింది. ఈ సానుకూల వాతావరణంలోనే ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది. 2019 తర్వాత మోదీ చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం.

ఈ పర్యటనకు ముందు, ఇరు దేశాల మధ్య సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చేందుకు ఉన్నత స్థాయి సమావేశాలు జరిగాయి. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇటీవలే చైనాలో పర్యటించారు. ముఖ్యంగా, ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరిని విడనాడాలని, లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అజిత్ దోవల్ ఎస్సీఓ భద్రతా సలహాదారుల సమావేశంలో గట్టిగా నొక్కి చెప్పారు.

భారత్, చైనా, రష్యా, పాకిస్థాన్ సహా మొత్తం పది దేశాలు సభ్యులుగా ఉన్న ఎస్సీఓను 2001లో స్థాపించారు. ఈసారి టియాంజిన్‌లో జరిగే సదస్సు, సంస్థ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుందని చైనా వెల్లడించింది. సుమారు 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమాలలో పాల్గొననున్నారు.

# పులివెందులలో టీడీపీ గెలిచే పరిస్థితి ఉంటే ఈ దాడులు ఎందుకు?

పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం పోలీసు, రెవెన్యూ యంత్రాంగం నిస్సిగ్గుగా పనిచేస్తోందని వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మండిపడ్డారు. పోలీసులు పచ్చ చొక్కాలు వేసుకుని వైసీపీ నేతలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఓటు వేయడానికి రాకుండా చేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడైనా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయా? అని ప్రశ్నించారు. రెండు దశాబ్దాల క్రితం బీహార్ లో ఉన్న పరిస్థితిని టీడీపీ ప్రభుత్వం ఏపీలో తీసుకొచ్చిందని అన్నారు. పులివెందుల ఉప ఎన్నికతోనే రాష్ట్ర రాజకీయాలు తారుమారు అవుతాయా? అని లేళ్ల ప్రశ్నించారు. ఆరు పోలింగ్ కేంద్రాలను మార్చేశారని... ప్రజలు ఓటు వేయాలనుకుంటున్నారా? వద్దనుకుంటున్నారా? అని అడిగారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారనేది తెలుస్తుందని అన్నారు. ఉప ఎన్నికలో టీడీపీ గెలిచే పరిస్థితి ఉంటే ఈ దాడులు ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినప్పుడే సునీత (వివేకా కుమార్తె) బయటకు వస్తారని అన్నారు.

# ఈ నెల 13న అల్పపీడనం... ఏపీకి భారీ వర్ష సూచన

ఈ నెల 13వ తేదీ (వచ్చే బుధవారం) నాటికి వాయవ్య, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం ఏర్పడేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ), విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) స్పష్టం చేశాయి. దీని ప్రభావంతో ఏపీలో విస్తారంగా, పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించాయి. మరో వైపు ద్రోణి ప్రభావంతో రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా రేపు (శనివారం) ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడతాయని హెచ్చరించారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదవుతాయని పేర్కొన్నారు.

# పుతిన్ కు ప్రధాని మోదీ ఫోన్... భారత్ కు రావాలని ఆహ్వానం

రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించిన కీలక తరుణంలో, ప్రధాని నరేంద్ర మోదీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో సంభాషించారు. ఈ పరిణామం అంతర్జాతీయ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇరువురు దేశాధినేతల మధ్య జరిగిన ఈ సంభాషణలో పలు వ్యూహాత్మక అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సంభాషణ సందర్భంగా, ఉక్రెయిన్‌లో నెలకొన్న తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు తెలిసింది. అయితే, ఈ సంక్షోభానికి శాంతియుత చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమవుతుందని భారత్ తన స్థిరమైన వైఖరిని మరోసారి పునరుద్ఘాటించింది. వివాద పరిష్కారానికి హింస మార్గం కాదని భారత్ మొదటి నుంచి చెబుతున్న విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లే మార్గాలపై కూడా ఇరువురు నేతలు చర్చించుకున్నారు. భారత్-రష్యాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసేందుకు కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు. ఈ క్రమంలో, ఈ ఏడాది చివర్లో జరగనున్న 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో పాల్గొనేందుకు భారత్‌కు రావాల్సిందిగా అధ్యక్షుడు పుతిన్‌ను ప్రధాని మోదీ సాదరంగా ఆహ్వానించారు.

# జాతీయ విద్యా విధానానికి స్వస్తి... ద్విభాషా విధానాన్ని ప్రకటించిన స్టాలిన్

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు తమిళనాడు రాష్ట్ర విద్యా విధానాన్ని స్టాలిన్ ఆవిష్కరించారు. ఈ విధానం కేంద్ర జాతీయ విద్యా విధానానికి నిర్ణయాత్మక విరామంలాంటిదని సీఎం పేర్కొన్నారు. రాష్ట్ర విద్యా విధానంలో సైన్స్, ఏఐ, ఇంగ్లీష్ లకు పెద్దపీట వేశారు. 11, 12 తరగతుల మార్కుల ఆధారంగా యూజీ అడ్మిషన్లు ఉంటాయని తెలిపారు. తమిళనాడు విద్యా శాఖ మంత్రి అన్బిల్ మహేశ్ మాట్లాడుతూ... 10వ తరగతి వరకు రాష్ట్ర బోర్డు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సహా అన్ని బోర్డులలో విద్యార్థులు తమిళం చదువుతారని చెప్పారు. మరోవైపు మాజీ గవర్నర్, బీజేపీ నాయకురాలు తమిళిసై సౌందరరాజన్ తమిళనాడు విద్యా విధానాన్ని తప్పుబట్టారు. ఇది రాష్ట్ర అహంకార విధానమని చెప్పారు. స్టాలిన్ ప్రభుత్వం విద్యను కుదించాలని కోరుకుంటోందని అన్నారు.

# ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే... మీపై మేం దాడి చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ గుర్తుచేశారు. "రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు'. ఈసీ అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారు. అంటే మీరు పేదలపై దాడి చేస్తున్నారు. ఎన్నికల్లో మోసం చేసి సులభంగా తప్పించుకోవచ్చని అనుకుంటే పొరపాటే. సమయం పట్టొచ్చు, కానీ మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటాం" అని రాహుల్ హెచ్చరించారు.

బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని కేవలం ఒక్క మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌పై తాము దృష్టి సారించామని, అక్కడే బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. "మహాదేవపురలో మొత్తం 6.5 లక్షల ఓటర్లు ఉంటే, అందులో 1.25 లక్షల ఓట్లను దొంగిలించారు. అంటే ప్రతి ఆరుగురిలో ఒక ఓటును తారుమారు చేశారు" అని ఆయన వివరించారు.

**ఈ మోసం ఐదు ప్రధాన పద్ధతుల్లో జరిగిందని రాహుల్ ఆరోపించారు.**

1. సుమారు 12,000 మంది నకిలీ ఓటర్లు ఐదారు పోలింగ్ బూత్‌లలో ఓటు వేశారు.
2. దాదాపు 40,000 ఓట్లను నకిలీ ఐడీలతో నమోదు చేశారు.
3. ఒకే ఇంటి చిరునామాపై వందల ఓట్లు నమోదు చేశారు. ఒక బీజేపీ నేత ఇంట్లో 40 మంది ఓటర్లు ఉన్నట్లు చూపగా, తాము వెళ్లి చూస్తే అక్కడ ఎవరూ లేరని తెలిపారు.
4. దాదాపు 4,000 మంది ఓటర్లకు ఫొటోలు లేవని, ఉన్నా అవి అస్పష్టంగా ఉన్నాయని చెప్పారు.
5. ఫారం 6 ద్వారా కొత్తగా చేర్చిన 34,000 ఓట్లలో చాలా మంది 89 నుంచి 95 ఏళ్ల మధ్య వయసు వారే ఉండటం అనుమానాలకు తావిస్తోందని అన్నారు.

ఎన్నికల కమిషన్ రాజ్యాంగం కోసం పనిచేయాలి కానీ, బీజేపీ కోసం కాదని రాహుల్ గాంధీ హితవు పలికారు. దేశవ్యాప్త ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, పోలింగ్ వీడియో రికార్డింగ్‌లను విడుదల చేస్తే, ఈ మోసం కేవలం కర్ణాటకకే పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా జరిగిందని నిరూపిస్తామని ఆయన సవాల్ విసిరారు. ఈ పోరాటంలో తాను ఒంటరి కాదని, దేశంలోని ప్రతిపక్షాలన్నీ ఇదే ప్రశ్నను లేవనెత్తుతున్నాయని, ఈసీ వెంటనే డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు.

# వైసీపీకి పులివెందులలో ఓటమి భయం పట్టుకుంది

- మొదటి పేజీ తరువాయి

గందరగోళం సృష్టిస్తూ, ఆ నిందను టీడీపీపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆమె విమర్శించారు. పులివెందులలో నెలకొన్న పరిస్థితులపై మంత్రి సవిత మాట్లాడుతూ, "వైసీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు, బెదిరింపుల కారణంగా వైఎస్ వివేకానంద రెడ్డి జయంతి కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆయన కుమార్తె సునీత కూడా భయపడుతున్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న దాడుల వెనుక వైసీపీ నేతలే ఉన్నారు. వారే దాడులు చేయించి, దాన్ని టీడీపీకి అంటగట్టాలని చూస్తున్నారని సునీత ఆవేదన వ్యక్తం చేశారు" అని సవిత తెలిపారు.

పులివెందులలో టీడీపీ గెలుపు ఖాయమని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు. "గత ఏడాదిగా పులివెందులలో ప్రశాంత వాతావరణం నెలకొంది. మా సూపర్‌సిక్స్ పథకాలకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ సానుకూలతల నేపథ్యంలో ఇక్కడి రెండు స్థానాలనూ టీడీపీ కైవసం చేసుకుంటుంది. ఈ నిజాన్ని జీర్ణించుకోలేకే వైసీపీ నేతలు ధర్నాలు చేయడం, పోలీసులను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు" అని ఆమె పేర్కొన్నారు. 'జగన్ రప్పా.. రప్పా' వంటి నినాదాలు, వైసీపీ నేతల అసభ్యకర వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, టీడీపీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యబద్ధంగానే ఎన్నికలను ఎదుర్కొంటుందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

### వైఎస్సార్ విగ్రహాన్ని దొంగల్లా తొలగించారు..

# చెయ్యి విరిగిపోయింది

- మొదటి పేజీ తరువాయి

సమయంలో మున్సిపల్ అధికారులు తొలగించారు.

వైఎస్ విగ్రహాన్ని తొలగించడంపై వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విగ్రహం తొలగించిన ప్రదేశంలో వైసీపీ నేతలు దేవినేని అవినాశ్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, మొండితోక జగన్ మోహన్ రావు ఆందోళన చేపట్టారు. వైసీపీ కార్యాలయం నంచి గాంధీ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లారు. విగ్రహం తొలగించిన ప్రదేశంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించిన ప్రదేశంలో మొబైల్ విగ్రహాన్ని వైసీపీ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా దేవినేని అవినాశ్ మాట్లాడుతూ... కోర్టు దృష్టికి తీసుకెళితే, విగ్రహాన్ని తొలగించబోమని అధికారులు చెప్పారని... కానీ, అర్ధరాత్రి దొంగల్లా విగ్రహాన్ని తొలగించారని మండిపడ్డారు. వైఎస్ విగ్రహాన్ని చూస్తే చాలా బాధేసిందని... విగ్రహం చెయ్యి విరిగిపోయిందని చెప్పారు. దీని వెనుక ఎవరున్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. వైసీపీ హయాంలో నందిగామ ప్రశాంతంగా ఉందని... కానీ, కూటమి ప్రభుత్వం రాగానే కావాలనే గొడవలు సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడైతే విగ్రహాన్ని తొలగించారో మళ్లీ అక్కడే విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని చెప్పారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా



తలుపులు మూశారు తాళం మరిచారు వార్తకు స్పంధన

ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి పనులు పూర్తి చేయిస్తా:జోన్ 2 కమిషనర్ కనకమహాలక్ష్మి

# ఆకతాయిల అడ్డా అసంపూర్తిగా నిర్మాణ భవనం



పెన్ పవర్

## తలుపులు మూసారు,, తాళం మరిచారు

తలుపులు లేని కిటికీలు

- మధ్యలో ఆగిన సామాజిక భవన నిర్మాణం
- ఆకతాయిల ఆగడాలు గంజాయి బ్యాచ్ లకు అడ్డాగా

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం జూలై 6:**తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ జోన్ 2 పరిధి 12 వ వార్డు పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో నిర్మించిన సామాజిక భవన నిర్మాణం ఏళ్ల తరబడిన నిర్మాణం పూర్తికాక ఆకతాయిలకు గంజాయి బ్యాచ్లకు అడ్డంగా మారింది. భవన నిర్మాణం అసంపూర్తిగా ఉండడంతో ...ణ లేక కొంతవరకు శిధిలావస్థకు ...ది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనిర్మాణదారుడు ఇంతవ... నిర్మాణాన్ని పట్టించుకోకపోవడం నా... లేక భవనం బీటలు వారి శిథిలావ... చేరింది.పోలీస్ స్టేషన్లో ఉన్న సమయ... ఆక తాయిలకు పోలీసు భయం ఉ... సచివాలయం పనులు పై ప్రజలు ... వారు. ఇప్పుడు సచివాలయంకు కూడా రావడానికి కూడా ప్ర... సచివాలయ సిబ్బంది ఇబ్బ... పడుతున్నారు.ఇప్పటికైనా సంబం... అధికారులు భవన నిర్మాణ పనులు ... చేయించి భవనాన్ని స్థానికులకు అవసరాల నిమి... వినియోగించే విధంగా చర్యలు చేపట్టాలని ప్ర... కోరుతున్నారు.

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 8:** అసంపూర్తిగా అర్ధాంతరంగా పనులు నిలిపివేసిన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ కాంట్రాక్టర్.తూర్పు నియోజకవర్గం 12 వ వార్డు కనకదుర్గ నగర్ పోలీస్ స్టేషన్ వెనుక భాగంగా కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాన్ని గత రెండు సంవత్సరాలు పైబడి నిర్మిస్తున్న నిర్మాణాలు అర్ధాంతరంగా వదిలివేయడంతో ఆకతాయిలకు అడ్డాగా మారింది. అదే ప్రాంతంలో మూడు సచివాలయాలు ఉండడం నిర్మాణ ప్రాంతం నిర్మానుషంగా ఉండడం ఆకతాయిల ఆగడాలకు సచివాలయ సిబ్బంది సచివాలయానికి వచ్చే వారికి వారి ప్రవర్తనాకు వారు భయభ్రాంతులవుతున్నారు. ఈ విషయమై జీవీఎంసీ జోన్ 2 కమిషనర్ వివరణ కోరగా స్పందించిన ఆమె పోలీస్ స్టేషన్ వెనుక గల ప్రాంతంలో పోలీసులు స్వాధీన పరుచుకున్న వాహనాలను తరలించేందుకు అధికారితో మాట్లాడుతానని,నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగా అధికారులతో మాట్లాడతానాని ఆమె తెలిపారు. సచివాలయం మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తారని ఆమె అన్నారు. వార్డు పర్యటనలో భాగంగా లక్ష్మీవారం ఆమె 12,వార్డులో పర్యటించారు. పర్యటనలో సచివాలయ సిబ్బంది స్థానిక టిడిపి నాయకులు దాడి సత్యం ఏడవక సన్యాసిరావు రామకృష్ణ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ సంస్కృతి సంప్రదాయలు రక్షించుకుందాం

టీడీపీ డివిజన్ నాయకుడు, దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు08.**ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు హక్కులను రక్షించుకుందామని దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. మండలంలో గల దారెల పంచాయతీ కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసి జెండాను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాని 1994 డిసెంబర్ లో ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆదివాసీ దినోత్సవాని సుమారుగా 174 దేశాలు తీర్మానం చేశాయని, ఆదివాసుల సంప్రదాయని గౌరవించి ఆగష్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించుటకు ప్రకటించిందన్నారు. దీంతో ప్రతి ఏటా ఆగష్టు 9 దిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకుంటున్నామని దానికి అనుగుణంగానే నాటి తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రభుత్వం 275 జిఓ తెచ్చి గిరిజనుల సాంస్కృతిక సంప్రదాయలు, గిరిజనుల భాషను గౌరవించి, గిరిజనులకు ఉద్యోగం ఉపాధి అవకాశలు కల్పించారని అన్నారు. అలాగే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జీవో నెం 3 తెచ్చి గిరిజన ప్రాంతంలో గిరిజనులకు 100శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. గిరిజనుల మనోభావాలను సంప్రదాయలను రక్షించేది కూటమి ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధు, గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాలం, పెసా కమిటీ అధ్యక్షులు త్రినాధ్, పెసా కమిటీ ఉప అధ్యక్షులు మురళి, వార్డు మెంబర్ లోలిత్, విఆర్ ఏ లోహిదాస్, హార్టికల్చర్ అసిస్టెంట్ వరహాలమ్మా, సచివాలయం సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాడేరులో ముఖ్యమంత్రి పర్యటన

జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్



**స్టాప్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 8 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు పాడేరులో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం 10.00 గం.లకు పాడేరు మండలం లగిసపల్లిలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారని అన్నారు.10.25 గం. లకు వంజంగి గ్రామానికి బయలుదేరి వెళతారని, 10.25 గం.ల నుంచి 11.40 గం.ల వరకు దేవాలయ సందర్శన, ఆదివాసీ దినోత్సవంలో భాగస్వామ్యం, గృహాల సందర్శన, కాఫీ తోటల్లో రైతులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. 11.45 గం.ల నుంచి మధ్యాహ్నం 01.05 గం.ల వరకు ప్రజావేదిక,పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో పాటు పలు ఒప్పందాలపై సంతకాలు అనంతరం బహిరంగ సభ ఉంటుందని అన్నారు.అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి మధ్యాహ్నం 2.20 గం.లకు లగిసపల్లిలోని హెలిప్యాడ్ కు చేరుకొని విజయవాడకు బయలుదేరి వెళతారని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

# కారాగారంకాదు-పరివర్తనశాల



- మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు జీవితాలను పాడు చేసుకోవద్దు
- వ్యక్తిగత మార్పు కుటుంబానికి క్షేమకరం పాత జీవితాన్ని విడిచిపెట్టండి
- ఈగల్ చీఫ్ ఆర్ కె రవికృష్ణ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 8:**విశాఖ కేంద్రకారాగారం పై వస్తున్న పలు ఆరోపణలపై ఈగల్ చీప్ ఆర్ కె రవికృష్ణ శుక్రవారం విశాఖపట్నం కేంద్ర కారాగారంను సందర్శించారు. ఈ సందర్భంగా విశాఖ కేంద్రకారాగారం వద్ద నిర్వహించిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జైళ్లలో ఎన్ డి పి ఎస్ కేసులలో శిక్ష అనుభవిస్తున్న కొందరు ఖైదీలతో ముఖాముఖిగా మాట్లాడడం జరిగిందని, గంజాయి వంటి కేసులలో పట్టుబడి,కేసులలో ప్రమేయం ఉండడం వలన ఎదురయ్యే ఇబ్బందులను వారికి తెలియజేస్తూ జైళ్లలో వారు ఉండిపోవడం వలన వారి యొక్క కుటుంబ సభ్యులు పడుతున్న కష్టాలు సొసైటీలో వారిని కూడా తప్పు చేసిన వారిగా సొసైటీ వారిని చూడడం, వారి కుటుంబ సభ్యులు పడుతున్న కష్టాలను ఖైదీలకు వివరించారు,రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన కోసం చేపడుతున్న పలు కార్యక్రమాలను వారికి వివరించారు. కరాగరం నుండి విడుదలైన తరువాత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర కారాగారం పర్యవేక్షణ అధికారి ఎం మహేష్ బాబు.ఉప పర్యవేక్షణ అధికారులు ఎన్ సాయిప్రవీణ్.

సి హెచ్ సూర్య కుమార్.జైలర్స్ ఈగల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# పాడేరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి ని మార్చండి

- తెదేపా మాజీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య.



**చింతపల్లి పెన్ పవర్ ఆగష్టు 08 :-** తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి ని మార్చాలని ఆ పార్టీ చింతపల్లి మండల మాజీ ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య అన్నారు. మండలంలోని లంబసింగి గ్రామంలో తెదేపా చింతపల్లి మండల మాజీ ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య ఆధ్వర్యం లో శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ క సమావేశంలో లంబసింగి మాజీ ఎం పి టి సి సభ్యుడు పొత్తూరు రాంబాబు తో కలసి ఆయన ముఖ్య అతిథి గా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్ గా ఉన్న గిడ్డి ఈశ్వరి గత కొన్ని నెలలుగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకొంటూ, తెదేపా నాయకులను, కార్యకర్తలను ఏమాత్రం పట్టించు కోవడం లేదని ఆరోపించారు. నియోజకవర్గం పరిధిలో 5 మండలాలు ఉన్నాయని, ఈ 5 మండలాల్లోని నాయకులను కార్యకర్తలను గత కొన్ని నెలలుగా ఆమె పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఈ విషయమై తెదేపా అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించి, సమస్యగా ఉన్న తెదేపా నియోజక వర్గ ఇన్చార్జిని తక్షణమే మార్చా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు టి. రామారావు, బోనంగి బంగారు పడాల్, వీరయ్య దొర, బంగారయ్య, జి వెంకట రమణ, బోనంగి బెన్న లింగేశ్వరరావు, భీమరాజు తదితరులు పాల్గొన్నారు..

# భారత దేశం కాంగ్రెస్ ను కోరుకుంటోంది...!

- కాంగ్రెస్ పార్టీలో చేరిన రిటైర్డ్ టీచర్ గొట్టాపు తిరుపతిరావు మాస్టర్
- దేశంలో, రాష్ట్రంలో ఏకైక ప్రత్యామ్నయం కాంగ్రెస్ పార్టీయే
- ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం
- కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు..

**కురుపాం /పార్వతీపురం :పెన్ పవర్, ఆగస్టు -8:** భారతదేశం యావత్తు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటుందని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు అన్నారు. శుక్రవారం పార్వతీపురం పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్ గొట్టాపు తిరుపతిరావు మాస్టారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బత్తిన మోహన్ రావు తిరుపతిరావు మాస్టారుకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతరా మాస్టారు పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. చదువుకున్న వారు, మేధావులు, క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. పార్వతీపురం నియోజకవర్గం లో ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటానికి నిత్యం సహాయ సహకారాలు అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్వతీపురంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పోరాడి ఫలితాలను సాధిస్తుందన్నారు. భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్లో ఏకైక ప్రత్యామ్నాయ పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. భారతదేశ ప్రజలు, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారన్నారు. దేశం యావత్తు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ఆశిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పగ్గాలు చేపట్టటం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, జిల్లా నాయకులు కోల కిరణ్, చొక్కాపు వెంకటరమణ, బొంత వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని రిటైర్డ్ టీచర్ గొట్టాపు తిరుపతిరావు మాస్టారును పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో గొట్టాప్ తిరుపతిరావు మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ అభిమానిని అన్నారు. దేశ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పాలన ఎంతో హాయిని ఇస్తుందన్నారు. అందుకే తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానన్నారు.

## రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశ పెట్టడం శుభదాయకం



**గాజువాక: పెన్ పవర్, ఆగస్టు 08:**జివియంసి 75 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెదగంట్యాడ గ్రామాల్లోని సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం వార్డు నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా విశాఖ జివియంసిడిప్యూటీ మేయర్ జనసేన నాయకుడు దల్లి గోవింద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో మహిళా ఆర్థిక అభివృద్ధి అలాగే, సమాజంలో మహిళలకు సముచిత గౌరవం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో పథకాలని ఒక్కొక్కటిగా అమలు చేయడం శుభదాయకమని అన్నారు.

జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటిరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని మంచి పథకాలు ప్రవేశపెట్టి మహిళా ఆర్థిక అభివృద్ధికి రాష్ట్రంలో నూతన పరిశ్రమల్లో మహిళలకు కూడా మంచి అవకాశాలు కల్పించేలా, కూటమిప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 75 వార్డు పరిశీలకులు ఆరుగుల మణికుమార్, 75 వార్డు అధ్యక్షులు నమ్మి అప్పారావు, 75 వ వార్డు ప్రధాన కార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, 75 వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ ఉరుకూటి అప్పల రాజు, వార్డ్ నాయకులు కణితి సన్యాసమ్మ, కడవల రమణ, పెద్దాడ సరోజిని, నమ్మి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.ద

## ఆదివాసీల జీవనోపాధికి కలిసి కృషి చేద్దాం

- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్





**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, ఆగస్టు 8 :** జిల్లాలోని గిరిజన ప్రజలకు విద్య, వైద్యం, జీవనోపాధులను కల్పించేందుకు అందరం కలిసి కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పార్వతీపురం ఐటీడీఏలోని అడవితల్లి విగ్రహానికి ప్రథమ పూజలు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సంప్రదాయబద్ధంగా జరిగాయి. ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ అడవితల్లికి సారెను అందించగా, అధికారులు, గిరిజన సంఘాల నాయకులతో కలిసి పాలాభిషేకాన్ని నిర్వహించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం అడవితల్లి చుట్టూ ప్రదర్శనలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా డప్పులను పీఓతో కలిసి వాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కల్మషం లేని అమాయక గిరిజనులు మధ్యలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. గిరిజనులకు నాణ్యమైన విద్య, వైద్యంతో పాటు వారికి జీవనోపాధులు కల్పించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాల్సి ఉందని, ఇందుకు సమష్టి కృషి అవసరమని అన్నారు. గిరిజనుల సంక్షేమం కొరకు ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలుచేస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ, జిల్లా యంత్రాంగం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం విలు విద్య పోటీలను ప్రారంభించి, విలువిద్యను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, ఏపీఓ ఎ.మురళీధర్, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారిత అధికారి ఆర్.కృష్ణవేణి, డీఐఓ డా. పి.జగన్మోహనరావు, పలు గిరిజన సంఘాల నాయకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధిలో భాగంగా మొక్కల పంపిణీ కార్యక్రమం




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 8:**ఎంజిఎన్ ఆర్ఈజీఎస్ పథకం ద్వారా పీల్డ్ అసిస్టెంట్ వంతల లక్ష్మణ రావు ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో జీకే వీధి ఉప సర్పంచ్ కొర్ర రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.గొందిపల్లి, గొందిపల్లి,డి.కొత్తూరు,పి. కొత్తూరు గ్రామాలకు చెందిన రైతులకు సిల్వరు మరియు మహాగని మొక్కలను పంపిణీ చేశారు. గ్రామీణ పరిసరాల పచ్చదనాన్ని పెంపొందించేందుకు మరియు సిల్వర్ తోటలు వేసి దాని ద్వారా కాఫీ, మిరియాలు వంటి ఉద్యానవన పంటలు పండించి అభివృద్ధి చెందటానికి గ్రామ స్థాయిలో ఈ ప్రయత్నం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేట్ కొర్ర అప్పారావు,పీసా కమిటీ కార్యదర్శి వంతల జగత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఫైనాన్షియల్ లిటరసీ పై జాతీయ స్థాయి వెబినర్







**ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో...**

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు8:** మండలంలోనిప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మర్రిపాలెంలో నాలెడ్జ్ గ్రోత్ ఫౌండేషన్, గురుగ్రామ్, హర్యానా సంయుక్త అధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ పై జాతీయ స్థాయి వెభినర్ కళాశాల ప్రిన్సిపల్ కె సుధా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మర్రిపాలెం కళాశాల నందు ఫైనాన్షియల్ లిటరసీ అనే అంశం పై జాతీయ స్థాయి వెబినర్ నిర్వహించారు ఈ వెబినర్ కు నాలెడ్జ్ గ్రోత్ ఫౌండేషన్ ఆర్గనైజర్ కనిక గుప్త, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బి. శేఖర్ (కామర్స్ అధ్యాపకులు), డి.శ్రీనివాసరావు (ఎకనామిక్స్ అధ్యాపకులు), ఎన్. సంతోష్ భమి రెడ్డి, రీసెర్చ్ స్కాలర్ ఆంధ్రయూనివర్సిటీ, అలాగే కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర, సిబ్బంది, విద్యార్థినులు హాజరుఅయ్యారు ఈ వెబినర్ లో సెబీ వారు నిర్వహించే పలుఅంశాలు పై భవిష్యత్తు ఆర్థికాభివృద్ధి,ఆర్థిక మోసాలపై అవగాహన,ఆర్థిక ప్రణాళికపై ఆచరణాత్మక జ్ఞానం,పెట్టుబడిదారులకు మరియు పారిశ్రామికవేత్తలకు చేయాల్సినవి చేయకూడనివి,పన్ను సంబంధిత పెట్టుబడి వ్యూహాలు,పదవీ విరమణకు సురక్షిత ప్రణాళిక, విషయాలపై నాలెడ్జ్ గ్రోత్ ఫౌండేషన్ వారు అవగాహన కల్పించారు. అని కళాశాల ప్రిన్సిపాల్ సుధా తెలియజేశారు.

## కిటకిటలాడిన అమ్మవారి ఆలయాలు




**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగష్ట్ 08) :**శ్రావణ శుక్రవారం శ్రీవరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని నర్సీపట్నంలో అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీవరలక్ష్మి దేవి వ్రతాన్ని చేసుకుంటారు. అనంతరం అమ్మవారి దర్శనానికి ఆలయాలకు తరలివస్తారు. నర్సీపట్నంలో శ్రీశ్రీశ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయానికి వేకువజామునుండే అమ్మవారి దర్శనానికి మహిళలు బారులు తీరారు. వరలక్ష్మీ వ్రత పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయానికి భక్తులు పోటెట్టడంతో ట్రాఫిక్ విపరీతమైన అంతరాయం కలిగింది. పోలీసులు ట్రాఫిక్ ను ఎప్పటికప్పుడు నియంత్రించారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్సైలు రమేష్, ఉమామహేశ్వరరావులు పరిశీలించారు. నర్సీపట్నంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, పెద్దబొడ్డేపల్లిలోని శ్రీకనకమహాలక్ష్మి ఆలయం, బలిఘట్టంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయం, ఉత్తరవాహినీ తీరంలోని లక్ష్మీదేవి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేకంగా దంపతులతో కుంకుమ పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలలో పాల్గొన్న అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## 17వ రోజుకు చేరిన జి.కోడూరు రైతుల నిరాహార దీక్షలు

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగష్ట్ 08) :**మాకవరపాలెం మండలం జి.కోడూరు క్వారీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక దళితులు, పేదలు చేపట్టిన నిరాహార దీక్ష 17వ రోజుకు చేరుకుంది. అయినప్పటికీ అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దళిత నిరుపేద రైతులు ఆరోపిస్తున్నారు. ఈ ఉద్యమానికి మద్దతుగా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) మాకవరపాలెం మండల సెక్రటరీ తాతబ్బాయి నేతృత్వంలో పార్టీ నాయకులు నిరాహార దీక్షకు మద్దతు ప్రకటిస్తూ, క్వారీ రద్దు అయ్యే వరకు ఉద్యమాన్ని ఆపవద్దని పిలుపునిచ్చారు. పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, అధికారులు ఎంత నిర్లక్ష్యం చేసినా, మనం ధైర్యంగా ముందుకు సాగాలి. అందరం కలిసి పనిచేస్తే, క్వారీని రద్దు చేయించగలమని ఆయన ఉద్యమకారులను ఉత్తేజపరిచారు. అనంతరం ప్రజా సంఘాలు, రైతులు మరియు తమ భూములను కాపాడుకోవడానికి మరియు మైనింగ్ మాఫియా దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఆర్డిఓ కార్యాలయం నుండి శ్రీ కన్య కూడలి మీదుగా అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ర్యాలీగా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్దకు చేరుకొని, తమ గోడును వ్యక్తం చేస్తూ ధర్నా చేపట్టారు. రైతులు తమ వినతిపత్రంలో అల్లూరి సీతారామరాజు గిరిజనుల హక్కుల కోసం, అణగారిన ప్రజల విముక్తి కోసం బ్రిటిష్ బానిస సంకెళ్లకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలను అర్పించిన వీరోచిత చరిత్రను గుర్తు చేశారు. అయితే నేడు ఆయన పేరును వాడుకొని కొందరు మైనింగ్ మాఫియా ద్వారా దళితుల భూములను క్వారీ పేరుతో దోచుకుంటున్నారని, రైతుల జీవనాధారాన్ని నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు పేరుతో విగ్రహాలు ఏర్పాటు చేసి, పేద ప్రజల ఆర్థిక మూలాలను దోచుకుంటున్న వారి స్వప్నంలో అల్లూరి హెచ్చరించి, బుద్ధి చెప్పాలని, మా దళిత భూములను కాపాడుకోవడానికి, మైనింగ్ మాఫియాను అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతులు తమ వినతి పత్రంలో విగ్రహం ముందు తమ గోడును చెప్పుకున్నారు. అధికారులు మరియు కూటమి ప్రభుత్వం తమ బాధను, నిరాహార దీక్షకు స్పందించడం లేదని, అందుకే ఇలా అల్లూరి విగ్రహానికి వినూత్నంగా తమ కష్టాన్ని చెప్పుకొన్నామని ఈ సందర్భంగా రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు, కాంగ్రెస్ నాయకులు బొంతు రమణ, వైసీపీ నాయకులు మట్ల చంటిబాబు, సీపీఎం నాయకులు చిరంజీవి, రైతులు అప్పారావు, పెంటయ్య, కళ్యాణ్, లోవరాజు, వంశీ, పెద్దలు, మహిళలు మరియు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ పూరిల్లు దగ్ధం...!

- సుమారు రెండు లక్షల పైబడి ఆస్తి నష్టం



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 8 :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధమై రెండు లక్షల పైబడి ఆస్తి నష్టం సంభవించిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రాజేంద్రపాలెం పంచాయితీ సోలాబు గ్రామంలో గురువారం రాత్రి జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కురుజు నూకాలమ్మ పూరి ఇల్లు దగ్ధమై రెండు లక్షల పైబడి ఆస్తి నష్టం సంభవించినట్లు గ్రామస్తులు తెలిపారు. అలాగే ఈ ఇంటి వద్ద మూడు కుటుంబాలు నివాసం ఉంటున్నట్లు, వారి యొక్క నగదు, నిత్యవసర సరుకులు, బట్టలు, రేషన్ కార్డ్ ఆధార్ కార్డు పలు ప్రభుత్వ ధ్రువీకరించిన పత్రాలు కాలి బూడిద అయ్యాయని బాధితురాలు తెలిపారు. వెంటనే ప్రభుత్వం ఆదుకొని వీరికి నష్ట పరిహారం చెల్లించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను స్వాగతిద్దాం

- టిడిపి నాయకులు మొట్టడం రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 8:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరు పర్యటనకి స్వాగతిద్దాం అని గూడెం కొత్తవీధి మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మొట్టడం రామకృష్ణ అన్నారు. ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 3 కిప్రత్యమయ్య జీవోను తీసుకురావడానికి ఆ తీపి కబురుచెప్పడానికి కోసమే మన్యం పర్యటనకు విచ్చేయుచున్నారు.కొన్ని శక్తులు ఆయన పర్యటనకు అడ్డుకొనుటకు ప్రయత్నిస్తున్న గిరిజనుల మేలుకోరి ఆయన ఈ పర్యటన చేస్తున్నారు. గిరిజనులు ఈ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేసి మన గిరిజన జీవోలను పునరుద్ధరించుటకు విచ్చేసే ముఖ్యమంత్రిని స్వాగతిద్దాం. ఈ పర్యటనతో అసంతృప్తితో ఉన్న గిరిజన యువతజీవితాల్లో ఆశలు నింపే కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు నీళ్లు చల్లుటకు ప్రయత్నం చేస్తున్నారు.గిరిజన యువత ఇప్పటికైనా మేలుకొని విజినరి లీడర్ ని మద్దతిద్దాం. మన మండలంలో ఉన్న సమస్యలపై ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు పరిష్కారం కోసం ఎంత సఫలీకృతమయ్యారు అన్నది గూడెం నుండి సీలేరు వరకు ప్రయాణం చేస్తున్నా ప్రతి ప్రజానీకానికి తెలుసు అయినా మీ మాటలు నమ్మి ఓట్లేసినందుకు మీరు దానిపై పోరాటం చేయకుండా గత ప్రభుత్వంలో కోల్పోయిన జీవో నెంబర్ త్రీ కోసం మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందని వైసిపి శ్రేణులకు దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయాలని తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం





**స్త్రీలకు సౌభాగ్యాలు ప్రసాదించే వరలక్ష్మీ వ్రతం**

**మతాలు వేరైనా అభిమతం ఒకటే,, హిందూ ముస్లిం క్రిస్టియన్ లకు అతి పవిత్రమైనది శుక్రవారం**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 8:** తెలుగు నెలలలో శ్రావణమాసం మార్గశిర మాసం కార్తీక మాసం కాలాలకు స్త్రీలకు సంబంధం ముడిపడి ఉంది.ముఖ్యంగా ఈ మూడు మాసాలకు స్త్రీలు అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. మొదటిగా శ్రావణమాసం అనగానే శుభకార్యాలు నిర్వహించడానికి ముహూర్తాలు ఖరారు చేసుకుంటారు. శుభకార్యాలకు ముడిపడిన ముహూర్తాలు సంబంధించి అతి ప్రాముఖ్యమైన ఘట్టం వరలక్ష్మి వ్రతం.అత్యంత భక్తిశ్రద్ధలు నియమనిష్టలతో శ్రీ వరలక్ష్మీ వ్రతాన్ని నిర్విఘ్నంగా పూర్తి చేసి లక్ష్మీ ప్రసన్నం పొంది శుభకార్యాలను ప్రారంభిస్తారు. లోక కళ్యాణార్థం జరిగే తంతు ఖర్చుతో కూడిన వరలక్ష్మీ వ్రతాన్ని ఆటంకం లేకుండా నిర్వహిస్తారు.

ముస్లింలకు అత్యంత పవిత్రమైన రోజుగా శుక్రవారం పాటిస్తారు.రంజాన్ పండుగ శుక్రవారం వచ్చిందంటే ఆ పండుగకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వారి సంతోషానికి అవధులు ఉండవు. అలాగే క్రిస్టియన్స్ అతి పవిత్రంగా భావించే మంచి శుక్రవారం రోజున ప్రపంచవ్యాప్తంగా ఉపవాసం ఉండి ప్రార్థనలు నిర్వహించి క్రీస్తు సిలువ ధ్యానం చేపడతారు.హిందూ సంప్రదాయ ప్రకారం సంవత్సరం మొత్తం మహిళలు శ్రావణ శుక్రవారం రోజుకై ఎదురుచూస్తూ ఉంటారు. పూట గడవడం కష్టంగా ఉన్నా సరే శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం వారికి చేతనైనట్టు నిర్వహించి పంచభక్ష పరమాన్నములు పదిమందికి మంచి పెడుతూ నిండు నూరేళ్లు సుమంగళిగా వర్ధిల్లజేయమంటూ ముత్తైదువులకు తాంబూలం పసుపు కుంకుమలు ఇచ్చిపుచ్చుకుంటారు. వరలక్ష్మి వ్రతం రోజున బంగారానికి ప్రాముఖ్యత ఇస్తారు.ఇంతటి ప్రాముఖ్యత కలిగిన వరలక్ష్మి వ్రతం పండ్లు పూల వ్యాపారులకు, కూరగాయలు నిత్యవసర వస్తువులు బంగారం వస్త్రా వ్యాపారస్తులకు కాసులు కురిపిస్తాయి.వరలక్ష్మి వ్రతం నిర్వహించే మూడవ శుక్రవారం కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. ఏది ఏమైనాప్పటికీ మహిళలు అతి ఇష్టంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించే వరలక్ష్మి వ్రతం ఫలింపజేయాలని లోకకళ్యాణార్థం అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఇష్టకార్యాలు సిద్ధించాలని కోరుకుందాం.

## పదహారువేల సిల్వర్ మరియు మహాగని మొక్కలు పంపిణీ.

- మొక్కలులబ్ధి పొందిన ప్రతి రైతు కచ్చితంగా నాటాలి
- సర్పంచ్ వెంకట పూర్ణిమ.



**పెన్ పవర్ ఆగస్టు 8.**అల్లూరి జిల్లా హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీ దిగుడుపుట్టు గ్రామం లోఉపాధి హామీ పథకం ద్వారా సర్పంచ్ సమిడ. వెంకట పూర్ణిమ చేతులు మీదుగా రైతులకు మొక్కలు పంపిణి చేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ పూర్ణిమ మాట్లాడుతూ హుకుంపేట పంచాయతీ లో 71 మంది రైతులకు సిల్వర్ మొక్కలు 16000 మరియు మహా గని మొక్కలు 16000 పంపిణి చేయటం జరిగింది అని ఆమె తెలిపారు రైతులు అందరు మొక్కల ను సంరక్షించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో టెక్నికల్ అసిస్టెంట్ పి.సుదీర్, వి ఆర్ పి రామయ్య, హుకుంపేట పంచాయతీ అధ్యక్షులు నాగేష్, నాయకులు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

## పిఎం జన్మన్, గ్రామీణ ఇళ్ల నిధులపై స్పష్టత ఇవ్వండి

గాలి కొండ ఎంపిటిసి బుజ్జి బాబు డిమాండ్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 8:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గిరిజన నేతలు డిమాండ్ చేస్తున్నారు. గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జి బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిఎం-జన్మన్ హౌసింగ్ పథకానికి రూ.1 లక్ష, గ్రామీణ ఇళ్లకు రూ.70 వేల వరకూ నిధులు పెంచుతామని హామీ ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. ఈ హామీల అమలులో భాగంగా తక్షణమే నిధులు విడుదల చేసేందుకు స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, గిరిజనుల కోసం ప్రత్యేక డీఎస్సీ నియామకం, గిరిజనులకు జీవో నెంబర్ 3 పై ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రభుత్వం తక్షణమే తన స్పష్టమైన వైఖరిని ప్రకటించాలన్నారు.

మారుమూల గిరిజన గ్రామాల్లో రహదారి అభివృద్ధికి అటవీ శాఖ నుంచి ఏర్పడుతున్న అడ్డంకులను తొలగించి, తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి బుజ్జి బాబు కోరారు.

ఈ కార్యక్రమంలో డి.కొత్తూరు గ్రామస్తులు కృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 2005 సమాచార హక్కు చట్టం ప్రకారం పూర్తి సమాచారం ఇవ్వని అధికారులు

- 3520 రూపాయలు
- కట్టించుకుని నేటి వరకు సమాచారం అందించని అధికారులు.
- 2005సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులు ప్రభుత్వ సమాచారం పొందే హక్కు ఉంది.
- సుజన కోట పంచాయతీలో ప్రభుత్వ నిధుల ఖర్చుపై పూర్తి సమాచారం ఇవ్వని మండల అభివృద్ధి అధికారి.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదివాసి వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 08.**మండలంలో 2005 సమాచారం హక్కు చట్టం పూర్తిస్థాయిలో అమలు కావట్లేదని, 2005 సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం అడిగిన మండల అభివృద్ధి అధికారి పూర్తిస్థాయి సమాచారం ఇవ్వలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదివాసి వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడుతూ.. ముంచంగిపుట్టు మండలంలో గల 23 పంచాయితీల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర వాటలు ఎంత మొత్తంలో ఖర్చుయిందని, దానికి సంబంధించి 2005 సమాచారం హక్కు చట్టప్రకారం వివరాలు అడిగిన నేటి వరకు పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వలేదని అన్నారు. 2021 నుంచి నేటి వరకు పంచాయతీలలో ఖర్చుయిన నిధులు తీర్మానాల ప్రకారము ఇవ్వాలని కోరినప్పటికీ నిర్ణీత సమయంలో మండలా అభివృద్ధి అధికారి సమాచారం ఇవ్వలేదని తెలిపారు. 2005 సమాచార హక్కు చట్టం ప్రకారం 30 దినాల నిర్ణితకాలంలో కాపీ రెండు రూపాయల చొప్పున చెల్లించి పూర్తి సమాచారం పొందవచ్చునీ, అయితే తనకు కాపీ అయిదు రూపాయల చొప్పున చెల్లించాలని ఎంపీడీవో సమాచారం ఇచ్చారని తెలిపారు. దీంతో సుజన కోట పంచాయతీకి సంబంధించి 3520రూ జూన్ మాసంలో చెల్లించిన నేటి వరకు పూర్తిస్థాయి సమాచారం ఇవ్వలేదన్నారు. ఆగస్టు నెల 4తేదీన మండల అభివృద్ధి కార్యాలయంలో ఎటువంటి తీర్మాణంలో లేకుండా 39 కాపీలు ఇచ్చారని, తీర్మానాలు అడిగినప్పుడు ఆరవ తేదీన సచివాలయంలో అందిస్తామని తెలిపారనీ, అయితే ఆరోజు కూడా తీర్మానాలతో కూడిన సమాచారం ఇవ్వలేదన్నారు. సమాచార హక్కు చట్టం ఉల్లంఘించడం తీవ్రమైన తప్పిదమని ఆయన తెలిపారు. పౌరులు చెల్లించిన డబ్బులతో 30 దినాలలో సమాచారం ఇవ్వకపోతే తదనంతరం ఎటువంటి రుసుము లేకుండా సమాచారం అందించాలని చట్టం చెబుతుందన్నారు. మండలంలో గల 23 పంచాయితీలకు సంబంధించి పూర్తి సమాచారం నేటి వరకు ఇవ్వలేదని, ఇచ్చిన సమాచారం కూడ సరైనది కాదని భావిస్తున్నాను అన్నారు. సుజన కోట పంచాయతీకి సంబంధించి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి వార్డు మెంబర్ తాలూకు ఒప్పందాలు లేకుండా నిధులు ఖర్చు పెట్టారని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచారం హక్కు చట్టంపై ప్రజల అవగాహన కొరకు ప్రదర్శించాలని రాష్ట్ర ఆదివాసుల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విషయమై మండల అభివృద్ధి అధికారికి వివరణ కోరగా సదరు నీలకంఠం అనే వ్యక్తికి సమాచారం ఇవ్వడంలో కొంత ఆలస్యం అయిందని, సమాచార హక్కు చట్టం అమలులో వెనకడబోమని ఎంపిడిఓ తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ విప్.

**కురుపాం నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి కు వివరించిన కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి.**



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 08. పెన్ పవర్.** నియోజకవర్గంలో పలుసమస్యల పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కలిసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఉండవల్లిలో ముఖ్యమంత్రి నివాసంలో ఆమె కలసారు.మ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో నియోజకవర్గాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించి అభివృద్ధి అనే పదానికి వీలునామా లేకుండా చేశారని.మన కూటమి ప్రభుత్వం వచ్చి సరిగ్గా ఏడాదితీరగకుండానే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేప్పటమని ముఖ్యమంత్రి కు ఆమె మరోక్కసారి గుర్తుచేశారు.కొని గ్రామాలలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ త్రాగు నీరు,రహదారుల సౌకర్యం లేక ఇబంధులు పడుతున్నరు.అలాగే నియోజకవర్గంలో పెండింలో వున్నా నాడు-నేడు పనుల నిధులు మంజూరి చేయాలని కోరారు.ఏనుగుల సమస్యను కూడా త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని.వాటి వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్నికి నిధులు కేటాయించాలని.పూర్ణపాడు- లాభేష్ వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు.ముఖ్యంగా జీవో నెంబర్ 3 కి బదులుగా కొత్త జీవో తెచ్చి గిరిజనులను ఆదుకోవాలని ముఖ్యమంత్రిని ఆమె విన్నపించుకున్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయంపై సానుకూలంగా స్పందించి త్వరలోనే అన్ని అమలు చేస్తానని హామీ ఇచ్చారు.

## వ్యక్తిగత ప్రమాద బీమా అవసరం

యూనియన్ బ్యాంక్ ఆర్డీవో అవినాష్ కుమార్



**చింతపల్లి,పెన్ పవర్, ఆగస్టు, 8**: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ చేయించుకోవాల్సిన అవసరం ఉందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చింతపల్లి బ్రాంచ్ ఆర్డిఓ అభినష్ కుమార్ తెలిపారు. గురువారం చింతపల్లి మండలం అన్నవరం పంచాయతీ కూర్మనాపాకలు గ్రామంలో జన సురక్ష కార్యక్రమంలో భాగంగా బ్యాంకుకు సంబంధించిన లావాదేవీలు, ఇన్సూరెన్స్ లు రైతులకు సంబంధించిన లోన్ల గురించి వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలో తమ ఆధార్ మొబైల్ నెంబర్ మరియు ఇతర వ్యక్తిగత వివరాలు బ్యాంకులో లింకు చేయించుకోవాలని, బ్యాంకులో లింకు చేయకపోవడం వల్ల ప్రభుత్వాం నుండి వచ్చే రాయితీలు వారి ఖాతాలో జమకవటం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యతా కేంద్రానికి సిబ్బంది మూర్తి, మహేష్, బిజినెస్ కరస్పాండెంట్లు మహేష్,చంటి,కుమార్, డ్వాక్రా మహిళలు రైతులు యువత పాల్గొన్నారు.

## జిఓ నెం 3 పునరుద్ధరణ,మైనింగ్ వ్యతిరేకం,ప్రత్యేక డిఎసి ఏర్పాటు పై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి

జీకే వీధి సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు కుందేరి రామకృష్ణ




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 8:** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాడేరు పర్యటనకు వస్తున్న సందర్భంగా, స్థానిక గిరిజన నాయకులు ముఖ్యమైన డిమాండ్లతో ఎదురు చూస్తున్నారు.జికెవిది మండలం దామనపల్లి పంచాయతీ సర్పంచ్, మరియు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఓకే రామకృష్ణ ఆధ్వర్యంలో గిరిజనులు పలు కీలక అంశాలపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జీవనాధారమైన అడవులను దెబ్బతీసే ద్వారా బాక్సైట్, లెటరైట్ మైనింగ్‌కు అనుమతులు ఇవ్వడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని, ప్రత్యేక డీఎస్సీ పై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే, మారుమూల గిరిజన గ్రామాలలో రహదారి సమస్యల కారణంగా ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో డోలీలపై రోగులను తరలించే పరిస్థితి నెలకొన్నది. దీనిని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఇక గిరిజ పివీటీజీ తెగల మినహాయింపు తప్పించి ఇతర గిరిజన కులాల అభివృద్ధికి స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై స్పష్టత ఇవ్వకపోతే, ఆదివాసి సంఘాలు ఐక్యంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో చంద్రబాబు నాయుడు పాల్గొనకుండా అడ్డుకుంటామని రామకృష్ణ అన్నారు.

## సీఎం సార్ ఆర్ వి నగర్. పాలగడ్డ అంతర్రాష్ట్ర రోడ్డు పనులపై దృష్టి సారించండి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 8:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్. వి. నగర్ నుంచి పాలగడ్డ వరకు ఉన్న అంతర్రాష్ట్ర రోడ్డు పనులు వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సీలేరు, దారకొండ, గుమ్మరేవుల, దుప్పులవాడ గ్రామ పంచాయతీల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేడుకున్నారు.ఈ విషయంపై స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముందుగా ఆదివాసి దినోత్సవ సందర్భంగా పాడేరు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఎన్నో సంవత్సరాలుగా మూడు రాష్ట్రాలను కలిపే ఈ అంతర్ రాష్ట్ర రహదారి మరమ్మత్తులకు నోచుకోక పూర్తిగా పాడయిందని, దీనిని ఆర్. వి. నగర్ మీదుగా పాలగడ్డ రోడ్డు వరకు పనులు వెంటనే ప్రారంభించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. అదే విధంగా ఈ ప్రాంతంలో ఉన్న ఇతర ప్రధాన సమస్యలైన గంగవరం, అగ్రహారం,చోడ రాయి. బ్రిడ్జిలు కూడా పూర్తిస్థాయిలో నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని గత సంవత్సరం భారీ తుఫాను కారణంగా నష్టపోయిన ఆయా ప్రాంతాల రైతులను ఆదుకోవాలని అన్నారు ఈ సమస్యలపై చాలాసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతో ఈరోజు తమరిని వేడుకోవడం జరుగుతుందని కావున శ్రీముఖ్యమంత్రివర్యులు మా సమస్యలపై స్పందించి ఈ ప్రాంతానికి మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటారని కోరారు ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కారే శ్రీనువాసు. దుప్పులవాడ పంచాయతీ మాజీ సర్పంచ్ అల్లంగి రాజు. గుమరేవుల మాజీ సర్పంచ్ పూజారి బాబురావు. దారకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లు దొర. జీకే వీధి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోన్ను. సీలేరు టౌన్ అధ్యక్షులు వానపల్లి అప్పారావు. ఉపాధ్యక్షుడు మైలుపల్లి సత్తిబాబు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిహెచ్ బుజ్జి వార్డు మెంబర్లు రాంచందర్ సీసా మోసియా తదితరులు పాల్గొన్నారు.

# కె గంగవరం లో ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు.





**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు8:** మండల కేంద్రమైన కే గంగవరం గ్రామంలో తాడాల రాంబాబు రైస్ మిల్ వద్ద కాకినాడ రోటరీ క్లబ్ అధ్యక్షులు తాడాల వీర వెంకట సత్యనారాయణ (ఊడిమూడి బుజ్జి) ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళల్లో గర్భసంచి, రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించేందుకు సుమారు ?15 వేల విలువ చేసే అత్యాధునిక వైద్య పరీక్షలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా షుగర్, బిపి, బిఎంఐ, మోనోగ్రఫీ, ఓరల్ టెస్ట్, ఎక్స్ రే, అవసరమైన క్లినికల్ టెస్టులు కూడా ఉచితంగా చేశారు. వైద్య సేవలందించిన వారిలో ట్రినిటీ హాస్పిటల్ వైద్యులు రిక్కీ గూటం, విజయ్ మోహన్, కాకినాడ ఏజె డెంటల్ హాస్పిటల్ వైద్యులు అంకిత, జో ప్రవీణ్, కాకినాడ ఫిజియోథెరపీ వైద్యులు విద్యాసాగర్, సిఎంసి కంటి వైద్యశాల (పిఠాపురం) వైద్యులు ఉన్నారు. సుమారు 256 మందికి అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేసినట్లు తాడాల బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రోటరీ క్లబ్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, సత్యం ఫౌండేషన్ వాసంశెట్టి సత్యంకు గంగవరం మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరాబత్తుల నాగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు చిర్రా రాజకుమార్, అల్లూరి దొరబాబు, మల్లిపూడి బుజ్జి, తాడాల లోవరాజు, కోటిపల్లి చంటి, చిల్లే నాగేశ్వరరావు, అచ్యుత్ గ్రామ యువత, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ రక్షణ కు నిదర్శనం రక్షా బంధం.

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు.



**మండపేట. పెన్ పవర్.ఆగస్టు 8 :** ప్రేమ రక్షణ కు నిదర్శనంగా రక్షా బంధన్ నిలుస్తుందని రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మన్,మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్సీ, స్టేట్ సబార్డినేట్ కమిటీ చైర్మన్ మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ తోట త్రిమూర్తులు రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రక్షాబంధనం సోదరీసోదరుల మధ్య ప్రేమ, రక్షణ బాధ్యతలను సూచించే పవిత్రమైన పండుగగా అభివర్ణించారు. ఇది సమాజంలో ఐక్యతను, సామరస్యాన్ని పెంపొందిస్తుందని ఆయన అన్నారు. మండపేట నియోజకవర్గంలోని ప్రజలు ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. మహిళల సాధికారతకు అందరూ కృషి చేయాలని తోట త్రిమూర్తులు కోరారు. వైయస్సార్‌సీపీ ఎల్లప్పుడూ మహిళల శ్రేయస్సు, భద్రత పురోగతికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## కె.గంగవరం లో భక్తిశ్రద్ధలతో

# వరలక్ష్మీ వ్రతాలు.





**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 8:** శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా కె.గంగవరం మండలంలో అన్ని గ్రామాల్లో మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి దేవి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ప్రసిద్ధ అమ్మవారి ఆలయాలు, నివాస గృహాల్లో లక్ష్మీదేవి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయాలు భగవన్నామ స్మరణలతో మారుమ్రోగగా, కుంకుమార్చనలు, పంచామృతాభిషేకాలు, పుష్పాలంకరణలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. సకల శుభాలు, ఐశ్వర్యం కలగాలని కోరుతూ మహిళలు రోజంతా ఉపవాసం ఉండి లక్ష్మీదేవిని ఆరాధించారు. కే గంగవరం మండలం కోటిపల్లి గంగవరం మెయిన్ రోడ్డు కోట వద్ద నూతనంగా నిర్మించిన శ్రీధన ధాన్య లక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమభిషేకాలను నిర్వహించారు.

## ఎంపీ సానా సతీష్ బాబు 17వ ప్రజాదర్బార్‌కు విశేష స్పందన





సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

**కాకినాడ, ఆగస్టు 8 పెన్ పవర్:** ప్రజల అభ్యర్థనలు నేరుగా విని,వాటికి తక్షణ స్పందన ఇవ్వడమే లక్ష్యంగా కొనసాగుతున్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రజాదర్బార్ కార్యక్రమం కు ఈసారి విశేష స్పందన లభించింది. శుక్రవారం కాకినాడ కొప్పవరంలోని ఎంపీ కార్యాలయంలో 17వ ప్రజాదర్బార్ ఘనంగా నిర్వహించబడింది. పింఛన్లు, విద్య, ఉపాధి, వైద్యం%ౌ% అన్నికీ పరిష్కార మార్గంఈ సందర్భంగా విభిన్న సమస్యలపై మొత్తం 17 అర్జీలు అందాయని, వాటిలో 12 అర్జీలు అప్పటికప్పుడే పరిష్కరించబడ్డాయని ఎంపీ కార్యాలయ ఇన్‌చార్జి మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. ప్రధానంగా పింఛన్లు, విద్య సహాయం, ఇళ్ల స్థలాల సమస్యలు, వైద్యం, ఉపాధి అవకాశాలపై వచ్చిన వినతులను ఎంపీ సానా సతీష్ బాబు సూచన మేరకు సంబంధిత శాఖల అధికారులతో సంప్రదించి తక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యకర్తల సమస్యలకూ ప్రత్యేక దృష్టి. ఇటీవల ఎంపీ సానా సతీష్ బాబు సూచించినట్టు, పార్టీ కార్యకర్తలకు ప్రత్యేకంగా ఒక రోజుని కేటాయించి వారి వ్యక్తిగత సమస్యలు, అభ్యర్థనలపై చర్చించి పరిష్కారాలు చూపించేందుకు కార్యాలయం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని లక్ష్మణమూర్తి వెల్లడించారు. సామాజిక స్పృహతో ముందుకు సాగుతున్న ఎంపీ కార్యాలయం. ఈ ప్రజాదర్బార్ ద్వారా ఎంపీ కార్యాలయం ప్రజలతో నేరుగా మమేకం అవుతూ, ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించడమే కాక, వాటిని అమలు చేయించడంలో దోహదపడు తోంది. ఇది ప్రజలలో విశ్వాసాన్ని పెంచే దిశగా ఉన్నదని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ న్యూటన్, చింతపల్లి అర్జున్, జున్నూరు బాబ్జి, ఏటుకూరి నాగమణి, నరహరిశెట్టి సూరిబాబు, బండి నరేంద్ర, వెన్నపు చక్రధర్, చీకట్ల వెంకటేష్ తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు వాటి వేదికలకే పరిమితం కాకుండా, వాస్తవ పరిష్కారాలు పొందేలా చర్యలు తీసుకుంటున్న ఎంపీ సానా సతీష్ బాబు దృక్పథం –ప్రజల నుండి విశేష ప్రశంసలు పొందుతోంది.

# ఆపదలో ఉన్న మహిళకు అండగా





- మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.15 వేలు ఆర్థిక సహాయం

**కాజులూరు, ఆగస్టు 8 పెన్ పవర్:** మానవత్వానికి చిరునామాగా నిలుస్తూ ప్రజలకు సాయం చేయడంలో ఎప్పుడూ ముందుండే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరోసారి తన దయా గుణాన్ని చాటుకున్నారు. కుటుంబానికి ఆదారమైన భర్తను కోల్పోయి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ఓ నిరుపేద మహిళకు రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఇటీవల గొల్లపాలెం గ్రామానికి చెందిన జనపల్లి భీమన్న ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు . కాలికి శస్త్ర చికిత్స చేయించు కొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టికి కూటమి నాయకులు తీసుకు రావడంతో మంత్రి సాయం అందించారు. అలాగే దేగలపేట గ్రామానికి చెందిన పోతురాజు గౌతమ్ అనే దివ్యంగుడు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇరువురు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక కూటమి పార్టీ నాయకులు మంత్రి సుభాష్ సృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి తక్షణసాయంగా చెరొక 10 వేలు చొప్పున ఇద్దరికీ 20 వేలు చెక్కు రూపంలో శుక్రవారం ఆర్థిక సహాయం అందించి ధైర్యం చెప్పారు. ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని అభిలసించారు. సమస్య తెలిసిన వెంటనే స్పందించిన మంత్రి సుభాష్ కు ఇరువురు కుటుంబాలు, కూటమి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం సాయిబాబా కాలనీకి చెందిన యనమదల సునీత భర్త ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో ఆమె ఇద్దరు చిన్నపిల్లలతో కలిసి గడవడం భారంగా మారింది. ఆర్థిక సమస్యలు తీవ్రంగా దాడి చేసిన సమయంలో, స్థానిక కూటమి నాయకులు ఆమె పరిస్థితిని మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లారు.

వెంటనే స్పందించిన మంత్రి – సహాయ చేకెను అందజేతసునీత పరిస్థితిపై క్షణాల్లో స్పందించిన మంత్రి, తక్షణమే రూ. 15 వేలు చెక్కు రూపంలో అందజేసి ఆమెకు అండగా నిలిచారు. అతి తక్కువ సమయంలో స్పందించి, తక్షణ సహాయం అందించడం మంత్రిగారి మానవీయ ధోరణిని ప్రతిబింబిస్తోంది. కృతజ్ఞతలతో పరవశం. ఆర్థికంగా అండగా నిలిచిన మంత్రి సుభాష్ గారికి సునీత, ఆమె కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. "ఇలాంటి నాయకులు ఉంటేనే నిజమైన ప్రజాసేవ సాధ్యమవుతుంది" అంటూ పలువురు స్థానికులు ప్రశంసలు కురిపించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకునే చేతులు ఎల్లప్పుడూ మనుషుల రూపంలోనే ఉంటాయని, మంత్రి సుభాష్ మరోసారి నిరూపించారు.

## జెఎసి ఆధ్వర్యంలో.

## మండపేట విలీనం పై సమావేశాలు.

- ఈ నెల 10 న అంగర, రాయవరం ల్లో.



**మండపేట. పెన్ పవర్.ఆగస్టు 8:** మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 10 ఆదివారం ప్రజలతో సమావేశాలను నిర్వహిస్తున్నట్లు మండపేట నియోజకవర్గ జాయింట్ ఏక్షన్ కమిటి చైర్మన్ కామన ప్రభాకరరావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండపేట నియోజకవర్గం ను తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం లో కలపాలన్న ఆలోచన తో నియోజకవర్గ అఖిలపక్షనేత లు మండలాల్లో సమావేశాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆయా మండలం లోని అన్ని పార్టీల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మేధావులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ నెల 10 ఆదివారం ఉదయం 10.30 కు కపిలేశ్వరపురం మండల సమావేశం అంగర గ్రామంలోని సిద్దార్థ కాలేజ్ కి ఎదురు గా ఉన్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు రాయవరం మండల సమావేశం రాయవరం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం లో నిర్వహిస్తున్నామని తెలిపారు. వివరాలకు 8121397199 ను సంప్రదించాలని కోరారు.

## టిడిపి శ్రేణులు అధ్వర్యంలో.

## ఎమ్మెల్యే వేగుళ్ళ పుట్టిన రోజు వేడుకలు.

**మండపేట. పెన్ పవర్. ఆగస్టు 8 :** టిడిపి శ్రేణులు అధ్వర్యంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు మత్సా నాగబాబు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరి ఆధ్వర్యంలో ఆయన కేక్ కట్ చేసి ఎమ్మెల్యే వేగుళ్ళ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపేట నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింపచేస్తున్న తమ నాయకుడు వేగుళ్ళ జోగేశ్వరరావు కు అయరారోగ్యాలు కలగాలని కోరారు. అనంతరం పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు ఆధ్వర్యంలో ధర్మగుండం చెరువు వద్ద ఉన్న మయూరి వృద్ధాశ్రమంలో వేగుళ్ళ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. తొలుత వృద్దులతో కలసి కేక్ కట్ చేసి వేగుళ్ళకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరికీ స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వృద్దులకు రాంబాబు భోజనాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కన్వీనర్ కు పరామర్శ

- కష్ట కాలంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా.
- వైసిపి రాష్ట్ర యువనేత చెట్టి వినయ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 08.** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముంచంగిపుట్టు మండల సోషల్ మీడియా కన్వీనర్ పాంగి పులి రాజును వైసీపీ రాష్ట్ర యువనేత చెట్టి వినయ్ శుక్రవారం పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, వైద్య సదుపాయాలు పొంది త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కష్ట కాలంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భాగ్యవతి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వెంగడ రమేష్, పెదబయలు మండల జెడ్పిటిసి బొంజు బాబు, పెద్దగూడ సర్పంచ్ బాబురావు, ఎంపిటిసి గణపతి, వైసిపి నాయకులు కూడ మత్స్య లింగం, సురేష్, జయదేవ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ద్రాక్షారామంలో మాణిక్యాంబ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ.

**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 8:** శ్రావణ మాస శుక్రవారం సందర్భంగా ద్రాక్షారామం శ్రీ మాణిక్యమ్మ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో 12వ శక్తిపీఠమైన శ్రీ మాణిక్యాంబ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని పుష్పాలు, రత్నాభరణాలతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం భక్తజనాలతో కిటకిటలాడగా, భగవన్నామస్మరణలు మారుమ్రోగాయి. ప్రత్యేక పూజలు, నైవేద్యాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు.

## కోనసీమ తిరుమల వాడపల్లి లో భక్తుల సందడి

- అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 8:**శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి క్షేత్రానికి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామి వారి దివ్య దర్శనం పొందారు. వసంత మండపంలో నిర్వహించిన నిత్యకళ్యాణం, అష్టోత్తర పూజల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.
స్వామివారిని దర్శించుకున్న అనంతరం, ఆలయంలో నిర్మాణంలో ఉన్న నూతన అన్నదాన భవనానికి మండపేట మండలం వెలగతోడు గ్రామానికి చెందిన గొడవర్తి మంగ బేబీ, గొడవర్తి యస్వంత్ కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులు కలిసి రూ.1,00,116 విరాళంగా సమర్పించారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందించగా, ఆలయ ఉప కమిషనర్ ఎన్ఎస్ చక్రధరరావు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించి దంపతులను సత్కరించారు. భక్తుల సేవా భావం ఆలయ అభివృద్ధికి తోడ్పడుతోందని అధికారులు తెలిపారు.

## అన్నదాత సుఖీభవ రైతు ఖాతాల్లో 3.1 కోట్లు జమ

- వ్యవసాయ అధికారి వై శోభ



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 8:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలానికి సంబంధించి అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రభుత్వం రైతు ఖాతాల్లో 3.11 కోట్లు జమ చేసిందని, 56 వేల 636 రైతుల లబ్ధి పొందారని వ్యవసాయ అధికారి వై శోభ అన్నారు. 2000 రూపాయలు చొప్పున కోటి 13 లక్షలు పీఎం కిసాన్ కింద జమ అయినట్లు తెలిపారు. కొందరికి ఆధార్ లింకేజీ తమ భూములకి కానందున జమ కాలేదని, త్వరలోనే రెవెన్యూ అధికారులు అప్డేట్ చేసి మిగిలిన వారికి జమ అయ్యేటట్లు కృషి చేస్తున్నారని అన్నారు. పీఎం కిసాన్ పథకం కింద 2019 ఫిబ్రవరి ముందు రిజిస్ట్రేషన్ అయిన వారు అర్హులని, కుటుంబంలో ఒకరికి మాత్రమే అర్హతగా భావిస్తారని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద పది సెంట్లు లోపు భూమి కలిగిన వారు, పదివేల రూపాయల పింఛన్ దాటినవారు, ఐదు ఎకరాలు దాటిన రైతులు, అనర్హులు గా భావిస్తారని తెలిపారు. ఆధార్ భూమికి లింకేజీ అవ్వాలని జిఎస్డబ్ల్యు సర్వే కింద గ్రామ వార్డు సచివాలయంలో ఫిర్యాదు చేయాలని అన్నారు. భూమిని బహుమతిగా పొందడం అనువంశికం విధానం వారసత్వం కలిగిన వారు అర్హులని తెలియజేశారు. మండలంలో 18 రైతు సేవ కేంద్రాలు ఉన్నాయని, రైతులు వారికి ఏమైనా సందేహాలు సమస్యలు ఉంటే రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.

## మతం మార్పిడిలను అరికట్టడం

- మహిళా కార్యకర్త బొర్రా కామేశ్వరి





**వి.ఆర్.పురం పెన్.పవర్. ఆగస్టు. 8:** మండలంలోని వి.ఆర్.పురం దుర్గమ్మ గుడి వద్ద శుక్రవారం అమ్మభవాణి ఆద్వర్యంలో గొమ్ముగూడెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు సత్యవేణి దంపతులు మతం మారిన ఒక హిందువు కుటుంబంను విశ్వ హిందూ పరిషత్ మహిళా కార్యకర్త బొర్రా కామేశ్వరి తిరిగి వారు నమ్ముకున్న స్వధర్మము నకు తీసుకొని రావడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ మహిళా కార్యకర్త బొర్రా కామేశ్వరి మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ప్రధాన ఉద్దేశం మతం మార్పిడిలను అరికట్టడం మతం మారిన హిందువులను తిరిగి స్వధర్మం లోకి తీసుకు రావడం తమ లక్ష్యం అంటూ ఆశాబావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ హిందువు దేవుళ్లను పూజించుతూ హిందువు సంప్రదాయాలను కాపాడ వలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పైన ఉందని,అన్నారు.ఈ కార్యక్ర మంలో గొమ్ముగూడెం దంపతులు అమ్మభవాణి హిందువు లు తదితరులు పాల్గొన్నారు.

# జన సైనికుడిని పరామర్శించిన ఎమ్మెల్యే గిడ్డి..

**అంబాజీపేట,పెన్ పవర్, ఆగస్టు 8,**కాలుకి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జన సైనికుడిని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం పరామర్శించారు. మండలంలోని మొసలపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు,ఇరుసుమండ సొసైటీ త్రి సభ్య కమిటీ మెంబర్ నూకపెయ్యి సూర్యచంద్రరావుకు గతంలో జరిగిన ప్రమాదంలో కుడి కాలుకి తీవ్ర గాయం అయింది. అప్పటినుండి ఇప్పటివరకు కాలుకి ఏడుసార్లు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. కొన్నిసార్లు ఆరోగ్యం సహకరించకపోయినా జనసేన పార్టీపై ఉన్న అభిమానంతో మండలంలో జరిగే పార్టీ కార్యక్రమాలకు విధిగా హాజరవుతూ ఉంటుంటాడు. జనసేన పార్టీ వీరాభిమానిగా ఉన్న సూర్య చంద్రరావును గ్రామ కమిటీ అధ్యక్షుడితోపాటు ఇరుసుమండ సొసైటీ త్రి సభ్య కమిటీ మెంబర్గా నియమించారు. మొసలపల్లిలో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సూర్యచంద్రరావును పరామర్శించి,యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు దొమ్మేటి సాయికృష్ణ, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్ కొర్లపాటి



ఢిల్లీ, మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, కొప్పినీడి ఈశ్వరరావు,రవణం విజయ్ తదితరులు ఉన్నారు.

## పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన వి.ఆర్.ఓ



- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సి.ఐ.ఆలెం రాజు వర్మ
- వి.ఆర్.పురం ఎస్.ఐ.సంతోష్,కుమార్,



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు. 8:**మండలంలోని రేఖపల్లి గ్రామానికి చెందిన పైదా రాజా రావు ఇంటి దగ్గర ఉన్న ఎ.పి.20ఎ.యు.9423 నెంబర్,తో ఉన్న ద్విచక్ర వాహనాన్ని 22వ.తారీఖున రాత్రి సమయం లో గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు.వి.ఆర్.పు రం పోలీసు స్టేషన్,లో రాజారావు పిర్యాదు చేశారు.వి. ఆర్.పురం పోలీసు స్టేషన్,లో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ.సంతోష్,కుమార్,వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పోలీసు స్టేషన్,లకు కూడా ద్విచక్ర వాహనం గురించి సమాచారాన్ని అందించారు.ఆంధ్ర రాష్ట్రానికి సరిహద్దుగా ఉన్న తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పోలీసు స్టేషన్,పరిధిలో ఉన్న గుంపెన్నగూడెం రహదారి ప్రక్కన వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్ళిపోయారు.ఈ విషయం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సి.ఐ.ఆలెం రాజు వర్మ,పోలీసు సిబ్బంది.తో వెళ్లి ద్విచక్ర వాహనాన్ని పోలీసు స్టేషన్, తరలించి,వెంటనే వి.ఆర్.పు రం ఎస్.ఐ.సంతోష్, కుమార్,కు సమాచారం అందించారు సమాచారం తెలుసుకున్న ఎస్.ఐ.సంతోష్,కుమార్,వెంటనే ద్విచక్ర వాహనం గురించి పిర్యాదు చేసిన బాధితుడు వి.ఆర్.ఒ. పైదా రాజారావుకు పోన్,ద్వారా సమాచారం అందించారు వి.ఆర్.ఒ.పైదా రాజారావు చర్ల సి.ఐ.ఆలెం రాజు వర్మ దగ్గరకు వెళ్లి,మాట్లాడి సంతోషంతో ద్విచక్ర వాహనాన్ని తెచ్చుకోవడం జరిగింది.వి.ఆర్.ఒ.పైదా రాజారావు చర్ల సి.ఐ.ఆలెం రాజు వర్మకు వి.ఆర్.పురం ఎస్.ఐ.సంతోష్, కుమార్,కు పోలీసు సిబ్బంది.కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే నెహ్రూ పుష్కర ఆయకట్టు రైతులను మోసం చేశారు



పాటంశెట్టి సూర్యచంద్ర



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 8:** ఏరు దాటే దాకా ఓడ మల్లన్న.. ఏరు దాటాక బోడి మల్లన్న అన్న చందంగా జగ్గంపేట నియోజకవర్గంలో పుష్కర ఆయకట్టు రైతులను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మోసం చేశారని ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర ఆరోపించారు. శుక్రవారం తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ ను సూర్యచంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు పుష్కర ఆయకట్టు రైతులు అగమ్య గోచరంగా అయోమయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఓటేసి గెలిపించండి గెలిచిన వెంటనే పుష్కర తాళ్లూరు లిఫ్ట్, పైపులైను పూర్తిగా మార్చి సాగునీరు అందిస్తానని వాగ్దానాలు చేసి గద్దెనెక్కేక ఈ ఒక్క పంటకు విరామం ఇవ్వండి నిధులు తెస్తాను, పనులు చేయిస్తాను వచ్చే పంటకు పూర్తిస్థాయిలో నేను నీరిస్తానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నమ్మబలికారన్నారు. గత సంవత్సరంలో ఈ ఒక్క పంటకి ఆగండి వచ్చే పంటకు తప్పనిసరిగా నీరిస్తానన్న ఎమ్మెల్యే నెహ్రూ మాటలు నమ్మి గత నెల రోజుల నుండే పుష్కర ఆయకట్టుకి సంబంధించిన అన్ని గ్రామాలలో రైతులు పంటలకు పెట్టుబడి పెడుతున్నారన్నారు. వరి నాట్లు ముమ్మరంగా వేస్తున్నారని పుష్కర నీరు రాకపోవడం వల్ల వేసిన పంటలు, నారుమడులు ఎండిపోయి రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. సాగునీరు ఇవ్వలేనప్పుడు పంటకాలాని కంటే ముందుగానే బాధ్యత కలిగిన ఎమ్మెల్యేగా సంబంధిత అధికారులతో కలిసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించ వలసిన అవసరం ఉందన్నారు. అలా చేయకుండా ఇదిగో గ్రాంట్ తెస్తున్నాను, అదిగో గ్రాంట్ తెస్తున్నాను అని 14 నెలల నుండి కాలయాపన చేస్తూ రైతులను మోసం చేసి రైతన్నలను నట్టేట ముంచారని సూర్యచంద్ర ఆక్షేపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి కనీసం రెండు కోట్ల రూపాయలు నిధులు తెచ్చి పాడైన పైప్లైన్లు, మోటార్లు రిపేర్లు చేయించి ఈ సంవత్సరం పంట గట్టెక్కించాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. సాగునీరు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ రైతులకు నీరు ఇవ్వకుండా అన్యాయం చేస్తే రైతులు పక్షాన అండగా నిలబడి రైతులకు న్యాయం జరిగే విధంగా పోరాడుతామని సూర్యచంద్ర స్పష్టం చేశారు.

# శ్రావణ శోభ.ఆలయాల్లో సందడి.

# వైభవం గా వర లక్ష్మీ వ్రతం.

**మండపేట. పెన్ పవర్.ఆగస్టు8:**ఆలయాలు శ్రావణ శోభను సంతరించుకున్నాయి. శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందడి నెలకొంది.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దేవతామూర్తులకు పూజలు చేశారు. మండపేట కలువపువ్వు సెంటర్ లోని దేవి ఆలయం లో విశేష పూజలు నిర్వహించారు. ఏడిద రోడ్ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం లోసామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. గాంధీనగర్ రైతు బజార్ శ్రీ విజయలక్ష్మి ఆలయం, సత్య శ్రీ రోడ్ శ్రీ కనక దుర్గా దేవి ఆలయం, కొండపల్లి వారి వీధిలోని విజయ దుర్గమ్మ ఆలయం లో విశేష పూజలు నిర్వహించారు.మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజలు నిర్వహించారు. ఆడపడుచులు వైభవంగా వరలక్ష్మి వ్రతం ఆచరించారు. ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ కనిపించింది. పలు ఆలయాల్లో అమ్మవారిని కరెన్సీ నోట్లు, పువ్వులతో ప్రత్యేక అలంకరణ చేశారు. సామూహిక వ్రతాలు, కుంకుమ అర్చనలు చేశారు.
మండపేట కలువ పువ్వు సెంటర్ లో వున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. రథం సెంటర్ లో వున్న శ్రీ



జనార్ధన అగస్తేశ్వర స్వామి ఆలయం లో భక్తులు స్వామి వారికి పూజలు నిర్వహించారు.అక్కడ ఉన్న అమ్మ వారిని దర్శించుకున్నారు.

## ఖర్చెంత... బిల్లెంత..?

- ప్రత్తిపాడు పంచాయతీలో....

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 9:**పెంటపాడు మండలం ప్రత్తిపాడు పంచాయతీలో జరిగే పనుల్లో అందుకే ఖర్చుల్లో ఆ మేరకు ప్రభుత్వం ఇచ్చే బిల్లులో అయోమయం నెలకొంది. గత ఐదు సంవత్సరాల పైబడి ఈ పంచాయతీకి పాలకవర్గం లేకపోవడంతో ఇక్కడ ఇన్చార్జిగా కార్యదర్శి పూర్తిస్థాయి బాధ్యతలతో విధులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఏ పని జరగాలన్నా ఏ పనులు చేయాలన్నా కార్యదర్శి అనుమతితో పనులు చేయాల్సి ఉంది. అంతేకాకుండా ఈ కార్యదర్శి అనుమతితో అభివృద్ధి పనులు చేయాలి ప్రజల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాల్సి ఉంది. దీంతో ఇక్కడ పని చేసే కార్యదర్శి ఏం చేస్తున్నారో గ్రామస్తులకు తెలియకుండా ఉంది. వారు చేసినది ఏంటో ఎవరికీ తెలియదు. అసలు కార్యదర్శి ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళతారో తెలియని పరిస్థితుల్లో ప్రత్తిపాడు పంచాయతీ ప్రజలు ఉన్నారు. పంచాయతీ కార్యదర్శుల సిబ్బంది కొరత కారణంగా ఒక కార్యదర్శికి రెండు మూడేసి గ్రామాలు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారు ఏ రోజు ఎక్కడ ఉంటారో తెలియకుండా ఉంది. గతంలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన వ్యక్తులు ప్రత్తిపాడులో రెగ్యులర్ కార్యదర్శిగా ఉంటే పడమర విప్పర్రుకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించేవారు. ఇది వైసీపీ ప్రభుత్వ హయాంలో కొనసాగేది. అయితే ఆ సమయంలో ప్రతిపాడు గ్రామంలో సానిటేషన్ గాని వివిధ అభివృద్ధి పనులు గాని చేసిన సందర్భాలు అంతంత మాత్రమే ఉన్నాయి. అప్పుడు వారు చేసినదే పని వారు పెట్టినదే బిల్లు వారు ప్రభుత్వ నుంచి విత్ డ్రా చేసినది సొమ్ములు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పంచాయతీకి ఆ పంచాయతీ కార్యదర్శులను నియమించింది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్యం మంచినీటి పారుదల తదితర సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. ఇందు నిమిత్తం ఖర్చు చేయడానికి ప్రతిపాదన లు తయారు చేసి, పని చేసిన అనంతరం బిల్లులు ఆయా శాఖలకు చెందిన ఉన్నతాధికారులకు ఈ కార్యదర్శులు పంపిస్తారు. వాటిని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు పరిశీలించి మార్కెట్ వ్యాల్యూ ప్రకారం బిల్లులకు సొమ్మును చెల్లిస్తారు. అయితే ప్రత్తిపాడు లో జరిగిన పారిశుధ్యం విషయంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే విషయంలో తయారు చేసిన బిల్లులు ఆ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కి గ్రామ కార్యదర్శి పంపారు. అయితే ఈ బిల్లులు పారిశుద్ధ్యయానికి, డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు లక్ష 75 వేల రూపాయలు ఎస్టిమేట్ వేశారు. ఆర్డబ్ల్యూఎస్ పెంటపాడు ఏఈ హేమంత్ ఆ బిల్లులకు రూ. లక్ష 35 వేల రూపాయలకు బిల్లు చేశారు. అయితే ఈ బిల్లు విషయంలో ఎన్నో అవతవకలు ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అసలు గ్రామంలో పారిశుధ్యం మెరుగుదలకు ఎటువంటి పనులు చేయలేదని డంపింగ్ యార్డ్ కు అంత ఖర్చు అవ్వలేదని గ్రామస్తులు చెబుతున్నారు. దీనిపై ఆర్డబ్ల్యూఎస్ పెంటపాడు ఏఈ హేమంత్ మీడియాతో మాట్లాడుతూ తాను సక్రమంగానే బిల్లులు చేశానని మార్కెట్ రేటు కంటే తక్కువకే బిల్లు చేశానని వివరణ ఇచ్చారు. దీనిపై గ్రామస్తులు కలెక్టర్కు గాని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా తాను సమాధానం చెబుతానని ఏఈ హేమంత్ అన్నారు.

## జె.కొత్తూరు దుర్గమ్మకి రూ.5.50 లక్షల విలువైన బంగారు ఆభరణం బహుకరణ

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 8 :** జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ కనక దుర్గ అమ్మవారికి శ్రావణ శుద్ధ వరలక్ష్మి వ్రతము సందర్భంగా శుక్రవారం సుమారు రూ.5.50 లక్షల విలువ గల బంగారు హారం బహూకరించారు. ఆలయ భక్తులు ఇచ్చినటువంటి బంగారు వస్తువులు అన్ని కలిపి బంగారు హారం తయారు చేయించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కోరిన కోరికలు సిద్ధించే అమ్మవారిగా ప్రసిద్ధి చెందిన జె.కొత్తూరు దుర్గమ్మ అమ్మవారిని నిత్యం వందలాది భక్తులు దర్శించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ఆలయ చైర్మన్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, గుడిపాట దారులు, గ్రామ పెద్దలు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానం

**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 08 :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆగస్టు 15న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తున్నారు. అందులో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం డిపో నుండి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూచే ప్రారంభించేందుకు గోకవరం ఆర్టీసీ డిపో మేనేజర్ సుచరిత మార్గరెట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే నెహ్రూ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం 'స్త్రీ శక్తి' పేరుతో ఈనెల 15వ తేదీ నుంచి అమల్లోకి వస్తోందని ఆ రోజు నుంచి మహిళలు ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రమంతా ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. 'మన రాష్ట్రానికి చెందిన మహిళలు, విద్యార్థినులు, ట్రాన్స్‌జెండర్లు ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డును చూపించి పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని ఎమ్మెల్యే అన్నారు. అయితే నాన్‌స్టాప్ అంతర్రాష్ట్ర సర్వీసులు, ఇతర కేటగిరీ బస్సులకు, కాంట్రాక్ట్ క్యారేజ్ సర్వీసులు, చార్టెడ్ సర్వీసులు, ప్యాకేజీ టూర్లకు



ఈ పథకం వర్తించదని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ. అప్పారావు, ఎస్ ఎమ్ రావు ఎడిసి, కార్మిక పరిషత్ యూనియన్ నాయకులు జంగేటి వీరభద్రరావు , పదిలం శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి, దొర తదితరులు పాల్గొన్నారు.

## మండల తెలుగు యువత ఉపాధ్యక్షునిగా ఏలేటి పండుబాబు



**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 08:**జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీల నియామకాలలో భాగంగా మండలంలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన పార్టీ యువ నాయకుడు ఏలేటి పండుబాబును గోకవరం మండల తెలుగు యువత ఉపాధ్యక్షునిగా శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నియమించారు. ఈ సందర్భంగా పండుబాబు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి, జిల్లా టిడిపి అధ్యక్షుడు నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ నాయకులుతో కలిసి టిడిపిని బలోపేతం చేసి మండల యువతను తెలుగుదేశం పార్టీ సైనికులుగా తీర్చిదిద్ది 2029 లో మరోసారి పార్టీ విజయదుందుభి మోగించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పండుబాబు తెలిపారు. పండుబాబు కు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు అభినందనలు తెలిపారు.

## ఈ నెల 10న ఎల్లవరంలో వైసీపీ నియోజవర్గం సమావేశం

- భారీగా తరలి రావాలని పిలుపు



**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 8:**ఈ నెల 10న ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటలకు ఎల్లవరంలో ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ (బాబు), రంపచోడవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ ,మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరుగు చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ, నియోజకవర్గ స్థాయి సమావేశానికి మండలం నుండి భారీగా కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యెజ్జు వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. మండలంలో గల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వెంకటేశ్వరరావు కోరారు.

## గోర్ బంజారా కన్నె పిల్లల కలల వేడుక - తీజ్





**టీ నర్సాపురం, పెన్ పవర్, ఆగస్టు 8 :**బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో గోర్ బంజారా జాతి పెళ్లికాని ఆడ బిడ్డలు తొమ్మిది రోజుల పాటు ఘనంగా చేసుకునే తీజ్ పండుగను నామవరం, కృష్ణాపురం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ మాట్లాడుతూ గ్రామాలు పాడి పంటలతో, సిరి సంపదలతో, సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ భక్తి శ్రద్దలతో మేరామా, తులజా, సీతలా, హింగ్లా మొదలగు ఏడుగురు భవానీలను పూజిస్తూ గోర్ బంజారా ఆడ బిడ్డలు చేసుకునే పండుగ తీజ్ అని అన్నారు. సంఘ అధ్యక్షులు మూడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఆడపిల్లలు ఒకవైపు పుట్టింటికి, మరోవైపు మెట్టినింటికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేలా వారిలో నైతిక, సామాజిక విలువలను నేర్పుటకూ, వారిలో మనోధైర్యంతో జీవించే లక్షణాలను పెంచుటకు తీజ్ వేడుకను గ్రామాల్లో చేస్తారని అన్నారు.సంఘ కోశాధికారి ధరావతు రవి నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారా ఆడబిడ్డలు కనే కలలను నెరవేర్చే, ఆశలను ఫలింపజేసే పండుగ తీజ్ అని, ప్రపంచవ్యాప్తంగా ఉండే గోర్ బంజారా ఆడబిడ్డలు ఈ వేడుక ను చేసుకుంటారని అన్నారు.

ఈ కార్యక్రమంలో దేశావత్ వెంకట్, భూక్యా సత్యం, భూక్యా ధనలక్ష్మి, జరభల కృష్ణ లీల, భూక్యా సునీల్, గుగులోతు బాబు, లావుడియా సంధ్య, జరభల పద్మ, భూక్యా భద్రమ్మ, భూక్యా వెంకమ్మ. భూక్యా నీరజ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరపాలి

**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 8 :**అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు గోండ్వానా దండకారణ పార్టీ రాష్ట్ర కార్యదర్శిమడకంవెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగామడకంవెంకటేశ్వరరావుమాట్లాడుతూఅంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకుని శనివారం పి అంకంపాలెం ఆయన పొలం వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివాసిదినోత్సవాన్నిప్రతిసంవత్సరంఆగస్టు9వతేదీనప్రపంచవ్యాప్తంగానిర్వహించబడుతుందని 1994లో ఐక్యరాజ్యసమితిఆమోదించనిరోజని,ఆదివాసీలహక్కులపరిరక్షణకోసంఈదినోత్సవంనిర్వహించబడుతుందని ఆయన అన్నారు. 1982 ఆగస్టు 9న జెనీవాలో అటవీ వనరుల హక్కుల సంబంధించి సమస్యలపై 26 మంది స్వతంత్రం మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూపులసమావేశంజరిగిందన్నారు. ఈ సమావేశంలో 140 దేశాలప్రతినిధులుపాల్గొన్నారు అని అన్నారు.,ఆదివాసీలకోసంకూడాఒకరోజుఉండాలనిఐక్యరాజ్యసమితిని కమిటీ కోరగా ఆదివాసీల సంరక్షణచట్టాలకుఐక్యరాజ్యసమితి ఆమోదం తెలిపిందని అన్నారు. ఈ కమిటీ 1992 నుండి పది సంవత్సరాలుపాటుప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆదివాసి సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషణ చేసి 1994 నుండి 2014 వరకు ఆ మధ్య కాలాన్ని ఆదివాసీల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఆదివాసి



దినోత్సవం సందర్భంగా గిరిజన నాయకులు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మహనీయుల చిత్రపటాలకు బిరసా ముండా, కొమరంభీమ్, రాంజీగొండ్,పూలమాలవేసినివాళులర్పించడంజరుగుతుందని ఆయన అన్నారు.

## వైద్య ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ





**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 08:**సీతానగరం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల చినకొండేపూడి. 2ఆయుష్ మాన్ ఆరోగ్య మందిర్ ఎన్ ఎమ్ లో నేషనల్ క్వాలిటీ అష్య రెన్స్ స్టాండర్డ్స్ టీం ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు,అవసరమైనపరికరాలు,వాటినిర్వహణ గురించివర్చువల్ గా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమ పర్యవేక్షణాధికారి డా.కె.నవీన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించే నిముత్తమై ప్రభుత్వం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను నిర్మించిందని 14 రకాల టెస్టు లు,105 రకాల మందులు ఇక్కడ ఉచితంగా అందుబాటులో ఉంచిందని వీటిని ప్రజలు పూర్తిగా వినియోగించు కోవాలని చెప్పారు. తూర్పు గోదావరి జిల్లా ఎన్ క్యూ ఏ ఎస్ కన్సల్టెంట్ డా.సుధ మాట్లాడుతూ వారం రోజుల లో చినకొండేపూడి.2 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రానికి నుండి ధృవీకరణ పత్రం వస్తుందని చెప్పారు . ఈ కార్యక్రమం లో సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. ఏ వి కె చైతన్య డా.శైలజా రాణి, ఎంపీహెచ్ఓ వై. ఎస్.రాయుడు , పిహెచ్ఎన్ కె.ఆదిలక్ష్మి,సూపర్ వైజర్లు సుధాకర్, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు,

## విద్యుత్ సమస్యల పై ఎమ్మెల్యే కి వినతి

**అల్లవరం, పెన్ పవర్,ఆగష్టు 08:**బోడసకుర్రు గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న ఎలక్ట్రికల్ సమస్యలపై అమలాపుర%శీ% శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు కి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు.గ్రామంలో కొన్ని చోట్ల ఎలక్ట్రికల్ పోల్స్,లో ఓల్టేజ్ సమస్యపై ఎమ్మెల్యే వివరించిన రొక్కల నాగేశ్వరరావు.



## రాజవరం,పేరవరం, గ్రామాలలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు

- రికార్డు లేని 20 వాహనాలు స్వాధీనం
- సారాతో మహిళ అరెస్టు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 8:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలోని రాజవరం, పేరవరం గ్రామాల్లో పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణారావు ఆదేశాలతో కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ పర్యవేక్షణలో, రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ 25 మంది పోలీసు సిబ్బందితో ఉదయం 5 గంటల నుండి ఈ తనిఖీలు చేపట్టారు.

తనిఖీల్లో రికార్డు లేని 20 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాహన యజమానులు సక్రమ రికార్డులు చూపితే వాటిని తిరిగి ఇస్తామని, లేదంటే బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగిస్తామని సిఐ విద్యాసాగర్ తెలిపారు. రాజవరం గ్రామంలో ఓ మహిళ 20 లీటర్ల సారా, 400 లీటర్ల బెల్లపూటతో పట్టుబడింది. ఆమె వద్ద నుంచి సారా డ్రమ్ములు, గ్యాస్ స్టౌవ్‌లను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు.

మారుమూల గ్రామాల్లో సారాయి, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా నిరోధించేందుకు ఇలాంటి ఆకస్మిక తనిఖీలు తరచూ కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ఈ చర్యల్లో ఆత్రేయపురం, కొత్తపేట, ఆలమూరు ఎస్సైలు రాము, సురేంద్ర, నరేష్‌తో పాటు ఎఎస్సైలు, హెచ్‌సిలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పడనున్న గుర్తేడు మండలం

**వై రామవరం, పెన్ పవర్, ఆగస్టు 8:** వై. రామవరం మండలాన్ని రెండు మండలాలుగా విభజిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నోటిఫికేషన్ జారీ చేశారు.

ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ విస్తీర్ణంలో పెద్ద మండలం గా వై. రామవరం ఉండేదని, ఎన్నికలు వచ్చాయి అంటే హెలికాప్టర్ మండలం గా ప్రసిద్ధి చెందిందని అన్నారు. ప్రస్తుతం ఈ మండలాన్ని గుర్తేడు,వై రామవరం మండలాలుగా విభజించడం శుభపరిణామం అని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వై. రామవరం మండలంలో 78 గ్రామాలు ఉండగా మండల కేంద్రంగా వై.రామవరం ఉండనుందని నోటిఫికేషన్లో తెలిపారు. గుర్తేడు మండలములో 59 గ్రామాలు ఉండగా గుర్తెడు మండల కేంద్రంగా ఉంటుందని అంటున్నారు. వీటిపై ఏ విధమైన అభ్యంతరములు, సూచనలు, సలహాలు ఉన్నా 30 రోజులలో తెలియజేయాలని నోటిఫికేషన్లో తెలియజేశారు. తెలుగు, ఇంగ్లీషులో ప్రకటన ఇవ్వాలని సూచించారు.30 రోజుల అనంతరం జిల్లా గెజిట్ లో ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

The Andhra Pradesh Districts (Formation) Act, 1974- Proposal for bifurcation of Y. Ramavaram Mandal, Alluri Sitharama Raju District, Rampachodavaram Revenue Division into two Mandals i.e.,Gurthedu Mandal and Y. Ramavaram Mandal- Preliminary Notification - Orders -Issued.

REVENUE (LANDS.IV) DEPARTMENT

G.O.Rt.No.863 Dated:07/08/2025

Letter NO.17373,Dt:23.07.2025 of District Collector, Alluri Sitharama Raju District received through the Chief Commissioner of Land Administration, & Spl.CS., A.P. Mangalagiri.

*****

ORDER:

Government have decided for bifurcation of Y.Ramavaram Mandal, Alluri Sitharama Raju District, Rampachodavaram Revenue Division, in the interest of better administration and development of the areas concerned for administrative convenience into two Mandals i.e., Gurthedu Mandal with headquarters at Gurthedu comprising of 59 Villages and Y. Ramavaram Mandal with headquarters at Y.Ramavaram comprising of 78 Villages.

2. The Commissioner of Printing, Stationery and Stores Purchase, Andhra Pradesh, Vijayawada is requested to Publish the appended notification in an Extra- Ordinary issue of Andhra Pradesh Gazette, dated:07.08.2025 and furnish 100 copies of the Gazette for the use of the Government.

3. The Collector, Alluri Sitharama Raju District is requested to publish the preliminary notification in English and Telugu in the District Gazette for information of the public and give vide publicity calling for suggestions and objections from the people affected by the said notification and furnish the same to Government along with the remarks through the Chief Commissioner of Land Administration & Spl.CS., A.P., Mangalagiri, after 30 days from the date of publication of the notification in the District gazette.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

G.JAYALAKSHMI
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT(FAC)

## రంపచోడవరం మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 10:** రామకృష్ణ మిషన్, గిరిజన సంచార వైద్యశాల ఆధ్వర్యంలో సిరిగిందలపాడు లో రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల ఆవరణలో ఈనెల 10న ఆదివారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడనున్నది. ఈ శిబిరాన్ని పరమహంస యోగానంద నేత్రాలయ, వేమగిరి వారు నిర్వహించనున్నారు.ఈ వైద్య శిబిరం శిబిరం గురించి రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానందజి మహారాజ్ వివరాలు తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు, అవసరమైన వారికి మందులు, కళ్లజోడులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాక, కాటరాక్ట్ (ముత్యపుట్టు) వంటి సమస్యలున్న వారికి అవసరమైతే వేమగిరిలోని పరమహంస యోగానంద నేత్రాలయకు ఆపరేషన్ నిమిత్తం తరలించి ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ కోసం వచ్చే రోగులు తప్పనిసరిగా ఆధార్ కార్డు మరియు తెల్ల రేషన్ కార్డు తీసుకుని రావలసి ఉంటుందని స్వామీజీ తెలిపారు. ఈ అవకాశాన్ని గిరిజన ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గుర్తేడు ను మండల కేంద్రంగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు

**వై రామవరం,పెన్ పవర్, ఆగస్టు 8 :** గుర్తేడు ను ప్రత్యేక మండలం గా ప్రకటిస్తూ, మండల కేంద్రంగా ఏర్పాటు చేయడంపై సర్పంచ్ గొర్ల దృశ్యంతుడు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

వై రామవరం మండలం అప్పర్ పార్ట్ లో ఉన్న గుర్తేడు, ధారగడ్డ, పాతకోట, బొడ్డగండి, కానివాడ పంచాయతీలను కలిపి గుర్తేడు మండలంగా ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యా వైద్యం రహదారులు, సర్టిఫికెట్లు, సంక్షేమ పథకాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గుర్తేడు ప్రత్యేక మండలం గా ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే శిరీష దేవి, సర్పంచులు, వివిధ పక్షాల రాజకీయ నాయకులకు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

# ఘనంగా అనిత కుమార్తె రేష్మతశ్రీ పుట్టినరోజు వేడుకలు.








- సామాజిక సేవ ద్వారా జన్మదిన వేడుకలు
- మంచి మనసు చాటిన హోంమంత్రి అనిత గారు
- కుమార్తె రేష్మితశ్రీ పుట్టిన రోజున విద్యార్థినుల ఇబ్బందులు తొలగించేందుకు నిర్ణయం
- రూ.5.20 లక్షలతో 4 బాలికా విద్యాలయాల్లో శానిటరీ న్యాప్కిన్ వెండింగ్ మిషన్లు ఏర్పాటు

హైదరాబాద్ పెన్ పవర్: :పాయకరావుపేట నియోజకవర్గ, కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో, హోంమినిస్టర్ అనిత కుమార్తె పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు వేడుకలకు సామాజిక సేవ జోడించి రాష్ట్ర హోంమంత్రి అనిత గారు ఎంతోమందికి మార్గదర్శకంగా నిలిచారు. కుమార్తె రేష్మిత శ్రీ పుట్టినరోజును ప్రజలకు ఉపయోగపడే విధంగా చేసి తన మంచి మనసు చాటుకున్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని బాలికల విద్యాలయాల్లో రూ.5.20 లక్షల వ్యయంతో అత్యాధునిక శానిటరీ న్యాప్కిన్ వెండింగ్ మిషన్లు ఏర్పాటు చేశారు. నక్కపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, నక్కపల్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, రాజుపేట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, పెదగుమ్మలూరు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఏర్పాటు చేసిన శానిటరీ న్యాప్కిన్ వెండింగ్ మిషన్ల ద్వారా విద్యార్థినుల కష్టాలు తీరనున్నాయి. %ూబతీవటవవ% సంస్థ రూపొందించిన ఈ శానిటరీ న్యాప్కిన్ వెండింగ్ మిషన్లు దేశంలోనే మొదటిసారిగా %×శీ (×త్‌వతీఅవ్ శీట ఎ్త్రఱఅస్త్రం%) మరియు %+ూవీ% ట్రాకింగ్ సాంకేతికతతో అందుబాటులోకి వచ్చినవిగా ప్రత్యేకత కలిగి ఉన్నాయి. ఈ సాంకేతికత ద్వారా పరికరాల వినియోగం, నిల్వ స్థితి,



నిర్వహణను రియల్ టైమ్‌లో పర్యవేక్షించవచ్చు. ఇది విద్యార్థులకు మరింత సమర్థవంతమైన ఆరోగ్య పరిరక్షణ సదుపాయాలు అందించడంలో దోహదపడుతుంది. తమ ఇబ్బందులు తెలుసుకొని వాటిని తీర్చడం కోసం శానిటరీ న్యాప్కిన్ వెండింగ్ మిషన్లు ఏర్పాటు చేసిన హోంమంత్రి అనిత గారికి విద్యార్థినులు కృతజ్ఞతలు తెలియజేశారు., 50 పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు పంచారు, ఈ కార్యక్రమంలో పాయకరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, నక్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గింజల లక్ష్మణరావు, నక్కపల్లి %జూఖఎం% చైర్మన కొప్పిశెట్టి బుజ్జి, వేంపాడు పిఎసిఎస్ చైర్మన్, వెలగా శ్రీనివాసరావు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు, మునిషా బేగం, నక్కపల్లి టిడిపి ప్రెసిడెంట్ అడ్డూరి లోవరాజు, మనబాలకొండ బాబు, మీసాల ఉమామహేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఖర్చెంత... బిల్లెంత..?

- ప్రత్తిపాడు పంచాయతీలో....

హైదరాబాద్ పెన్ పవర్: పెంటపాడు మండలం ప్రత్తిపాడు పంచాయతీలో జరిగే పనుల్లో అందుకే ఖర్చుల్లో ఆ మేరకు ప్రభుత్వం ఇచ్చే బిల్లులో అయోమయం నెలకొంది. గత ఐదు సంవత్సరాల పైబడి ఈ పంచాయతీకి పాలకవర్గం లేకపోవడంతో ఇక్కడ ఇన్చార్జిగా కార్యదర్శి పూర్తిస్థాయి బాధ్యతలతో విధులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఏ పని జరగాలన్నా ఏ పనులు చేయాలన్నా కార్యదర్శి అనుమతితో పనులు చేయాల్సి ఉంది. అంతేకాకుండా ఈ కార్యదర్శి అనుమతితో అభివృద్ధి పనులు చేయాలి ప్రజల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాల్సి ఉంది. దీంతో ఇక్కడ పని చేసే కార్యదర్శి ఏం చేస్తున్నారో గ్రామస్తులకు తెలియకుండా ఉంది. వారు చేసినది ఏంటో ఎవరికీ తెలియదు. అసలు కార్యదర్శి ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళతారో తెలియని పరిస్థితుల్లో ప్రత్తిపాడు పంచాయతీ ప్రజలు ఉన్నారు. పంచాయతీ కార్యదర్శుల సిబ్బంది కొరత కారణంగా ఒక కార్యదర్శికి రెండు మూడేసి గ్రామాలు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారు ఏ రోజు ఎక్కడ ఉంటారో తెలియకుండా ఉంది. గతంలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన వ్యక్తులు ప్రత్తిపాడులో రెగ్యులర్ కార్యదర్శిగా ఉంటే పడమర విప్పర్రుకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించేవారు. ఇది వైసీపీ ప్రభుత్వ హయాంలో కొనసాగేది. అయితే ఆ సమయంలో ప్రతిపాడు గ్రామంలో సానిటేషన్ గాని వివిధ అభివృద్ధి పనులు గాని చేసిన సందర్భాలు అంతంత మాత్రమే ఉన్నాయి. అప్పుడు వారు చేసినదే పని వారు పెట్టినదే బిల్లు వారు ప్రభుత్వ నుంచి విత్ డ్రా చేసినది సొమ్ములు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పంచాయతీకి ఆ పంచాయతీ కార్యదర్శులను నియమించింది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్యం మంచినీటి పారుదల తదితర సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. ఇందు నిమిత్తం ఖర్చు చేయడానికి ప్రతిపాదన లు తయారు చేసి, పని చేసిన అనంతరం బిల్లులు ఆయా శాఖలకు చెందిన ఉన్నతాధికారులకు ఈ కార్యదర్శులు పంపిస్తారు. వాటిని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు పరిశీలించి మార్కెట్ వ్యాల్యూ ప్రకారం బిల్లులకు సొమ్మును చెల్లిస్తారు. అయితే ప్రత్తిపాడు లో జరిగిన పారిశుద్ధ్యం విషయంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే విషయంలో తయారు చేసిన బిల్లులు ఆ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కి గ్రామ కార్యదర్శి పంపారు. అయితే ఈ బిల్లులు పారిశుధ్యయానికి, డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు లక్ష 75 వేల రూపాయలు ఎస్టిమేట్ వేశారు. ఆర్డబ్ల్యూఎస్ పెంటపాడు ఏఈ హేమంత్ ఆ బిల్లులకు రూ. లక్ష 35 వేల రూపాయలకు బిల్లు చేశారు. అయితే ఈ బిల్లు విషయంలో ఎన్నో అవతవకలు ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అసలు గ్రామంలో పారిశుధ్యం మెరుగుదలకు ఎటువంటి పనులు చేయలేదని డంపింగ్ యార్డ్ కు అంత ఖర్చు అవ్వలేదని గ్రామస్తులు చెబుతున్నారు. దీనిపై ఆర్డబ్ల్యూఎస్ పెంటపాడు ఏఈ హేమంత్ మీడియాతో మాట్లాడుతూ తాను సక్రమంగానే బిల్లులు చేశానని మార్కెట్ రేటు కంటే తక్కువకే బిల్లు చేశానని వివరణ ఇచ్చారు. దీనిపై గ్రామస్తులు కలెక్టర్కు గాని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా తాను సమాధానం చెబుతానని ఏఈ హేమంత్ అన్నారు.

# ఎమ్మెల్యే నెహ్రూ పుష్కర ఆయకట్టు రైతులను మోసం చేశారు



పాటంశెట్టి సూర్యచంద్ర



హైదరాబాద్ పెన్ పవర్: ఏరు దాటే దాకా ఓడ మల్లన్న.. ఏరు దాటాక బోడి మల్లన్న అన్న చందంగా జగ్గంపేట నియోజకవర్గంలో పుష్కర ఆయకట్టు రైతులను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మోసం చేశారని ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర ఆరోపించారు. శుక్రవారం తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ ను సూర్యచంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు పుష్కర ఆయకట్టు రైతులు అగమ్య గోచరంగా అయోమయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఓటేసి గెలిపించండి గెలిచిన వెంటనే పుష్కర తాళ్లూరు లిఫ్ట్, పైపులైను పూర్తిగా మార్చి సాగునీరు అందిస్తానని వాగ్దానాలు చేసి గద్దెనెక్కేక ఈ ఒక్క పంటకు విరామం ఇవ్వండి నిధులు తెస్తాను, పనులు చేయిస్తాను వచ్చే పంటకు పూర్తిస్థాయిలో నేను నీరిస్తానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నమ్మబలికారన్నారు. గత సంవత్సరంలో ఈ ఒక్క పంటకి ఆగండి వచ్చే పంటకు తప్పనిసరిగా నీరిస్తానన్న ఎమ్మెల్యే నెహ్రూ మాటలు నమ్మి గత నెల రోజుల నుండే పుష్కర ఆయకట్టుకి సంబంధించిన అన్ని గ్రామాలలో రైతులు పంటలకు పెట్టుబడి పెడుతున్నారన్నారు. వరి నాట్లు ముమ్మరంగా వేస్తున్నారని పుష్కర నీరు రాకపోవడం వల్ల వేసిన పంటలు, నారుమడులు ఎండిపోయి రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. సాగునీరు ఇవ్వలేనప్పుడు పంటకాలాని కంటే ముందుగానే బాధ్యత కలిగిన ఎమ్మెల్యేగా సంబంధిత అధికారులతో కలిసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించ వలసిన అవసరం ఉందన్నారు. అలా చేయకుండా ఇదిగో గ్రాంట్ తెస్తున్నాను, అదిగో గ్రాంట్ తెస్తున్నాను అని 14 నెలల నుండి కాలయాపన చేస్తూ రైతులను మోసం చేసి రైతన్నలను నట్టేట ముంచారని సూర్యచంద్ర ఆక్షేపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి కనీసం రెండు కోట్ల రూపాయలు నిధులు తెచ్చి పాడైన పైప్లైన్లు, మోటార్లు రిపేర్లు చేయించి ఈ సంవత్సరం పంట గట్టెక్కించాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. సాగునీరు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ రైతులకు నీరు ఇవ్వకుండా అన్యాయం చేస్తే రైతులు పక్షాన అండగా నిలబడి రైతులకు న్యాయం జరిగే విధంగా పోరాడుతామని సూర్యచంద్ర స్పష్టం చేశారు.

# శ్రావణ శోభ.ఆలయాల్లో సందడి.

# వైభవం గా వర లక్ష్మీ వ్రతం.

హైదరాబాద్ పెన్ పవర్: ఆలయాలు శ్రావణ శోభను సంతరించుకున్నాయి. శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందడి నెలకొంది.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దేవతామూర్తులకు పూజలు చేశారు. మండపేట కలువపువ్వు సెంటర్ లోని దేవి ఆలయం లో విశేష పూజలు నిర్వహించారు. ఏడిద రోడ్ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం లోసామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. గాంధీనగర్ రైతు బజార్ శ్రీ విజయలక్ష్మి ఆలయం, సత్య శ్రీ రోడ్ శ్రీ కనక దుర్గా దేవి ఆలయం, కొండపల్లి వారి వీధిలోని విజయ దుర్గమ్మ ఆలయం లో విశేష పూజలు నిర్వహించారు.మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజలు నిర్వహించారు. ఆడపడుచులు వైభవంగా వరలక్ష్మి వ్రతం ఆచరించారు. ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ కనిపించింది. పలు ఆలయాల్లో అమ్మవారిని కరెన్సీ నోట్లు, పువ్వులతో ప్రత్యేక అలంకరణ చేశారు. సామూహిక వ్రతాలు, కుంకుమ అర్చనలు చేశారు.

మండపేట కలువ పువ్వు సెంటర్ లో వున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. రథం సెంటర్ లో వున్న శ్రీ



జనార్ధన అగస్త్యేశ్వర స్వామి ఆలయం లో భక్తులు స్వామి వారికి పూజలు నిర్వహించారు.అక్కడ ఉన్న అమ్మ వారిని దర్శించుకున్నారు.

# కోనసీమ తిరుమల వాడపల్లి లో భక్తుల సందడి

- అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



హైదరాబాద్ పెన్ పవర్: :శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి క్షేత్రానికి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామి వారి దివ్య దర్శనం పొందారు. వసంత మండపంలో నిర్వహించిన నిత్యకళ్యాణం, అష్టోత్తర పూజల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న అనంతరం, ఆలయంలో నిర్మాణంలో ఉన్న నూతన అన్నదాన భవనానికి మండపేట మండలం వెలగతోడు గ్రామానికి చెందిన గొడవర్తి మంగ బేబీ, గొడవర్తి యస్వంత్ కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులు కలిసి రూ. 1,00,116 విరాళంగా సమర్పించారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందించగా, ఆలయ ఉప కమిషనర్ ఎన్ఎస్ చక్రధరరావు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి దంపతులను సత్కరించారు. భక్తుల సేవా భావం ఆలయ అభివృద్ధికి తోడ్పడుతోందని అధికారులు తెలిపారు.

# అన్నదాత సుఖీభవ రైతు ఖాతాల్లో 3.1 కోట్లు జమ

- వ్యవసాయ అధికారి వై శోభ



హైదరాబాద్ పెన్ పవర్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలానికి సంబంధించి అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రభుత్వం రైతు ఖాతాల్లో 3.11 కోట్లు జమ చేసిందని, 56 వేల 636 రైతుల లబ్ధి పొందారని వ్యవసాయ అధికారి వై శోభ అన్నారు. 2000 రూపాయలు చొప్పున కోటి 13 లక్షలు పీఎం కిసాన్ కింద జమ అయినట్లు తెలిపారు. కొందరికి ఆధార్ లింకేజీ తమ భూములకి కానందున జమ కాలేదని, త్వరలోనే రెవెన్యూ అధికారులు అప్డేట్ చేసి మిగిలిన వారికి జమ అయ్యేటట్లు కృషి చేస్తున్నారని అన్నారు. పీఎం కిసాన్ పథకం కింద 2019 ఫిబ్రవరి ముందు రిజిస్ట్రేషన్ అయిన వారు అర్హులని, కుటుంబంలో ఒకరికి మాత్రమే అర్హతగా భావిస్తారని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద పది సెంట్లు లోపు భూమి కలిగిన వారు, పదివేల రూపాయల పింఛన్ దాటినవారు, ఐదు ఎకరాలు దాటిన రైతులు, అనర్హులు గా భావిస్తారని తెలిపారు. ఆధార్ భూమికి లింకేజీ అవ్వాలని జిఎస్డబ్ల్యు సర్వే కింద గ్రామ వార్డు సచివాలయంలో ఫిర్యాదు చేయాలని అన్నారు. భూమిని బహుమతిగా పొందడం అనువంశికం విధానం వారసత్వం కలిగిన వారు అర్హులని తెలియజేశారు. మండలంలో 18 రైతు సేవ కేంద్రాలు ఉన్నాయని, రైతులు వారికి ఏమైనా సందేహాలు సమస్యలు ఉంటే రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.

# మతం మార్పిడిలను అరికట్టడం

- మహిళా కార్యకర్త బొర్రా కామేశ్వరి





హైదరాబాద్ పెన్ పవర్: మండలంలోని వి.ఆర్.పురం దుర్గమ్మ గుడి వద్ద శుక్రవారం అమ్మభవాణి ఆద్వర్యంలో గొమ్ముగూడెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు సత్యవేణి దంపతులు మతం మారిన ఒక హిందువు కుటుంబంను విశ్వ హిందూ పరిషత్ మహిళా కార్యకర్త బొర్రా కామేశ్వరి తిరిగి వారు నమ్ముకున్న స్వధర్మము నకు తీసుకొని రావడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ మహిళా కార్యకర్త బొర్రా కామేశ్వరి మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ప్రధాన ఉద్దేశం మతం మార్పిడిలను అరికట్టడం మతం మారిన హిందువులను తిరిగి స్వధర్మం లోకి తీసుకు రావడం తమ లక్ష్యం అంటూ ఆశాబావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ హిందువు దేవుళ్లను పూజించుతూ హిందువు సంప్రదాయాలను కాపాడ వలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పైన ఉందని,అన్నారు.ఈ కార్యక్ర మంలో గొమ్ముగూడెం దంపతులు అమ్మభవాణి హిందువు లు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతకు బెదిరింపు.. వైసీపీ కీలక నేతలకు పోలీసుల నోటీసు



**హైదరాబాద్ పెన్ పవర్:** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక హైటెన్షన్ గా మారుతోంది. ఈ ఎన్నికలో గెలుపు అధికార, విపక్షానికి అత్యంత కీలకంగా మారింది. ముఖ్యంగా మాజీ సీఎం జగన్మోహనరెడ్డి సొంత నియోజకవర్గం, సొంత మండలం కావడంతో జడ్పీటీసీ స్థానాన్ని నిలబెట్టుకోవడం ఆ పార్టీ నేతలకు ప్రాణ సంకటంగా మారింది. ఈ నేపథ్యంలో రెండు పార్టీలు సర్వశక్తులను ఉపయోగిస్తున్నాయి. దాడులు, దౌర్జన్యాలతో పులివెందులలో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయాందోళన నెలకొంది. ఇక కొద్దిరోజుల క్రితం వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథ్ రెడ్డిని బెదిరించారనే ఆరోపణలతో ఇద్దరు వైసీపీ కీలక నేతలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. రెండు రోజుల్లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో ఉద్రిక్తతలు క్రమంగా పెరుగుతున్నాయి. టీడీపీ నాయకుడు విశ్వనాథరెడ్డిని ఫోన్ లో బెదిరించారనే ఆరోపణలతో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కరరెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు శివశంకర్ రెడ్డికి పోలీసులు 41ఏ నోటీసులు జారీ చేశారు. ఈ ఇద్దరు మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రస్తుతం బెయిలుపై హైదరాబాద్ లో ఉన్నారు. కోర్టు షరతులతో కూడిన బెయిలు ఇవ్వడం వల్ల వారిద్దరూ హైదరాబాద్ దాటి రావడం లేదు. ఈ పరిస్థితుల్లో పులివెందుల స్థానాన్ని నిలబెట్టుకునేందుకు అక్కడి నుంచే బెదిరింపులకు దిగుతున్నారని టీడీపీ ఆరోపిస్తోంది.

కొద్దిరోజుల క్రితం వైసీపీ నుంచి టీడీపీలో చేరారు విశ్వనాథరెడ్డి. అప్పటి నుంచి భాస్కరరెడ్డి, శివశంకర్ రెడ్డి, ఎంపీ అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి, తుమ్మలపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నేత గంగాధరరెడ్డి ఫోన్ లో బెదిరిస్తున్నారని విశ్వనాథరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఫోన్ కాల్ డేటాను ఆధారంగా సమర్పించారు. దీంతో పులివెందుల పోలీసులు హైదరాబాద్ వెళ్లి భాస్కరరెడ్డి, శివశంకర్ రెడ్డికి నోటీసులు అందజేశారు. రెండు, మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

# కొత్త ఐటీ పన్ను బిల్లుపై కేంద్రం ఎందుకు వెనక్కి తగ్గింది?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆరు దశాబ్దాల పాత ఆదాయపు పన్ను చట్టం 1961కి బదులుగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025ని తాజాగా వెనక్కి తీసుకుంది. ఈ నిర్ణయం పార్లమెంట్‌లో అధికారికంగా ప్రకటించారు. అయితే ఈ బిల్లును మరింత మెరుగ్గా, అప్‌డేట్ చేసి ఆగస్టు 11న మళ్ళీ లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

**బిల్లు వెనక్కి తీసుకోవడానికి ప్రధాన కారణం ఏమిటి?**

ఈ ఏడాది ఫిబ్రవరి 13న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఈ కొత్త బిల్లుపై విపక్షాలు పలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. దీంతో ప్రభుత్వం ఈ బిల్లును అధ్యయనం చేసి, అవసరమైన మార్పులు సూచించేందుకు ఒక సెలెక్ట్ కమిటీకి పంపింది. ఈ కమిటీ జులై 21న తన నివేదికను సమర్పించింది. ఆ నివేదికలో 285 ప్రతిపాదనలు, దాదాపు 4500 పేజీల సమాచారం ఉన్నాయి. ఈ భారీ నివేదిక ఆధారంగా పాత బిల్లును ఉపసంహరించుకుని, సెలెక్ట్ కమిటీ సూచనలన్నింటినీ కలుపుకుని అప్‌డేటెడ్ వెర్షన్‌ను సిద్ధం చేయడమే సరైన నిర్ణయమని కేంద్రం భావించింది.

**సెలెక్ట్ కమిటీ ముఖ్య సిఫార్సులు ఏమిటి?**

సెలెక్ట్ కమిటీ చేసిన కొన్ని కీలక సిఫార్సులు ఇవి.. ఇంటి అద్దెలపై పన్ను చెల్లించే వారికి కొన్ని మినహాయింపులు ఇవ్వాలని సూచించింది. ప్రస్తుతం సొంత ఇంటికి మాత్రమే వర్తించే గృహ రుణ వడ్డీపై పన్ను మినహాయింపును, అద్దెకు




ఇచ్చే ఇళ్లకూ వర్తించేలా చేయాలని సిఫార్సు చేసింది. రీఫండ్ ప్రక్రియ వేగవంతం చేయాలని.. %ఃణూ (ఃణూ), ఃజూ (ఃజూ%) రీఫండ్ ప్రక్రియను వేగవంతం చేసి పన్ను చెల్లింపుదారులకు మరింత సులభతరం చేయాలని సూచించింది.

**కొత్త బిల్లులో ఏముండబోతోంది?**

ఆగస్టు 11న ప్రవేశపెట్టబోయే కొత్త బిల్లు పాత బిల్లులోని ప్రధాన లక్షణాలను కొనసాగిస్తుంది. అయితే, ఇందులో సెలెక్ట్ కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు అన్నీ పొందుపరుస్తారు. ఈ బిల్లు పన్ను చెల్లింపుదారులకు మరింత స్పష్టత, సౌలభ్యం కల్పించేలా ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ కొత్త చట్టం సాంకేతికతను ఉపయోగించుకుని, పన్నుల విధానాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుస్తుందని ఆశిస్తున్నారు.

**పాత చట్టం ఎందుకు సంక్లిష్టంగా మారింది?**

1961లో రూపొందించిన పాత చట్టానికి గత ఆరు దశాబ్దాల్లో దాదాపు 66 బడ్జెట్‌లలో అనేక సవరణలు జరిగాయి. దీనివల్ల చట్టం చాలా విస్తృతంగా, సంక్లిష్టంగా మారింది. ఇది పన్ను చెల్లింపుదారులకు మరింత భారంగా మారింది. ఈ సమస్యను పరిష్కరించడానికే కేంద్రం ఒక కొత్త, సరళమైన చట్టాన్ని తీసుకురావాలని సంకల్పించింది. ఈ కొత్త చట్టంలో పాత చట్టంలోని 819 సెక్షన్లకు బదులుగా కేవలం 536 సెక్షన్లు మాత్రమే ఉంటాయి.

పాత చట్టానికి బదులుగా కొత్త, సరళమైన చట్టాన్ని తీసుకురావాలన్న కేంద్రం నిర్ణయం స్వాగతించదగినది. ఇది పన్నుల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుంది. ఆగస్టు 11న రాబోయే కొత్త బిల్లు ఎలాంటి మార్పులతో ఉంటుందో, అది ప్రజలకు ఎంతవరకు ప్రయోజనకరంగా ఉంటుందో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అనుచరుడి హత్య కేసు : చెన్నై జైలు నుంచి జనసేన మాజీ నేత విడుదల



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన మాజీ ఇన్ చార్జి కోట వినుతకు బెయిలు మంజూరైంది. వ్యక్తిగత సహాయకుడు శ్రీనివాసులు హత్య కేసులో వినుత ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. గత నెలలో వినుతను చెన్నై పోలీసులు అరెస్టు చేయగా, రెండు రోజుల క్రితం ఆమెకు షరతులతో కూడిన బెయిలు మంజూరైనట్లు ఆలస్యంగా వెలుగు చూసింది. గత నెల 7న వినుత అరెస్టు అయ్యారు. రెండు రోజుల క్రితం వరకు చెన్నై జైలులో రిమాండు ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో వినుత భర్త చంద్రబాబుతోపాటు మొత్తం 5 గురిని చెన్నై పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం వినుత ఒక్కరికే బెయిలు మంజూరైనట్లు తెలుస్తోంది. హత్యోదంతం వెలుగు చూసిన వెంటనే వినుతను జనసేన పార్టీ బహిష్కరించింది. వినుత వద్ద వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు గత నెల 7న హత్యకు గురయ్యారు. అతడిని రేణిగుంటలో హతమార్చి, శవాన్ని చెన్నై తీసుకువెళ్లి ఓ కాలువలో పడేసినట్లు పోలీసులు గుర్తించారు. చెన్నైలో రాయుడు శవం బయట పడిన తర్వాత సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా అక్కడి పోలీసులు తీగలాగారు. దీంతో రాయుడు హత్య వెలుగుచూసింది.

ఈ కేసులో వినుత భర్త చంద్రబాబు ఏ1 కాగా, హత్యకు సహకరించిన షేక్ తాసర్ ఏ2గా పోలీసులు గుర్తించారు. ఇక వినుతను ఈ కేసులో ఏ3గా పేర్కొన్నారు. ఏ4గా శివకుమార్, ఏ5గా గోపిని నిర్ధారించారు. ప్రస్తుతం ఈ కేసులో వినుతకు మాత్రమే బెయిలు మంజూరైనట్లు చెబుతున్నారు. షరతులతో కూడిన బెయిలు కావడంతో నిందితురాలు వినుత ప్రతిరోజూ ఉదయం 10 గంటలకు సీ3 సెవెన్ వెల్స్ పోలీసుస్టేషనులో సంతకాలు చేస్తున్నారు.

# ట్రంప్ టారిఫ్ షాక్: భారత్ దిగుమతులు నిలిపిన అమెజాన్, వాల్‌మార్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50 శాతం సుంకాలు ప్రస్తుతం భారత ఉత్పత్తులపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. అమెరికాలో వ్యాపార వర్గాలు, రిటైల్ దిగ్గజాలు ఈ పరిణామాలతో అప్రమత్తమవుతూ భారత్ నుంచి దిగుమతులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా టెక్స్‌టైల్, దుస్తులు, ఫ్యాషన్ ఉత్పత్తులపై భారీగా ప్రభావం పడనుంది.

**గందరగోళంలో ఎగుమతిదార్లు, దిగుమతి సంస్థలు**

సుంకాల భారాన్ని ఎవరు భరించాలి అనే ప్రశ్నతో ఎగుమతిదార్లు, దిగుమతి సంస్థలు అయోమయ పరిస్థితిలో ఉన్నాయి. కొనుగోలుదారులు అధిక ధరలను భరించేందుకు సిద్ధంగా లేకపోవడంతో అమెరికా రిటైల్ సంస్థలు వాల్‌మార్ట్, అమెజాన్, గ్యాప్, టార్గెట్ భారత టోకు వ్యాపారులకు మెయిల్స్ పంపి స్టాక్ పంపిణీని తాత్కాలికంగా నిలిపివేయాలని సూచిస్తున్నాయి.

**ధరలు 35% వరకు పెరిగే అవకాశం**

ట్రంప్ విధించిన తాజా టారిఫ్‌లతో అమెరికాలో భారత ఉత్పత్తుల ధరలు సగటున 30 నుంచి 35 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రభావంతో కొనుగోళ్లు తగ్గి, భారత టెక్స్‌టైల్ ఎగుమతులు 40–50 శాతం మేర తగ్గే ప్రమాదం ఉందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీని వల్ల దాదాపు 4–5 బిలియన్ డాలర్ల మేర నష్టం వాటిల్లే అవకాశముంది.

**అమెరికాపై ఆధారపడిన ఎగుమతిదారుల ఆందోళన**

వెల్‌స్పన్ లివింగ్, గోకల్దాస్ ఎక్స్‌పోర్ట్స్, ఇండోకౌంట్, ట్రైడెంట్ వంటి ప్రముఖ సంస్థలు తమ ఉత్పత్తుల్లో 40–70 శాతం




వరకు అమెరికాకే ఎగుమతులు చేస్తుంటాయి. ఇప్పుడు ఆ దేశం నుంచి ఆర్డర్లు తగ్గిపోతాయని వీరి ఆందోళన పెరిగిపోతోంది. గత ఆర్థిక సంవత్సరం (2024–25)లో భారత టెక్స్‌టైల్ రంగం నుంచి 36.61 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరగగా వాటిలో 28 శాతం అమెరికాకే చేరిన సంగతి గమనార్హం.

**ప్రత్యామ్నాయాల వైపు అమెరికా సంస్థలు?**

బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలపై ఇప్పటికే 20 శాతం మాత్రమే టారిఫ్‌లు ఉన్న నేపథ్యంలో, అమెరికా సంస్థలు భారత స్థానం లో బదులు ఇతర దేశాల వైపు మొగ్గు చూపే అవకాశముంది. ఇది భారత టెక్స్‌టైల్ రంగానికి దీర్ఘకాలికంగా ప్రమాదం కలిగించే అంశంగా పరిశీలిస్తున్నారు.

**రష్యా చమురు కారణంగా తలెత్తిన వివాదం**

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ప్రతీకార చర్యగా ట్రంప్ ఈ సుంకాలను విధించారు. ఇప్పటికే అమల్లో ఉన్న 25 శాతం టారిఫ్‌లను మరోసారి పెంచి 50 శాతానికి తీసుకెళ్లారు. ఈ నెల 27నుంచి కొత్త టారిఫ్‌లు అమలులోకి రానున్నాయి. ఈ ప్రభావం భారత టెక్స్‌టైల్‌తో పాటు, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే కనిపించనుంది.

అమెరికా ట్రంప్ సుంకాల నిర్ణయం భారత టెక్స్‌టైల్ పరిశ్రమను గట్టి దెబ్బతీసేలా మారుతోంది. ఇది కేవలం తాత్కాలికమేనా? లేక దీర్ఘకాలిక ప్రభావం ఉండబోతోందా? అనేది పరిశ్రమ వర్గాల ముందున్న ప్రధాన ప్రశ్నగా మారింది. ఇటువంటి పరిణామాల మధ్య, భారత్ తన ఎగుమతుల సామర్థ్యం విస్తరించేందుకు కొత్త మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అమెరికాతో వివాదం.. చమురుకోసమేనా? ఇంకేదైనా ఉందా?



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా.. నిన్న మొన్నటి వరకు మిత్ర దేశం. అయితే.. చపల చిత్తానికి బట్టలు తొడిగితే.. ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ ఈ ప్రపంచానికి దర్శనమిస్తారు. ఆయన ఎప్పుడు ఎలా మారతారో చెప్పడం కష్టం. నిన్నటి వరకు మోడీని, భారత్‌ను తెగపొడిగిన ఆయన.. ఇప్పుడు ఆకస్మికంగా యూటర్న్ తీసుకుని.. టారిఫ్‌ల యుద్ధం చేస్తున్నారు. దీనికి పైకి జరుగుతున్న ప్రచారం... రష్యా నుంచి చమురు గొనుగోళ్లు, అదేవిధంగా న్యూక్లియర్ రియాక్టర్ ఇంధనాన్ని కొనుగోలు చేస్తుండడమే కారణమని అంటున్నారు.

అయితే.. ఈ రెండే కారణమా? ఇంకేమీ లేదా? అంటే.. ప్రధాని మోడీ చెబుతున్నట్టు పాలు కూడా ఉన్నాయి. నిజమే. అమెరికా నుంచి పాలు కొనుగోలు చేయాలన్నది కూడా.. ట్రంప్ ఉద్దేశం. అర్జెంటుగా రష్యాతో చమురు దిగుమతుల ఒప్పందం రద్దు చేసుకుని, లేదా దిగుమతులు సగానికి సగం తగ్గించుకుని.. తమ నుంచి కొనుగోలు చేయాలన్నది ట్రంప్ చెబుతున్నమాట. ఇదేసమయంలో తాము వ్యతిరేకించే బ్రెజిల్ నుంచి కూడా పాలు కొనుగోలు ఆపేయాలన్నది కూడా ట్రంప్ నిర్దేశించిన జాబితాలో కీలకాంశం.వాస్తవానికి భారత్ పాల ఉత్పత్తిలో ముందుంది. అయితే.. బ్రెజిల్ నుంచి కూడా మనం పాలు కొనుగోలు చేస్తున్నమాట వాస్తవం. మనం ఇతర దక్షిణాఫ్రికా దేశాలకు పాలను ఎగుమతి చేస్తూ.. బ్రెజిల్ నుంచి పాలు దిగుమతి చేసుకుంటున్నారు. అయితే.. బ్రెజిల్ పాలు కాదు.. అమెరికా పాలు కొనుగోలు చేయాలన్న ది ట్రంప్ చెబుతున్న మరో మాట. కానీ.. ఈ విషయంలో భారత్ ససేమిరా అంటోంది. దీనికి ప్రధాన కారణం.. అవి %–%రెడ్ మిల్క్%–%. ఔను.. అమెరికా ఉత్పత్తి ఏసే పాలపై %–%రెడ్%–% మార్కు ఉంటుంది. దీనికి కారణం.. అక్కడి పశువులకు చికెన్, బీఫ్ సహా.. ఇతర జంతు కళేబరాలను అధిక దాణాగా వినియో గిస్తారు. దీంతో అమెరికా పాలను మాంసాహారంగానే అక్కడి ప్రభుత్వం పేర్కొంటుంది. కానీ, భారత్‌లో మాత్రం పాలు వెజిటేరియన్. పైగా పవిత్ర వస్తువు. పూజలకు, అభిషేకాలకు కూడా పాలను వినియోగి స్తాం. ఈ విషయానే చెబుతూ.. ఇటీవల ప్రధానిమోడీ.. మన సంప్రదాయాలను. సంస్కృతిని విడనాడేది లేదన్నారు. సో... అమెరికా పెట్టిన కండిషన్లలో కేవలం చమురు, న్యూక్లియర్ రియాక్టర్ల ఇంధనం మాత్రమే కాదు.. పాలు కూడా ఉండడం గమనార్హం.

# రష్యా స్ట్రాటజిక్ ఆఫర్.. భారత్ కోసం ఆయిల్ భారీ డిస్కౌంట్.. ట్రంప్ కు షాక్



**హైదరాబాద్ పెన్ పవర్:** వాషింగ్టన్–మాస్కో రాజకీయాల మధ్య భారత్ మరోసారి లాభదాయక స్థానాన్ని దక్కించుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై అదనపు సుంకాలు విధించిన నేపథ్యంలో రష్యా భారత్‌కు భారీ డిస్కౌంట్‌తో చమురు ఇవ్వడానికి సిద్ధమైంది. ఈ తాజా పరిణామం ట్రంప్‌కు మరో పరోక్ష షాక్‌గా భావిస్తున్నారు. చమురు మార్కెట్‌లో కీలకంగా మారిన ఉరల్స్ గ్రేడ్ క్రూడ్ ధర, డేటెడ్ బ్రెంట్ చమురుతో పోలిస్తే ప్రస్తుతానికి బ్యారెల్‌కు సుమారుగా ఐదు డాలర్లు తక్కువగా ఉంది. ఇది ఇటీవలే రెండువారాల క్రితం వరకూ సమానంగా ఉన్నదని డేటా ఇంటెలిజెన్స్ సంస్థ కేపీఎల్ఈఆర్ లిమిటెడ్ పేర్కొంది.

**భవిష్యత్తులో చమురు ధరలు మరింతగా పడిపోవచ్చని అంచనా**

కేపీఎల్ఈఆర్ అంచనా ప్రకారం.. వచ్చే కొన్ని నెలల్లో ఉరల్స్ చమురు ధరలు మరింతగా పడిపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆగస్టు నుంచి అక్టోబర్ మధ్య రష్యా చమురు శుద్ధి ప్లాంట్లలో నిర్వహణ పనులు జరుగుతాయి. ఈ నేపథ్యంలో రష్యా భారీగా చమురు నిల్వలను తక్కువ ధరలకు దిగుమతి చేసే అవకాశం ఉందని అర్థమవుతోంది.

**ప్రభుత్వ సంస్థల జాగ్రత్త చర్యలు కీలకం**

భారత్‌లో ప్రస్తుతం రష్యా చమురు మార్కెట్ వాటా 37 శాతంగా ఉంది. అయితే ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తాజాగా రష్యా నుంచి కొనుగోళ్లను తగ్గించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. ప్రభుత్వ సంస్థలు పూర్తిగా వెనక్కి తగ్గితే, రష్యా మార్కెట్ వాటాలో భారీ తగ్గుదలే సంభవించనుంది. ప్రైవేట్ రంగ కంపెనీలు మాత్రం కొనుగోళ్లు కొనసాగిస్తున్నాయి.

**రాజకీయంగా స్ట్రాటజిక్ మూవ్‌గా రష్యా ఆఫర్**

ట్రంప్ భారతదేశంపై అదనపు టారిఫ్‌లు విధించడాన్ని విమర్శిస్తూ, రష్యా ఎంచుకున్న ఈ డిస్కౌంట్ వ్యూహం గ్లోబల్ ఎనర్జీ పాలిటిక్స్‌లో కీలక మలుపుగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. భారతదేశం ఇప్పటికే రష్యా నుంచి చౌకగా చమురు దిగుమతులు చేసుకుంటూ అంతర్జాతీయ మార్కెట్‌పై తన ప్రభావాన్ని పెంచుకుంటోంది. ఈ క్రమంలో రష్యా–భారత్ మధ్య చమురు సంబంధాలు మరింత బలపడతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరొకవైపు అమెరికా తన ద్వంద్వ విధానాలను కొనసాగిస్తే, భారత్ మరింతగా రష్యా వైపు తలూపే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

మొత్తం మీద అమెరికా ఒత్తిడులు పెంచుతున్న తరుణంలో రష్యా ఇచ్చిన చమురు ఆఫర్ భారత్‌కు ఆర్థికంగా లాభదాయకమే కాక, జియోపాలిటికల్ పరంగా మద్దతుగా మారుతోంది.

## శత్రువుకు శత్రువు మిత్రుడు.. భారత్ కు చైనా తోడు

**హైదరాబాద్ పెన్ పవర్:** వెన్నెల్లో కత్తి కాస్తే, వెలుగును చూసే ప్రపంచం సైతం దిగ్భ్రాంతి చెందుతుంది. అంతర్జాతీయ వాణిజ్య పరంగా ఇదే స్థితి ఏర్పడుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన పాలనలో మరింత కఠినంగా, నియంత్రణ కింద ప్రపంచాన్ని నడిపించాలన్న ధోరణితో వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా భారత్‌పై 50 శాతం సుంకం విధించడం భారత్‌తో పాటు ఇతర దేశాలకూ ఆందోళన కలిగించింది. అయితే ఈ తరుణంలో చైనా అనూహ్యంగా భారత్‌కు మద్దతు ప్రకటించడం అంతర్జాతీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

**ట్రంప్‌కు చైనా ఘాటు గుణపాఠం**

భారత్‌పై విధించిన అధిక సుంకాలపై చైనా తన అసహనాన్ని వ్యక్తం చేసింది. ఢిల్లీలోని చైనా రాయబారి జు ఫీహాంగ్ దీనిపై తీవ్రంగా స్పందించారు. ఆయన ట్రంప్‌పై సూటిగా విరుచుకుపడి, ఆయనను 'బెదిరింపులకు పాల్పడే దొంగ'గా అభివర్ణించారు. "ఒక దొంగకు ఒక అంగుళం ఇవ్వాలంటే, అతడు మైలు దూరం వెళ్తాడు" అనే చైనా నానుడిని ఉటంకిస్తూ ట్రంప్ తీరును విమర్శించారు. చైనా రాయబారి ట్వీట్‌లో పేర్కొంటూ "ఇతర దేశాలను అణచివేయడానికి సుంకాలను ఆయుధంగా మార్చడం ఐక్యరాజ్యసమితి చార్టర్ ఉల్లంఘన. ఇది ప్రపంచ వాణిజ్య సంస్థ (%ఔొ%) ప్రమాణాలను బలహీనపరుస్తుంది. ప్రజాస్వామ్య, అంతర్జాతీయ స్థిరతకు ఇది ముప్పుగా మారుతుంది." అని స్పష్టంగా అన్నారు.

**భారత్‌పై ట్రంప్ లక్ష్యం ఎందుకు?**

అమెరికా, భారత్ మధ్య గత కొన్ని సంవత్సరాలుగా వ్యాపార ఒప్పందాలపై చర్చలు కొనసాగుతున్నాయి. భారతదేశం కూడా అమెరికాతో వ్యాపార సంబంధాలను బలోపేతం చేయాలన్న ఆశతో, అమెరికా బృందంతో ఐదు రౌండ్ల చర్చలు జరిపింది. కానీ రష్యా నుండి చమురు కొనుగోళు చేసిన భారత్‌ను శిక్షించే ఉద్దేశ్యంతో ట్రంప్ ప్రభుత్వం 50 శాతం సుంకాలు విధించింది.

ట్రంప్ తీరును గమనిస్తే, ఆయన నిర్ణయాలు మైత్రీపూర్వక దృక్పథం కన్నా, ఒత్తిడికి దారితీసేలా ఉన్నాయని స్పష్టమవుతుంది. వాస్తవానికి, భారత్‌తో వ్యాపార ఒప్పందంపై మొదటగా సంతకం చేయాలని అమెరికా ఆశించినప్పటికీ, దాని ప్రగతి స్తంభించడంతో ట్రంప్ దీన్ని రాజకీయ ఆయుధంగా మార్చినట్టుగా కనిపిస్తోంది.

## ఆర్థిక అవగాహన పెంచేందుకు "సమీక్ష" సిరీస్.. పిరమిల్ ఫైనాన్స్ కొత్త ప్రయోగం..!




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ రుణ సంస్థల్లో ఒకటి పిరమిల్ ఫైనాన్స్. కంపెనీ మొత్తం వ్యాపారంలో తెలంగాణ వాటా దాదాపు 10 శాతం వరకు ఉంది. తెలంగాణలో మొత్తం రుణాల విలువ రూ.5వేల 200 కోట్ల వరకు వ్యాపారం చేస్తున్నట్లు వెల్లడించింది. కంపెనీ ప్రధానంగా కస్టమర్ల వ్యాపారాన్ని అర్థం చేసుకోవటం వారి కుటుంబ ఆదాయాన్ని కూడా పరిగణలోకి తీసుకుని రుణాల మంజూరుకు ముందుకెళుతుందని.. కేవలం సిబిల్ స్కోర్ మాత్రమే ప్రామాణికంగా తీసుకోబోమని వెల్లడించింది. బేసిక్ గా హోమ్ లోన్స్, ప్రాపర్టీపై లోన్స్, బిజినెస్ లోన్స్, అన్ సెక్యూర్డ్ బిజినెస్ లోన్స్ అందిస్తూ కస్టమర్లకు తమ ఆశయాలను నెరవేర్చుకోవటంలో సహాయం చేస్తున్నట్లు కంపెనీ చెప్పింది. సాధారణంగా రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షల మధ్య రుణాలు పొందుతున్న కస్టమర్లు తమకు ఎక్కువగా ఉన్నట్లు కంపెనీ వెల్లడించింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వ్యాపారం పెరుగుతున్నందున రానున్న కాలంలో రిటైల్ బ్రాంచ్ ల సంఖ్యను మరింతగా విస్తరించే ప్రణాళికలో ఉన్నామని.. అలాగే కస్టమర్లకు రుణం ఇచ్చే విషయంలో ఏఐ టూల్స్ కూడా వాడుతున్నట్లు వెల్లడించారు పిరమిల్ ఫైనాన్స్ ప్రతినిధులు. ఈ క్రమంలో కస్టమర్ల అవసరాలను అర్థం చేసుకునేందుకు వారి వ్యాపారం, ఆదాయం, ఖర్చులను అంచనా వేసేందుకు రుణం కోసం సంప్రదించినప్పుడు వారి వ్యాపార స్థలానికి వెళ్లి వివరాలు కనుక్కుని, కొంత సమయం వారికి కేటాయిస్తామని అదే తమ బిజినెస్ మోడల్ సక్సెస్ అని కంపెనీ చెబుతోంది. అందుకే నిరర్థక రుణాల సంఖ్య మొత్తం లోన్ పోర్ట్ ఫోలియోలో1 శాతం కంటే తక్కువగా ఉన్నట్లు వెల్లడించారు. తాజాగా కంపెనీ నిజ జీవితంలో ఒక వ్యక్తి ఆర్థిక సవాళ్లను ఎదుర్కొని ఎలా ముందుకు సాగి తన జీవిత లక్ష్యాలను చేరుకోవటానికి సంబంధించి 'సమీక్ష' పేరుతో ఒక డిజిటల్ సిరీస్ వీడియోను రూపొందించింది. ఇందులో ప్రముఖ నటుడు బ్రహ్మాజీ నటించారు. ప్రస్తుతం ఈ సిరీస్ యూట్యూబ్ తో పాటు జియో స్టార్, సన్ నెక్ట్స్ లో అందుబాటులో ఉంది. ఇది ప్రజల్లో అవగాహనను పెంచటంతో పాటు తెలంగాణ ప్రజలకు తమను మరింత చేరువచేస్తుందని భావిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కంపెనీకి 517 బ్రాంచ్ లు ఉండగా రానున్న కాలంలో వీటిని వెయ్యికి పెంచే లక్ష్యంతో ఉన్నట్లు వారు వెల్లడించారు. తమ కస్టమర్లలో 80 శాతం మంది మెట్రోలకు సమీపంలోని టైర్ 2,3 ప్రాంతాలకు చెందినవారేనని కంపెనీ చెబుతోంది.

## నాకు ఎందుకు ఇలా అనిపిస్తుంది..: బెంగళూరు లైఫ్ స్టయిల్ పై మహిళా టెక్కీ ఆవేదన..



**హైదరాబాద్ పెన్ పవర్:** బెంగళూరులో జాబ్ చేయడం వల్ల కలిగే ఒంటరితనం, భావోద్వేగం గురించి ఒక మహిళా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజనీర్ విచారం వ్యక్తం చేశారు. భారతదేశ టెక్నాలజీ హబ్లో పనిచేసిన అనుభవాన్ని చెప్పుకుంటూ ఆఫీసులో ఇంకా పేయింగ్ గెస్ట్ హాస్టల్లో ఒంటరిగా అయిపోతున్నానని అన్నారు. బెంగళూరులో నేను దెయ్యంలా ఎందుకు భావిస్తున్నాను ? ఇది సాధారణమా? అనే పోస్ట్‌తో ఆమె తన బాధను వ్యక్తం చేశారు. ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి, ఫుల్ టైం ఉద్యోగంలో చేరిన కూడా ఆమెని ఒంటరితనం వేధిస్తోందని చెప్పారు. తన ఫ్రెండ్స్ అందరు దూరంగా ఉంటున్నారని, కానీ ఒక ఫ్రెండ్ తనతో రోజు ఉండే అతను కూడా వేరే చోటికి మారడంతో మరింత ఒంటరినయ్యానని ఆమె తెలిపారు.

ఆమె పనిచేస్తున్న టీం మొత్తం పురుషులతో ఉండటం వల్ల, ఆమెను చిన్నచిన్న విషయాల్లో కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఉంటున్న పేయింగ్ గెస్ట్ (%గా+%) హాస్టల్లో రూమ్మేట్స్ కూడా ఆమెతో మాట్లాడకపోవడం వల్ల ఏడ్చినా, నవ్వినా పట్టించుకునేవారు లేరని వాపోయారు.

ఈ పోస్ట్ వైరల్ అవ్వడంతో చాలామంది సోషల్ మీడియా యూజర్లకు స్పందించారు. కొందరు ఆమె అనుభవాన్ని షేర్ చేసుకుంటూ ఈ వయస్సులో ఇలాంటివి సాధారణమని అనగా, మరికొందరు ఆమెకు కొత్త కమ్యూనిటీలలో చేరమని, ఏదైనా హాబీలు అలవాటు చేసుకోమని సలహా ఇచ్చారు. ఇంకొకరు బెంగళూరులో డబ్బు సంపాదించి వరల్డ్ టూర్ చేయండి. మిమ్మల్ని మీరు ఫిట్‌గా ఉంచుకోండి. మీరు ఎక్కడ ఉన్నా వర్క్ లైఫ్ ఒంటరిగానే ఉంటుంది అన్నారు. ఇదే విషయం పై మరో ఘటన కూడా బెంగళూరు వాతావరణంపై చర్చకు దారితీసింది. ఇద్దరు దంపతులు బెంగళూరు వదిలి వెళ్తున్నట్లు చెప్పారు. బెంగళూరులో కాలుష్యం కారణంగా ఆరోగ్యం క్షీణిస్తోందని, గతంలో స్వచ్ఛమైన గాలి ఉండేదని కానీ ఇప్పుడు అది కరువైందని అన్నారు. ఫిబ్రవరిలో గాలి నాణ్యత సూచిక (%ూ×%) 297కి చేరిందని, ఇది ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని కూడా ఆందోళన వ్యక్తం చేశారు.

## మాతో టచ్‌లో ఆరుగురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు: బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్?కు చెందిన ఆరుగురు మాజీ ఎమ్మెల్యేలు తమతో టచ్?లో ఉన్నట్టు బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు చెప్పారు. చాలా మంది నాయకులు బీజేపీ వైపు చూస్తున్నారని, ఈ నెల 10వ తేదీన గువ్వల బాలరాజు పార్టీలో చేరతారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేసుకునే ప్రసక్తి లేదని కుండబద్దలు కొట్టారు. రానున్న రోజుల్లో చాలా మార్పులు ఉంటాయని, చాలా మంది పార్టీలో చేరతారని అన్నారు. చాలా మంది నాయకులు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. అందరు నాయకులనూ కలుపుకొని ముందుకు వెళ్తామని చెప్పారు. రేవంత్?కు బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే చిత్తశుద్ధి లేదన్నారు. రాహుల్ గాంధీ ప్రైమ్ మినిస్టర్ అయ్యేది లేదని, బీసీలకు ఇచ్చేది లేదని అన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ స్థానాల్లో విజయం సాధిస్తుందని చెప్పారు.

# రష్యా నుంచి ఆయిల్ దిగుమతి ఆపేస్తే ఇండియాకు లక్ష కోట్ల భారం: SBI రిపోర్ట్




**హైదరాబాద్ పెన్ పవర్:** రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపేయాలని ఇండియాపై యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ ఒత్తిడి తెస్తున్నారు. రష్యా నుంచి దిగుమతులను ఆపకుంటే డబల్ టారిఫ్ లు తప్పవని.. అదనంగా 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇండియా ఇంపోర్ట్స్ ఆపకుంటే ఆగస్టు 27 నుంచి టారిఫ్ లు అమలవుతాయని హెచ్చరించారు. ఈ తరుణంలో ఒకవేళ రష్యా నుంచి ఆయిల్ దిగుమతులను నిలిపివేస్తే ఇండియాకు ఎంత నష్టం వాటిల్లనుందో %బాదీ×% రిపోర్ట్ విడుదల చేసింది.

రష్యా నుంచి దిగుమతి ఆపి అమెరికా తదితర దేశాలతో ఆయిల్ కొనుగోలు చేస్తే భారత్ దాదాపు రూ. 80 వేల కోట్లు (9 బిలియన్ డాలర్లు) ఆర్థిక భారం పడనుందని రిపోర్టులో పేర్కొంది. 2026 ఆర్థిక సంవత్సరంలోనే ఇంతటి నష్టం వాటిల్లనుందని వెల్లడించింది. అదే విధంగా 2027 ఆర్థిక సంవత్సరం నాటికి లక్షా నాలుగు వేల కోట్ల (12 బిలియన్ డాలర్లు) భారం పడనుందని పేర్కొంది. రష్యా నుంచి భారత్ భారీ డిస్కౌంట్ లో క్రూడ్ ఆయిల్ కొనుగోలు చేస్తోంది. అయితే రష్యా నుంచి కొనటం ఆపేసి తమతో కొనాలని ట్రంప్ ఒత్తిడి తెస్తున్నాడు. అందుకోసం టారిఫ్ లను ఉపయోగించుకుంటున్నాడు. అంత డిస్కౌంట్ ను కాదని యూఎస్ తో ఆయిల్ కొంటే ఇండియాకు భారీ నష్టం తప్పదు. రష్యా నుంచి భారత్ 2022 నుంచి క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకుంటోంది. ఉక్రెయిన్ తో యుద్ధం కారణంగా రష్యాపై వెస్ట్రన్ కంట్రీస్ సాంక్షన్స్ విధించాయి. అంటే యూరోప్, యూఎస్ తదితర దేశాలు రష్యా ఆయిల్ కొనుగోలుపై నిషేధం విధించాయి. దీంతో తక్కువ ధరకే ఆయిల్ అమ్ముతామని ఇండియకు ఆఫర్ చేసింది రష్యా. అప్పటి నుంచి భారత్ క్రూడ్ ఆయిల్ ను రష్యానుంచే ఇంపోర్ట్ చేసుకుంటూ వస్తోంది. 2020 లో రష్యా నుంచి కొంటున్న ఆయిల్ 1.7 శాతం ఉండగా.. 2025 ఆర్థిక సంవత్సరం నాటికి 35.1 శాతానికి పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా 2025 లో ఇండియా దిగుమతి చేసుకునే 245 మిలియన్ మెట్రిక్ ఆయిల్ లో.. రష్యా నుంచే 88 మిలియన్ మెట్రిక్ టన్నులు ఉండటం గమనార్హం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆయిల్ ప్రొడక్షన్ లో రష్యా 10 శాతం ఉత్పత్తి చేస్తుంది. ఒకవేళ అన్ని దేశాలు రష్యా నుంచి కొనుగోలును ఆపేస్తే.. ధరలు 10 శాతం మేరకు పెరగనున్నట్లు ఎస్బీఐ రిపోర్ట్ అంచనా వేసింది. ఇది ఇండియాకే కాదు.. ప్రపంచంలోని అన్ని దేశాలపై ప్రభావం చూపిస్తుందని పేర్కొంది. అయితే ఇండియా కేవలం రష్యాపైనే ఆధారపడకుండా.. ఇరాక్, సౌదీ అరేబియా, యూఏయీ తదితర మరో 40 దేశాల నుంచి ఆయిల్ ను ఇంపోర్ట్ చేసుకుంటుంది.

# చుడిదార్‌లో ఉన్నానని ఆపేశారు.. రెస్టారెంట్ ముందు దంపతుల వీడియో.. సీఎం ఫైర్



**హైదరాబాద్ పెన్ పవర్:** మనలో చాలా మంది వీకెండ్ లేదా పండగ రోజుల్లో ఫ్యామిలీతో కలిసి రెస్టారెంట్‌కి వెళ్తుంటారు. అయితే మీరు మీ ఫ్యామిలీతో లేదా ఫ్రెండ్స్ తో కలిసి సంప్రదాయ దుస్తులలో రెస్టారెంట్‌కి వెళ్తే అక్కడ తినడానికి కూడా డ్రెస్ కోడ్ ఉండాలి అని రూల్ పెడితే మీకు ఎం అనిపిస్తుంది. ఇది రెస్టారెంటా లేక ఆఫీసా అని అనుకుంటారు కదా.. కానీ రెస్టారెంట్‌లో కూడా తినడానికి డ్రెస్ కోడ్ పెట్టడం అనేది అసలు అర్థం లేనిది. ఢిల్లీలో ఉంటున్న ఓ జంట రెస్టారెంట్‌లో తినడానికి వెళ్తే ఇలాగే జరిగింది, కేవలం భారతీయ దుస్తులు వేసుకున్నందుకు వారిని లోపలికి రానివ్వలేదు. వివరాలు చుస్తే ఈ సంఘటన ఢిల్లీలోని పితంపురలోని తుబాటా రెస్టారెంట్‌లో జరిగింది. ఒక జంట అక్కడికి డిన్నర్ చేసేందుకు వెళ్లగా, వాళ్ళు సాంప్రదాయ దుస్తులు ధరించారని లోపలి వెళ్లనివ్వలేదు. ఓ మహిళ కుర్తీ, పైజామా, దుపట్టా ధరించగా ఆమె భర్త సాధారణ టీ-షర్ట్ %డ% జీన్స్ ధరించాడు. కానీ బయట ఉన్న రిసెప్షనిస్ట్ వారిని లోపలికి వెళ్లనివ్వలేదు.ఆ జంట రెస్టారెంట్ బయట నిలబడి నిరసన తెలిపారు. భారతదేశంలో ఉండే ప్రజలు భారతీయ దుస్తులు ధరించి రెస్టారెంట్లలో తినకుండా నిషేధించారని, ఇలాంటి రూల్ భారతీయ సంస్కృతికి విరుద్ధమని ఆగ్రహించారు. ఆ తర్వాత రెస్టారెంట్ మేనేజర్ బయటకు వచ్చి రిసెప్షనిస్ట్ ప్రవర్తనకు క్షమాపణలు చెప్పారు. రెస్టారెంట్ బయట వీడియో: ఈ సంఘటన తర్వాత రెస్టారెంట్‌పై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ వీడియోను ఏrose_k01 అనే యూజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా వైరల్ అయ్యింది. ఈ వీడియోను ఇప్పటివరకు 4 లక్షలకు పైగా చూసారు. అయితే ఈ రెస్టారెంట్ పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మన సంస్కృతికి విరుద్ధమైన ఇలాంటి రెస్టారెంట్లను మూసేయాలి అంటూ ఒకరు, సాంప్రదాయ బట్టలు ధరించి తినడానికి వస్తే అది వాళ్ళ ఇష్టం అని మరొకరు ఇలా కొంతమంది రెస్టారెంట్ పై విమర్శలు కురిపించారు.

ఈ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయిన తర్వాత ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా ఈ విషయంపై స్పందించి దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. తరువాత రెస్టారెంట్ క్షమాపణలు చెప్తూ, ఇక ముందు బట్టల పై ఎటువంటి రూల్స్ ఉండవని తెలిపింది.

# TCS మరీ ఇంత దారుణమా.. హెచ్‌ఆర్ చేసిన పనికి టెక్కీ షాక్.. ఏడుపు కూడా..




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టీసీఎస్ ఇటీవల తన లేఆఫ్స్ ప్లాన్ గురించి ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో 12వేల మందిని తగ్గించాలని ప్లాన్ చేసింది టీసీఎస్. అయితే ఇందులో భాగంగా కొత్తగా కంపెనీలో చేరిన ఫ్రెషర్స్ జాబ్స్ కూడా ప్రమాదంలో ఉన్నట్లు వెల్లడైంది. దీనికి సంబంధించిన ఒక షాకింగ్ విషయాన్ని రెడిట్ పోస్టులో తనకు జరిగిన అనుభవాన్ని పంచుకోవటం పెద్ద సంచలనంగా మారింది. టీసీఎస్ ఫ్రెషర్ ఉద్యోగులను ఫైర్ చేస్తోందా అంటూ సదరు టెక్కీ ఆరోపించాడు. సదరు ఫ్రెషర్ కంపెనీ తనను ఇంటికి పంపించిన ప్రక్రియ గురించి చెప్పటంతో అందరూ షాక్ అవుతున్నారు. ముందుగా తనను హెచ్‌ఆర్ తన క్యాబిన్ కి రమ్మని పిరిచారని.. రాగానే వెంటనే ఫోన్ స్విచ్ ఆఫ్ చేయమని చెప్పారని అతడు వెల్లడించాడు. వెంటనే తనను రాజీనామా చేస్తావా లేక తొలగించమంటావా అని రెండు ఆప్షన్స్ ఇచ్చి వెంటనే తేల్చుకోమని చెప్పినట్లు పోస్టులో వెల్లడించాడు. తాము తొలగిస్తే నెటగివ్ రిలీవ్ లెటర్ ఇస్తామని హెచ్చరించినట్లు చెప్పాడు. పైగా ఎలాంటి కంపెన్సేష్ కూడా రాదని హెచ్చరించినట్లు చెప్పాడు.

వ్యక్తిగత కారణాలతో కంపెనీని విడిచి వెళ్లిపోతున్నట్లు పేర్కొంటూ రాజీనామా చేస్తే మూడు నెలల జీతం ఇస్తామని హెచ్‌ఆర్ బెదిరించిన విషయాన్ని రెడిట్ యూజర్ చెప్పాడు. తాను ఒక యాక్టివ్ ప్రాజెక్టులో పనిచేస్తున్నప్పటికీ హఠాత్తుగా ఉద్యోగం కోల్పోవాల్సి వచ్చిందని బాధపడ్డాడు. అలాగే హెచ్‌ఆర్ తో మాట్లాడుతున్నప్పుడు అయోమయంలో ఉన్నానని, బాధ కలిగిందని చెప్పిన టెక్కీ.. క్యాబిన్ నుంచి బయటకు వెళ్లేటప్పుడు కనీసం కళ్లలో నీళ్లు కూడా కనిపించకుండా చేశారన్నారు. నిర్ణయం తీసుకోవటానికి ముందు తండ్రికి కాల్ చేస్తానంటే హెట్‌ఆర్ అందుకు అంగీకరించలేదని కేవలం 15 నిమిషాల్లో తనతో రాజీనామా చేయించారని వెల్లడించాడు.

హెచ్‌ఆర్ తనపై రాజీనామాకు తీవ్రంగా ఒత్తిడి చేయటంతో చేసేదేమీ లేక సేఫ్ ఆప్షన్ అయిన రాజీనామాను ఎంచుకోవాల్సి వచ్చిందని టెక్కీ చెప్పటంతో టీసీఎస్ అనైతిక విధానాలను ఫాలో అవుతోందని చాలా మంది సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారికంగా తొలగింపుల సంఖ్యలను తక్కువగా చూపించేందుకే కంపెనీ ఇలాంటి విధానాలను ఎంచుకుంటోందని మరికొందరు అంటుండగా.. రతన్ టాటా మరణం తర్వాత టాటా యాజమాన్య వైఖరిలో అనేక మార్పులు కనిపిస్తున్నాయనే కామెంట్స్ కూడా చాలా మంది నుంచి వినిపిస్తున్నాయి. మొత్తానికి రెడిట్ యూజర్ తన అనుభవాన్ని పంచుకోవటంతో చాలా మంది డైలమాలో ఉన్నారు. తమను ఎప్పుడు హెచ్‌ఆర్ క్యాబిన్ కి పిలుస్తుందో అనే భయాలతో ఇప్పటికే చాలా మంది ఇతర కంపెనీల్లో ఆఫర్ల కోసం సెర్చ్ చేసుకోవటం స్టార్ట్ చేసేశారు.

# తిరుపతి రైల్వే స్టేషన్ బయట.. భక్తుడిపై ఆటో డ్రైవర్ల దాడి.. వీడియో వైరల్



తిరుమల: తిరుపతి రైల్వే స్టేషన్?లో భక్తుడిపై ఆటో డ్రైవర్లు దాడికి దిగిన ఘటన భక్తుల్లో భయాందోళనలకు కారణమైంది. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకన్నను దర్శించుకోవడానికి వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి భక్తులు తిరుమలకు వెళుతుంటారు. అలాంటి భక్తులపై శ్రీనివాస మంగాపురం, శ్రీవారి మెట్టుకు వెళ్లే ఫ్రీ బస్ స్టాప్ వద్ద ఆటోడ్రైవర్లు దాడికి దిగారు. దాడికి సంబంధించిన వీడియోని కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆటో డ్రైవర్ చెప్పిన రేటుకు భక్తుడు నిరాకరించడంతో అతడిపై తీవ్రంగా దాడి చేసి ఆటో డ్రైవర్లు గాయపరిచారు. తిరుపతి రైల్వే స్టేషన్ దగ్గర ఆటోవాలాల దందా రోజురోజుకు పెరిగిపోతుండటం గమనార్హం. తిరుపతి బస్టాండ్, రైల్వే స్టేషన్?ల దగ్గర నుంచి శ్రీవారి మెట్టు వరకు తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసింది. అయితే సమాచార లోపం కారణంగా భక్తుల్లో గందరగోళం నెలకొంది. ఉచిత బస్సుల టైమింగ్ భక్తులకు తెలియకపోవడంతో శ్రీవారి మెట్టు వరకు భక్తులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా ఆటోవాలాలు భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు.

22 కిలోమీటర్ల దూరానికి వందలకు వందలు డిమాండ్ చేస్తుండడంతో మరో మార్గం లేక ఆటోవాలాలతో బేరాలు ఆడాల్సి వస్తోంది. వాళ్లు చెప్పిన రేటుకు ఓకే అంటేనే భక్తులను శ్రీవారి మెట్టు వరకు చేరుస్తున్నారు. లేదంటే.. ఇలా భక్తులను దూషిస్తూ.. ఇలా దాడులకు పాల్పడుతూ ఆటో డ్రైవర్లు ప్రవర్తిస్తున్న తీరుపై భక్తులు మండిపడుతున్నారు.

# తప్పించారా.. తప్పుకున్నాడా: చెన్నైకు అశ్విన్ చెక్.. ఆక్షన్‌లోకి వెటరన్ స్పిన్నర్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఊహించని నిర్ణయం తీసుకొని షాక్ ఇచ్చాడు. ఐపీఎల్ 2026 లో ఈ వెటరన్ స్పిన్నర్ చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) నుంచి విడిపోయే అవకాశం ఉన్నట్టు సమాచారం. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. 38 ఏళ్ల అశ్విన్.. జట్టు నుంచి విడిపోవాలనే తన నిర్ణయాన్ని చెన్నై సూపర్ కింగ్స్ కు తెలిజేశాడట. జట్టు నుంచి విడిపోవడానికి గల ఖచ్చితమైన కారణం మాత్రం తెలియాల్సి ఉంది. అశ్విన్ నిర్ణయంతో సూపర్ కింగ్స్ సంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తోంది. 9 ఏళ్ళ తర్వాత లోకల్ జట్టుకు వచ్చిన అశ్విన్.. ఒక్క సీజన్ తోనే జట్టు నుంచి తప్పుకోవాలనే నిర్ణయం కాస్త షాకింగ్ గా మారుతుంది. 38 ఏళ్ల అశ్విన్ పదేళ్ల విరామం తర్వాత 2025లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరాడు. ఎన్నో అంచనాలతో మెగా ఆక్షన్ లోకి అడుగుపెట్టిన అశ్విన్ ను చెన్నై రూ. 9.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. లోకల్ ప్లేయర్ కావడంతో ఈ వెటరన్ స్పిన్నర్ పై సీఎస్కే యాజమాన్యం ఎన్నో అంచనాలు పెట్టుకుంది. అయితే ఐపీఎల్ 2025లో అశ్విన్ ఘోరంగా విఫలమయ్యాడు. తొమ్మిది మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడి 9.13 ఎకానమీ రేటుతో ఏడు వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. బ్యాటింగ్‌లోనూ రాణించింది లేదు. దీంతో అశ్విన్ తనకు తానుగా చెన్నై జట్టుతో విడిపోయినట్టుగా తెలుస్తోంది.

అశ్విన్ ఐపీఎల్ ప్రయాణం చెన్నై సూపర్ కింగ్స్‌తో ప్రారంభమైంది. 2009 నుండి 2015 వరకు ఆరు సీజన్లు సీఎస్కే జట్టు తరపున ఆడాడు. 2016 నుంచి 2024 మధ్య ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించాడు. 2025లో చెన్నై జట్టులోకి వచ్చాడు. అశ్విన్ ఐపీఎల్ కెరీర్ విషయానికి వస్తే 220 మ్యాచ్‌ల్లో 7.29 ఎకానమీ రేటుతో 187 వికెట్లు పడగొట్టాడు. బ్యాటింగ్ లోనూ సత్తా చాటి 118 స్ట్రైక్ రేట్‌తో 833 పరుగులు చేశాడు. 2025 ఐపీఎల్ సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్ కు సాధించడంలో విఫలమైంది.

# పసికూన ఆటగాడు ప్రపంచ రికార్డ్.. 17 ఏళ్లకే ఇంటర్నేషనల్ కెప్టెన్సీ బాధ్యతలు






**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్ లో 17 ఏళ్లకే అరంగేట్రం చేస్తే చాలా గ్రేట్ అంటుంటారు. ఎంతో టాలెంట్ ఉంటే తప్పితే టీనేజ్ లో ఉన్నప్పుడే దేశానికి ప్రాతినిధ్యం అసాధ్యం. అలాంటింది క్రొయేషియా ఆల్ రౌండర్ జాక్ వుకుసిక్ 17 ఏళ్లకే తమ జట్టు కెప్టెన్ గ ఎంపికయ్యాడు. ఇంకా మీసాలు కూడా రాని వయసులో క్రొయేషియా ఆల్ రౌండర్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించి ప్రపంచ క్రికెట్ ను ఆశ్చర్యానికి గురి చేశాడు. అంతేకాదు జాక్ వుకుసిక్ అంతర్జాతీయ క్రికెట్ లో అతి తక్కువ వయసులో కెప్టెన్సీ చేసిన ప్లేయర్ గా చరిత్ర సృష్టించి వరల్డ్ రికార్డ్ నెలకొల్పాడు. ఈ క్రొయేషియా ఆల్ రౌండర్ 17 సంవత్సరాల 311 రోజుల వయసులో క్రికెట్ చరిత్రలో అంతర్జాతీయ జట్టుకు నాయకత్వం వహించడం విశేషం. నోమన్ అమ్జాద్ (18 సంవత్సరాల 24 రోజులు) రికార్డును వుకుసిక్ బద్దలు కొట్టాడు. జూలై 2022లో చెక్ రిపబ్లిక్‌తో జరిగిన టీ20 మ్యాచ్ లో నోమన్ అమ్జాద్ ఫ్రాన్స్‌కు కెప్టెన్‌గా చేశాడు. సైప్రస్‌తో స్వదేశంలో జరుగుతున్న టీ20 ద్వైపాక్షిక సిరీస్‌లో ఆల్‌రౌండర్ జాక్ వుకుసిక్ గురువారం (ఆగస్టు 7) తన జట్టు క్రొయేషియాకు కెప్టెన్సీ చేసి ఈ ఘనతను అందుకున్నాడు. టెస్ట్ ఆడే దేశాలలో ఆఫ్ఘనిస్తాన్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ పేరిట ఈ రికార్డ్ ఉంది.

2018 లో రషీద్ స్కాట్లాండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు 19 సంవత్సరాల 165 రోజుల వయసులో కెప్టెన్సీ చేసి అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. ఇదిలా ఉంటే.. కెప్టెన్సీ చేపట్టిన తొలి రెండు మ్యాచ్ ల్లోనే వుకుసిక్ కు చేదు అనుభవం మిగిలింది. జాగ్రెబ్‌లోని మ్లాడోస్ట్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన మొదటి మ్యాచ్‌లో సైప్రస్ 20 ఓవర్లలో 213 పరుగుల భారీ స్కోరు చేసింది. క్రొయేషియా 155 పరుగులకే పరిమితమైంది. దీంతో 58 పరుగుల తేడాతో విజయం క్రొయేషియా మ్యాచ్ ఓడిపోయింది. రెండో మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన క్రొయేషియా 132 పరుగులకు ఆలౌటైంది. ఈ టార్గెట్ ను సైప్రస్ 15.5 ఓవర్లలోనే ఛేజ్ చేసి ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

# ఇంగ్లాండ్ జట్టును తీసి పడేసిన ఆసీస్ దిగ్గజం.. యాషెస్ జోస్యం చెప్పిన మెగ్రాత్





**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ కంటే ఇంగ్లండ్, ఆస్ట్రేలియా యాషెస్ కు ఎక్కువ క్రేజ్ ఉందని భావిస్తారు. 1882లో తొలిసారి యాషెస్ సిరీస్ జరిగింది. ప్రతి రెండేళ్లకోసారి ఈ ప్రతిష్టాత్మక సిరీస్ వచ్చినప్పుడల్లా క్రికెట్ ప్రపంచంలో చర్చ జరుగుతూనే ఉంటుంది. నవంబర్ 21 నుంచి ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ స్టార్ట్ అవుతుంది. సొంతగడ్డపై జరగబోయే ఈ టెస్ట్ సిరీస్ ను ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఆస్ట్రేలియా ఉంది. మరోవైపు 2015 నుంచి యాషెస్ గెలవని ఇంగ్లాండ్ ఎలాగైనా ఆసీస్ కు షాక్ ఇవ్వాలని చూస్తోంది. మూడు నెలలకు పైగా సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచే ఈ మెగా సిరీస్ పై బజ్ స్టార్ట్ అయింది. యాషెస్ 2025 సిరీస్ పై ఆస్ట్రేలియా దిగ్గజ ఫాస్ట్ బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్ తన ట్రేడ్‌మార్క్ జోస్యం చెప్పి ఇంగ్లాండ్ కు అంత సీన్ లేదని చెప్పకనే చెప్పాడు. యాషెస్ లో ఆస్ట్రేలియా 5-0తో ఇంగ్లాండ్ ను క్లీన్ స్వీప్ చేస్తుందని ఈ దిగ్గజ పేసర్ అన్నాడు. బిబిసి రేడియోలో మెగ్రాత్ మాట్లాడుతూ.. ఆస్ట్రేలియా జట్టును ఇంగ్లాండ్ ఓడించడం చాలా కష్టం అని చెప్పుకొచ్చాడు. "స్వదేశంలో పాట్ కమ్మిన్స్ , మిచెల్ స్టార్క్, జోష్ హాజిల్‌వుడ్, స్పిన్నర్ నాథన్ లియాన్ లాంటి ఆసీస్ బౌలింగ్ ను ఎదుర్కోవడం ఇంగ్లాండ్ కు అసాధ్యం. ఆస్ట్రేలియా గడ్డపై ఇంగ్లాండ్ కు ట్రాక్ రికార్డ్ చూసుకుంటే ఈ సిరీస్ ఇంగ్లాండ్ గెలవడం కష్టమే. ఆస్ట్రేలియా 5-0 తేడాతో ఇంగ్లాండ్ పై విజయం సాధిస్తుంది". అని మెగ్రాత్ అన్నాడు.

చివరిసారిగా ఇంగ్లాండ్ లో జరిగిన యాషెస్ 2-2 తో సమమైంది. తొలి రెండు టెస్టులు ఆస్ట్రేలియా గెలిస్తే చివరి మూడు టెస్టుల్లో ఇంగ్లాండ్ రెండు టెస్టులు గెలిచింది. ఒక మ్యాచ్ డ్రా గా ముగిసింది. అంతకముందు 2021-22 యాషెస్ లో ఆస్ట్రేలియా 4-0తో గెలిచింది. ఆస్ట్రేలియా చివరి 15 స్వదేశీ టెస్టుల్లో రెండింటిలో మాత్రమే ఓడిపోయింది. ఓవరాల్ గా ఇప్పటి వరకూ చరిత్రలో మొత్తం 330 యాషెస్ టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఆస్ట్రేలియా 136 టెస్టులు, ఇంగ్లండ్ 108 టెస్టులు గెలవగా.. 91 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఇటీవలే ఇండియాతో ఇంగ్లాండ్ 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 2-2 తో సమం చేసుకుంది. మరోవైపు ఆస్ట్రేలియా వెస్టిండీస్ పై 3-0 తేడాతో గెలిచింది.

## మాధురీ జైన్ జగన్ గందరగోళం లో ప్రశాంతత నెలకొంది



# జాన్వీ కపూర్.. అందంలో మరో మాయ



బాలీవుడ్‌లో తనదైన స్టైల్‌తో ఎదుగుతూ వస్తోన్న జాన్వీ కపూర్ తాజాగా రెడ్ బ్రైడల్ లుక్‌లో మెరిసింది. ప్రముఖ డిజైనర్ మసాబా రూపొందించిన ఈ లెహంగాలో జాన్వీ ఫోటోషూట్‌లో పాల్గొంది. ఎర్ర రంగు, గోల్డ్ ఎంబ్రాయిడరీతో కూడిన బ్రైడల్ లెహంగా, దీపం వంటి నెక్‌లైన్ కలిగిన బ్లౌజ్, పెద్ద స్కర్ట్ వోరు లుక్స్‌ను మరింత ప్రత్యేకంగా చూపించాయి. కవర్ చేసిన దుపట్టా, వేల్‌తో కవర్ చేసిన హెడ్‌పీస్ ఆమెను సంప్రదాయ రాజకుమారిలా మార్చేశాయి. ఒక్కో ఫోటోలో ఒక్కో యాంగిల్ లో కవర్ చేసిన పోజులు ఫ్యాషన్ ప్రేమికులను ఆకట్టుకున్నాయి. జాన్వీ ఫోటోల్లో కనిపించే పర్సనాలిటీ, ఎక్స్‌ప్రెషన్స్‌లో ఒక కొత్తదనం ఉంది. ఆమె బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచీ, తన స్టైల్, ఫ్యాషన్ ఎంపికల్లో ట్రెండ్ సెట్ చేస్తూ వస్తోంది. తాజాగా వచ్చిన ఈ బ్రైడల్ లుక్ మాత్రం మరింత ఫ్రెష్‌గా, రాయల్‌గా కనిపించింది. మెరిసే దుపట్టా, గ్లోని మేకప్, సింపుల్ జ్యూవెలరీతో, సంప్రదాయాన్ని ఆధునికతతో మేళవిస్తూ తన అందాన్ని హైలైట్ చేసింది. ఇక కెరీర్ విషయానికి వస్తే, జాన్వీ 2018లో 'ధడక్' చిత్రంతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తర్వాత కొన్ని బాలీవుడ్ సినిమాల్లో నటించి, తన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. గతంలో కొన్ని హిట్స్, కొన్ని ఫ్లాప్స్ ఎదురైనా, తన శైలిని మాత్రం ఎప్పుడూ మార్చుకోలేదు. ఫ్యాషన్‌లోనూ, సినిమాల్లోనూ ప్రయోగాలు చేయడంలో ముందుంటుంది.

ప్రస్తుతం జాన్వీ టాలీవుడ్‌లో కూడా బిజీ అవుతోంది. రామ్‌చరణ్‌తో కలిసి 'పెద్ది' చిత్రంలో నటిస్తోంది. అలాగే సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'పరమ్ సుందరి' అనే చిత్రంలో నటిస్తోంది. ఈ ప్రాజెక్ట్స్‌తో పాటు మరికొన్ని బాలీవుడ్ సినిమాలు కూడా జాన్వీ చేతిలో ఉన్నాయి. ఇక ఈ ఫోటోషూట్ ద్వారా జాన్వీ మరోసారి తన మల్టీ డైమెన్షనల్ స్టైల్, గ్లామర్‌తో అభిమానుల మనసు దోచుకుంది.

## ప్రగ్యా జైస్వాల్ ఇష్టమైన రంగులో రాత్రి



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com